ఈనాడు సంగారెడ్డి

మంగళవారం 2 జనవరి 2018 16 పేజీలు



బంజారా సంప్రదాయానికి ప్రతీక

మొగడంపల్లి మండలం ఉప్పర్‌పల్లి తండా లోని ఆలయంలో మోతీమాత జాతర సోమవారం అట్టహాసంగా ప్రారంభమైంది. సోమవారం ధ్వజారోహణం, దేవతా ఆహ్వాన హోమం నిర్వహించారు. జాతరకు తెలంగాణ జిల్లాల నుంచే కాకుండా కర్ణాటక, మహారాష్ట్రకు చెందిన భక్తులు తరలివస్తున్నారు. మహోత్సవంలో బంజారా మహిళల నృత్యాలు అలరించాయి.

– న్యూస్‌టుడే, జహీరాబాద్ అర్బన్

ఉద్యోగమస్తు..!



- పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా నైపుణ్యాభివృద్ధి
- యాజమాన్యాలతోపాటు ప్రజాప్రతినిధుల సహకారం
- క్షేత్రస్థాయి నుంచి సమాచారం రాబట్టేలా ప్రణాళిక
- అయిదు వేల ఉద్యోగాల కల్పనే లక్ష్యం

సంగారెడ్డిలో ఇటీవల నిర్వహించిన ఉద్యోగమేళాలో తమ పేర్లను నమోదు చేసుకుంటున్న యువతీ యువకులు

ఈనాడు ప్రత్యేక పరిశీలన

ఈనాడు, సంగారెడ్డి

నూతన సంవత్సరంలో నిరుద్యోగ యువతకు భారీగా ఉద్యోగాలు కల్పించడమే లక్ష్యంగా ప్రణాళికలు రూపొందుతున్నాయి. సంగారెడ్డి జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో 'ఉద్యోగ కల్పన మార్కెటింగ్ మిషన్'లో భాగంగా ఈసారి అయిదు వేల మందికి ఉపాధి చూపించేలా అధికారులు కసరత్తు చేస్తున్నారు. పరిశ్రమల యజమానులతో మాట్లాడి వారి అవసరాలను తెలుసుకోవడంతోపాటు ప్రజాప్రతినిధుల సహకారమూ తీసుకోనుండటం విశేషం. ఉద్యోగ కల్పనకు సంబంధించి కేటాయించే నిధులకు అదనంగా శిక్షణల కోసం వ్యయం ఎక్కువైనా భరించేలా చర్యలు చేపడుతున్నారు. తమకు ఫలానా అంశమై శిక్షణ కావాలని ఎక్కువ మంది నిరుద్యోగులు కోరితే వాటిని అందించేందుకు తాము సిద్ధమంటున్నారు. ఈ అంశమై 'ఈనాడు' అందిస్తున్న ప్రత్యేక కథనమిది....

తమ వద్దకు వచ్చిన వారికి శిక్షణ ఇవ్వడం, ఏదైనా సంస్థ ముందుకొస్తే అందులో ఉద్యోగాలు కల్పించే పద్ధతిలో ఇప్పటి వరకు గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారులు పనిచేశారు. ఈ ఏడాది పూర్తి భిన్నంగా కొత్త ప్రణాళిక రూపొందించారు. జిల్లాలోని అన్ని రకాల పరిశ్రమలకు లేఖలు రాసేందుకు సిద్ధమయ్యారు. ప్రతి పరిశ్రమ తమ వద్ద ఉన్న ఖాళీలతోపాటు వారి అవసరాలను స్పష్టంగా పేర్కొంటూ సమాచారం సమర్పించాలని అందులో కోరుతున్నారు. మరో రెండు రోజుల్లో అన్ని పరిశ్రమలకూ ఈ లేఖలు పంపనున్నారు. అదే సమయంలో జిల్లాలోని ప్రతి వార్డు సభ్యుడి నుంచి శాసన సభ్యుల వరకు అందరికీ... నూతన సంవత్సర శుభాకాంక్షల సందేశంతోపాటు 'మీ పరిధిలో 10వ తరగతి మొదలు డిగ్రీ పూర్తి చేసిన వారికి ఉద్యోగాలు కావాలంటే మమ్మల్ని సంప్రదించండ'ంటూ చరవాణికి సంక్షిప్త సందేశాల(ఎస్ఎంఎస్)ను పంపించారు.

సద్వినియోగం చేసుకుంటే మేలు

అర్హులైన నిరుద్యోగ యువతీ, యువకులు తమ పేర్లు నమోదు చేసుకుంటే వారికి మూడు నెలలపాటు ఉచితంగా శిక్షణ ఇస్తారు. వసతి సదుపాయం సైతం కల్పిస్తారు. స్థిరాస్తి రంగంలోని భవన నిర్మాణ పనుల్లో ఉపాధి కల్పించడంతోపాటు వారిలో నైపుణ్యాలను పెంచేందుకు జాతీయ నిర్మాణ సంస్థ సహకారం తీసుకోనున్నారు. ఆసక్తి ఉన్నవారికి నిర్మాణ రంగంలో పనిచేయడానికి

...మిగతా 7లో



- శిశుగృహాలో నూతన సంవత్సర వేడుకలు
- పాల్గొన్న పాలనాధికారి మాణిక్యరాజ్

సంగారెడ్డి శివారులోని వైకుంఠపురంలో భక్తుల సందడి

చిన్నారుల మోములో చిరునవ్వులు

సంగారెడ్డి టౌన్: స్థానిక శిశుగృహ, బాలసదనంలో తహసీల్దార్ల సంఘం ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాలనాధికారి మాణిక్యరాజ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. చిన్నారులతో కలిసి కేకు కోసి ఆనందాన్ని పంచుకున్నారు. తహసీల్దార్ల సంఘం ఆధ్వర్యంలో చిన్నారులకు వేడినీటి యంత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాలనాధికారి మాణిక్యరాజ్ మాట్లాడుతూ తహసీల్దార్ల సంఘం సేవలు అభినందనీయమన్నారు. జిల్లాలోని వసతిగృహాలకు అవసరమైన చోట వేడినీటి యంత్రాల కొనుగోలుకు నిధులు కేటాయించనున్నట్లు తెలిపారు. అంతకుముందు క్యాంపు కార్యాలయంలో తహసీల్దార్ల సంఘం కాలమానిని, దైనందినిని ఆయన ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆర్డీఓ శ్రీనివాస్‌రెడ్డి, సంఘం జిల్లా అధ్యక్షుడు మహిపాల్‌రెడ్డి, జిల్లా సంక్షేమాధికారిణి మోతి, బాలల సంరక్షణ అధికారి రత్నం, తహసీల్దార్లు పాల్గొన్నారు.

- టీఎన్జీవో నాయకులు సోమవారం పాలనాధికారి మాణిక్యరాజ్‌ను క్యాంపు కార్యాలయంలో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సుశీల్‌బాబు, జావెద్ తదితరులు పాల్గొన్నారు.
- నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని తెలంగాణ రెవెన్యూ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో సోమవారం పాలనాధికారి మాణిక్యరాజ్‌ను క్యాంపు కార్యాలయంలో కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో తెలంగాణ రెవెన్యూ

...మిగతా 7లో



చిన్నారులతో కేకు కోయిస్తున్న పాలనాధికారి మాణిక్యరాజ్

'నయా' జోష్

- ఏరులైపారిన మద్యం
- రెండు రోజుల్లోనే రూ.5 కోట్ల వ్యాపారం



న్యూస్‌టుడే, సంగారెడ్డి అర్బన్

కొత్త సంవత్సరం వేడుకల్లో నయా జోష్ కనిపించింది. పాత ఏడాదికి వీడ్కోలు చెబుతూ... నూతన సంవత్సరానికి స్వాగతం పలికేందుకు యువత కేరింతలతో హోరెత్తించారు. ఆటా పాటలతో కుర్రకారు ఉత్సాహంగా ఉల్లాసంగా సందడి చేశారు. పల్లె, పట్టణం తేడా లేకుండా ద్విచక్ర వాహనాలపై తిరుగుతూ ఆయా గ్రామ, పట్టణాల కూడళ్లలో

...మిగతా 7లో

వసతికి చోటు... అవస్థలు తీరు

జిల్లాకు గిరిజన బాలికల, ఉద్యోగినుల హాస్టల్ ● ఇప్పటికే రూ.4.10 కోట్లు మంజూరు

న్యూస్‌టుడే, సంగారెడ్డి టౌన్

గ్రామాలకు దూరంగా గిరిజన తండాలు ఉంటాయి. తండాలో ప్రాథమిక పాఠశాలలే ఎక్కువ. ఉన్నత పాఠశాలలో చేరాలంటే కిలోమీటర్ల దూరం కాలినడకన వెళ్లాల్సిందే. ఇలాంటి పరిస్థితిల్లో వారు చదువు కొనసాగించటం కష్టంగా మారుతోంది. బాలికల పరిస్థితి మరింత దయనీయం. ప్రాథమిక విద్యాభ్యాసంతోనే సరిపెట్టేవారే ఎక్కువగా ఉంటున్నారు. కొంతమంది కష్టాలకోర్చి ఉన్నత విద్య పూర్తిచేసుకుని ఇంటర్, డిగ్రీ, పీజీ చదువుతున్నా నిత్యం సమస్యలతో సహవాసం తప్పటం



అద్దె భవనంలో కొనసాగుతున్న బాలికల వసతిగృహం

లేదు. అలాంటి వారికి ఊరట కలిగించేలా రాష్ట్ర ప్రభుత్వం ముందడుగు వేసింది. ఇవీ వివరాలు...

సంగారెడ్డి జిల్లాలో 86,410 గిరిజన జనాభా ఉంది. గిరిజన బాలురు, బాలికల సంక్షేమం కోసం మొత్తం 13 వసతి గృహాలు పనిచేస్తున్నాయి. వాటికి 11 చోట్ల ప్రభుత్వ భవనాలు ఉండగా రెండుచోట్ల అద్దె భవనాల్లో కొనసాగిస్తున్నారు. సంగారెడ్డిలో బాలికల కళాశాల వసతిగృహం సైతం ప్రైవేటు అద్దె భవనంలో కొనసాగుతోంది. అద్దె భవనంలో సరైన వసతులు లేకపోవడంతో విద్యార్థినులు సమస్యలతో సతమతమవుతున్నారు. ఇటీవల తండాల నుంచి డిగ్రీ, ఆపైన కోర్సులు చేయడానికి జిల్లా కేంద్రానికి వస్తున్న విద్యార్థినుల సంఖ్య పెరిగింది. అదేసమయంలో ప్రభుత్వ, ప్రయివేటు సంస్థల్లో ఉద్యోగాలు చేస్తున్న గిరిజన

...మిగతా 7లో

పన్నుల పంచాయితీ

వసూళ్లలో తేడాలున్నాయంటున్న యాజమాన్యాలు • అంతా నిబంధనల ప్రకారమే అంటున్న అధికారులు

న్యూస్‌టుడే, జిన్నారం



జిన్నారం మండలం ఐడీఏ బొల్లారం పంచాయతీ కార్యాలయం

దాదాపు 50 వేల జనాభా, 280 వరకు పరిశ్రమలు ఉన్న ఐడీఏ బొల్లారం పంచాయతీ పరిధిలో ఆస్తి పన్నుల వివాదం నెలకొంది. పంచాయతీ పాలక వర్గానికి సంబంధం లేకుండానే అధికారులు పన్నులను పెంచుతూ తాఖీదులు ఇవ్వటంతో పారిశ్రామికవేత్తలు ఆందోళన చెందుతున్నారు. దీంతో గత నెల 28న ప్రత్యేక సమావేశం కూడా నిర్వహించారు. ఇతర ప్రాంతాలతో పోలిస్తే ఇక్కడ పన్నుల వసూలు అధికంగా ఉందని చెబుతున్నారు. పన్నుల చెల్లింపు ఇతర విషయాల్లో మినహాయింపులు ఇవ్వాలని పారిశ్రామిక వేత్తలు అధికారుల చుట్టూ తిరుగుతున్నారు. రెండు, మూడు రోజుల్లో ఈ సమస్యకు ఏదో ఒక పరిష్కారం దొరకనున్న నేపథ్యంలో 'న్యూస్‌టుడే' కథనం..

అనేక వ్యత్యాసాలు...

ఇతర పారిశ్రామికవాడలతో పోలిస్తే ఇక్కడ పన్నుల విధింపులో వ్యత్యాసం ఉందని పరిశ్రమల నిర్వాహకులు చెబుతున్నారు. ప్రధానంగా బాచుపల్లిలో చదరపు అడుగు నిర్మాణానికి 50 పైసలు ఉండగా ఇక్కడ 75 పైసలు విధించినట్లు చెబుతున్నారు. ఇది జడ్చర్ల పారిశ్రామిక ప్రాంతంలో 35 పైసలే ఉందని అంటున్నారు. ఏసీసీ నిర్మాణాలకు రూ.850, ఆర్‌సీసీ నిర్మాణాలకు రూ.1,250 లు చదరపు అడుగుకు చెల్లించాలని తాఖీదులు ఇచ్చారని అయితే 2013లో విడుదల చేసిన జీవో ప్రకారం రూ.450 వరకే ఉందని పరిశ్రమల వారు అంటున్నారు. ఇదీ కాక స్థానికంగా భూమి విలువ, ఖాళీ స్థలాలకు కూడా పన్ను విధిస్తున్నారు. ఇక మురుగు కాలువలు, వీధి దీపాల నిర్వహణకు 20 శాతం పన్నులు విధించటానికి ఏర్పాట్లు చేశారు. ఇవన్నీ కలిస్తే గతంలో చెల్లించిన పన్నులకు ఇప్పటి దానికి ఐదారింతలు ఎక్కువైనట్లు చెబుతున్నారు.

కోరేది ఇదే..

ప్రస్తుతం వసూలు చేస్తున్న 75 పైసల పన్నును 50 పైసలు చేయాలని కోరుతున్నారు. మురుగు కాలువలు, వీధి దీపాలకు 10 శాతం పన్ను చెల్లిస్తామని అంటున్నారు. అయినా నాలుగులింతలు పన్ను పెరిగే అవకాశం ఉండటం వల్ల మూడు వాయిదాల్లో చెల్లించేలా తమకు అవకాశం ఇవ్వాలని కోరుతున్నారు. పారిశ్రామికవాడల్లో పూర్తి స్థాయి రహదారులు, ఇతర మౌలిక వసతుల అవసరం ఉందని చెబుతున్నారు. 2013 జీవో ప్రకారం పన్నులు విధిస్తే కొంత వెసులుబాటు ఉంటుందని విజ్ఞప్తి చేస్తున్నారు. రెండు మూడు రోజుల్లో పరిశ్రమల వారితో పంచాయతీ విస్తరణాధికారి మల్లారెడ్డి సమావేశం నిర్వహించనున్నారు. ఆ రోజు తుది నిర్ణయం తీసుకునే అవకాశాలు ఉన్నాయి.

మా పరిస్థితిని అర్థం చేసుకోవాలి..



–ఆనంద్‌రావు, పరిశ్రమల సంఘం కార్యదర్శి

మా పరిస్థితిని అర్థం చేసుకొని పన్నులు విధిస్తే బాగుంటుందని కోరాం. పారిశ్రామికవాడల్లోనూ అనేక సమస్యలు ఉన్నాయి. ఇదే సమయంలో ఇప్పుడు విధించే పన్నుల విధానాన్ని ఆన్‌లైన్ చేయాలి. భవిష్యత్తులో పురపాలిక సంఘం అయితే మరిన్ని నిబంధనలు అంటారు. అప్పుడు మరిన్ని ఇబ్బందులు వస్తాయి. కాబట్టి సమస్య తీవ్రతరం కాకుండా చూడాలి

విజ్ఞప్తిని పరిశీలిస్తాం...



– మల్లారెడ్డి, ఈఓపీఆర్‌డీ

పరిశ్రమల వారి విజ్ఞప్తిని పరిశీలిస్తాం. పన్నుల విధింపు పూర్తిగా నిబంధనల ప్రకారమే జరిగింది. ఇందుకు 30, 382 జీవోల ప్రకారం పన్నులు విధించాం. ప్రతి ఒక్కరు పన్నులు చెల్లించి అభివృద్ధికి సహకరించాలని కోరుతున్నాం.

మద్యం తాగి వాహనం నడిపిన.. 97 మందిపై కేసు

సంగారెడ్డి అర్బన్: మద్యం తాగి వాహనం నడపవద్దని పోలీసులు చెబుతున్నా.. పట్టించుకోవడం లేదు. యువత కొత్త సంవత్సరం జోష్ పేరుతో మద్యం తాగి వాహనం నడిపిస్తుండగా పోలీసులు పట్టుకున్నారు. జిల్లాలో రహదారుల ప్రమాదాల నివారణలో భాగంగా చెక్ పోస్టులు విస్తృతంగా ఏర్పాటు చేశారు. ఆదివారం రాత్రి ప్రత్యేకంగా డ్రంక్అండ్‌డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. సంగారెడ్డి సబ్ డివిజన్ పరిధిలో 50 మందిని, పటాన్‌చెరు డివిజన్‌లో 47 మందిని పోలీసులు పట్టుకున్నారు. వారిపై కేసు నమోదు చేసినట్టు తెలిపారు.

వేర్వేరుగా రెండు ప్రమాదాలు

ఇద్దరి దుర్మరణం

సంగారెడ్డి అర్బన్, న్యూస్‌టుడే: సంగారెడ్డి గ్రామీణ ఠాణా పరిధిలో వేర్వురుగా రెండు రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకున్నాయి. ఈ ఘటనల్లో ఇద్దరు దుర్మరణం చెందారు. గ్రామీణ ఎస్సై యాదవరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. హైదరాబాద్ బస్సు కోసం వేచి చూస్తుండగా సంగారెడ్డిలో గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో రసూల్‌హుసేన్ అక్కడికక్కడే మరణించారు. ఆయన కుమారుడు కుమారుడు అప్సర్ హుసేన్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



రసూల్ హుసేన్

● కంది మండలం కవలంపేట శివారులో ద్విచక్ర వాహనం అదుపు తప్పి పడిపోవడంతో యువకుడు దుర్మరణం చెందారు. ఈ ఘటన సోమవారం తెల్లవారుజామున చోటు చేసుకుంది. గ్రామీణ ఎస్సై యాదవరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. పుల్కల్ మండలం వెండికోల్ గ్రామానికి చెందిన తలారి వీరేశం (30) పటాన్‌చెరు నుంచి స్వగ్రామానికి వెళ్తుండగా కవలంపేట శివారులోకి రాగానే ద్విచక్ర వాహనం అదుపు తప్పి పడిపోయాడు. అక్కడికక్కడే మరణించారు. ఆయన భార్య జ్యోతి ఫిర్యాదుతో పోలీసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



వీరేశం మృతదేహం

భవితకు.. ఏదీ భరోసా?

• మూడు నెలలుగా అందని రవాణా భత్యం • ప్రత్యేక అవసరాల పిల్లల అవస్థలు



● సంగారెడ్డి మండలం ఫసల్‌వాదికి చెందిన సుజాత కుమార్తె లక్ష్మి. ఆమెకు మాటలు రావు. మానసిక పరిస్థితి సరిగా లేదు. ప్రతి రోజు లక్ష్మిని సంగారెడ్డిలోని భవిత కేంద్రానికి తీసుకురావడానికి రూ.50 రవాణా ఖర్చు అవుతుంది. ఆరు నెలలుగా రవాణా భత్యం రాకపోయినా కూతురు బాగుపడుతుందనే ఆశతో నిత్యం ఆ కేంద్రానికి తీసుకొస్తోంది.



● సంగారెడ్డిలోని కింది బజార్‌కు చెందిన సోనమ్, సుమిత్ అన్నా చెల్లెలు. వీరు ప్రత్యేక అవసరాల పిల్లలు. వీరిని ప్రతి రోజు ఆటోలో 2 కి.మీ. దూరంలోని భవిత కేంద్రానికి పంపిస్తున్నారు. వీరిద్దరిని ఆటోలో పంపించేందుకు నెలకు రూ.500 వరకు వ్యయం అవుతోంది. కానీ ఇప్పటి వరకు ఒక్క రూపాయి కూడా రవాణా భత్యం అందలేదు.

● జిల్లాలో మొత్తం భవిత కేంద్రాలు:15 ● ప్రత్యేక అవసరాల పిల్లలు:325

● ప్రయాణభత్యం బకాయిలు: రూ.2.43 లక్షలు

న్యూస్‌టుడే, సంగారెడ్డి మున్సిపాలిటీ

ప్రత్యేక అవసరాల పిల్లల (చెవుడు, మూగ, బుద్ధి మాంద్యం, తదితర వైకల్యం)కు విద్య, చికిత్స అందించేందుకు ఏర్పాటు చేసిన భవిత కేంద్రాలు.. వారికి భరోసా ఇవ్వడం లేదు. ప్రభుత్వం నిర్లక్ష్యం.. అధికారుల అలసత్వం కారణంగా ఆశించిన స్థాయిలో ఫలితాలు కనిపించడం లేదు. ప్రతి ఏడాది ఇవ్వాల్సిన వినికిడి యంత్రాలు, వ్యాయామ పరికరాలు నేటికీ పంపిణీ చేయలేదు. దీనికి తోడు ప్రతి నెలా ఇచ్చే ప్రయాణ భత్యం కూడా ఇప్పటి వరకు రాలేదు. బాధిత చిన్నారులను సాధారణ పిల్లల మాదిరిగా మార్చేందుకు సేవలందించాల్సిన భవిత కేంద్రాల్లో నామమాత్ర సేవలతో సరిపుచ్చుతున్నారు. దీంతో వ్యయాభారం అవుతున్నా.. తమ పిల్లలు బాగుపడతారనే కారణంతో తల్లిదండ్రులు కేంద్రానికి తీసుకువస్తున్నారు. ఇది జిల్లాలోని భవిత కేంద్రాల పరిస్థితి.

జిల్లాలో ఇదీ పరిస్థితి.. జిల్లాలోని 15 భవిత కేంద్రాల్లో 325 మంది ప్రత్యేక అవసరాల పిల్లలు చదువుకుంటున్నారు. వీరికి కూడా రెగ్యులర్ విద్యార్థుల మాదిరిగా భవిత కేంద్రాల్లో ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు తరగతులు నిర్వహిస్తారు. మధ్యాహ్న భోజనం కూడా అమలవుతోంది. పుట్టుకతో వివిధ కారణాల వల్ల దివ్యాంగులుగా మారిన పిల్లలకు భరోసా ఇస్తూ మాములు పిల్లలుగా మార్చాలనేది భవిత కేంద్రాల ఉద్దేశం. వీరికి చదవుతో పాటు ప్రతి సోమవారం ఫిజియోథెరపీ వైద్య శిబిరం నిర్వహిస్తారు. సర్వాశిక్షా అభియాన్ ఆధ్వర్యంలో ఈ కేంద్రాలు నడుస్తున్నాయి. ఈ విద్యార్థులకు బోధించేందుకు ప్రత్యేకంగా ఇంక్లూసివ్ ఎడ్యుకేషన్ రిసోర్స్ పర్సన్లను నియమించారు. వీరికి చదువుతో పాటు అక్షరాలు నేర్పించడం, పిల్లలు, తల్లిదండ్రుల పేర్లు రాయించడం, అక్షరాలు, నంబర్లు గుర్తించడం, పండ్లు, కూరగాయలు తదితర వస్తువులను గుర్తించడంతో పాటు.. ఆటపాటలతో చదువు నేర్పిస్తారు. పాఠశాలలో చేరేంత వరకు చదువు వచ్చేలా నేర్పిస్తుంటారు. ఈ పిల్లల కోసం రోలేటర్, వీల్‌చైర్లు, ఇయరింగ్ హెడ్‌లు ఇప్పటి వరకు ఇవ్వలేదు. గతంలో ఇచ్చినా.. అవి పనికి రాకుండా పోయాయి. ఉన్నత స్థాయి అధికారులపై ఒత్తిడి తీసుకురాకపోవడం కారణంగానే ఇప్పటి వరకు రాలేదని బాధితులు పేర్కొంటున్నారు. అక్టోబరు నుంచి డిసెంబరు వరకు ప్రయాణభత్యం కూడా ఇవ్వలేదు. భవిత కేంద్రానికి తీసుకు వస్తున్నందుకు నెలకు రూ.250 తల్లిదండ్రుల ఖాతాలో ఎస్ఎస్ఏ నేరుగా ప్రయాణ భత్యం పేరుతో జమ చేస్తోంది. ఇప్పటి వరకు ఒక్క రూపాయి కూడా జమ చేయలేదు. ఈ కేంద్రాలపై అవగాహన ఉన్న వారు మాత్రమే వస్తున్నారు. మిగిలిన వారు రావడం లేదు. సరైన సౌకర్యాలు లేకపోవడం.. ప్రయాణభత్యం కూడా రాకపోవడంతో కొత్త వారు వచ్చేందుకు వెనకడుగు వేస్తున్నారు. ఈ కేంద్రాలపై అవగాహన కల్పించి ఎక్కువ మంది వచ్చేలా చూడాలని పలువురు కోరుతున్నారు.



భవిత కేంద్రంలో ప్రత్యేక అవసరాల పిల్లలకు చదువు చెబుతున్న ఉపాధ్యాయురాలు

వెంటనే విడుదల చేస్తాం

– ఐ.విజయ కుమారి, జిల్లా విద్యాధికారిణి

భవిత కేంద్రాల్లో చదివే విద్యార్థులకు ప్రయాణ భత్యం రాని మాట వాస్తవమే. ఈ నిధులు వెంటనే విడుదల చేసేలా చర్యలు తీసుకుంటాం. ఇప్పటికే ప్రొసీడింగ్స్ కూడా తయారు చేశం. రెండు రోజుల్లో ఎవరికైనా అకౌంట్‌లో జమ కాకుంటే మాకు ఫిర్యాదు చేయాలి.

వేధిస్తే.. జైలుకే..!

- బాలికలకు భరోసా
- షీ బృందాలతో ఆకతాయిలకు ముకుతాడు
- కౌన్సెలింగ్‌తో మార్పు రాకుంటే పీడీ చట్ట ప్రయోగం



అదుపులోకి తీసుకున్న యువకులతో పోలీసులు (పాతచిత్రం)

న్యూస్‌టుడే, సంగారెడ్డి అర్బన్

● సంగారెడ్డికి చెందిన డిగ్రీ విద్యార్థిని స్థానిక కళాశాల నుంచి కొత్త బస్టాండ్ మార్గంలో ఇంటికి వెళుతోంది. ఆ మార్గంలో వచ్చిన ఓ యువకుడు నిన్ను ప్రేమిస్తున్నా.. నన్ను పెళ్లి చేసుకోమంటూ వేధించాడు. నాకు ఇష్టం లేదు.. నీన్ను పెళ్లిచేసుకోనని విద్యార్థిని తెగేసి చెప్పింది. అయినా వినకుండా నిత్యం ఆ యువకుడు వేధిస్తున్నాడు. ఈ విషయాన్ని తల్లిదండ్రులకు తెలిపింది. వారి సహాయంతో సంగారెడ్డి ఠాణాలో ఫిర్యాదు చేశారు. యువకుడు, తల్లి దండ్రులను సంగారెడ్డి పట్టణ సీఐ పిలిపించి కౌన్సెలింగ్ ఇచ్చారు. వినకుంటే పీడీ చట్టం కింద కేసు నమోదు చేస్తానని హెచ్చరించారు.

● ఇటీవల పటాన్‌చెరు మండలం ముత్తంగిలోని ఓ కళాశాల విద్యార్థినిని.. ఆమెకు సమీప బంధువైన యువకుడు.. నిన్ను ప్రేమిస్తున్నాను.. నీవు కూడా ప్రేమించకుంటే చంపేస్తానని బెదిరించాడు. ఈ విషయం తెలుసుకున్న యువతి తల్లిదండ్రులు స్థానిక ఠాణాలో ఫిర్యాదు చేశారు. యువకుడిని పోలీసులు అరెస్టు చేసి జైలుకు పంపారు.

...ఇలా విద్యార్థినులు, యువతులను ఆకతాయిలు వేధిస్తున్నారు. ఇలాంటి వేధింపులకు అడ్డుకట్ట వేసి, బాలికలకు భరోసా ఇచ్చేందుకు జిల్లా షీ బృందాలు సమర్థంగా పనిచేస్తున్నాయి. ఇటీవల ఉన్నతస్థాయి నుంచి వచ్చిన ఆదేశాలతో ఆకతాయిలును గుర్తించి మొదట కౌన్సెలింగ్ ఇస్తున్నారు. అప్పటికీ అతడి ప్రవర్తనలో మార్పు రాకుంటే పీడీ చట్టం ప్రయోగించడానికి కూడా వెనకాడవద్దని ఆదేశాలు ఇచ్చారు. ఈ నేపథ్యంలో 'న్యూస్‌టుడే' ప్రత్యేక కథనం.

జిల్లాలో కేసుల నమోదు తీరు ఇలా..

కేసుల రకం	2015	2016	2017
ఈవ్‌టీజింగ్	14	19	26
షీ బృందాల కౌన్సెలింగ్	140	162	212
వేధింపుల కేసులు	-	06	03

జిల్లాలోని పట్టణాల్లో షీ బృందాల సేవలు

జిల్లాలో సంగారెడ్డి, పటాన్‌చెరు, సదాశివపేట, జహీరాబాద్ ప్రాంతాల్లో షీ బృందాలు పని చేస్తున్నాయి. ఇప్పటికే ఆయా బృందాలు డీఎస్పీల పర్యవేక్షణలో పని చేస్తున్నాయి. ఒక్కో బృందంలో ఇద్దరు హెడ్ కానిస్టేబుళ్లు, కానిస్టేబుల్, ఒక హోంగార్డు విధులు నిర్వహిస్తారు. వీరు నిత్యం జనాల రద్దీ అధికంగా ఉండే ప్రాంతాల్లో నిఘా వేస్తారు. బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, ముఖ్య విద్యాసంస్థల పరిసరాలు, జన సంచారం అధికంగా ఉండే చోట్ల ఈ బృందాలు పర్యటిస్తాయి. ఎక్కడైనా యువతులను, విద్యార్థినులను వేధిస్తున్నట్టు వారు గుర్తిస్తే.. వీడియోలో చిత్రీకరిస్తారు. షీ బృందాల సభ్యులు సివిల్ దుస్తుల్లో ఉండటం వల్ల అక్కడ పోలీసులు ఉన్న విషయాన్ని ఆకతాయిలు గమనించలేదు. ఈవ్‌టీజింగ్‌కు పాల్పడటం, వేధింపులు లాంటి సంఘటనలను గుర్తించి.. బాధ్యులైన ఆకతాయిలు, వారి తల్లిదండ్రులను ఠాణాకు పిలిపిస్తారు. తల్లిదండ్రుల ఎదురుగానే మొదట కౌన్సెలింగ్ ఇస్తారు. అప్పటికీ యువకుడిలో మార్పు కనిపించకుంటే కేసు తీవ్రతను బట్టి కేసు నమోదు చేస్తారు. తాజా ఆదేశాల ప్రకారం పీడీ చట్టాన్ని ప్రయోగించడానికి కూడా వెనకాడరు. ఒకవేళ ఈ కేసు నమోదైతే విద్యార్థి భవిష్యత్తు అంధకారంలో పడుతుంది. ఎలాంటి ఉద్యోగావకాశాలు ఉండవు.

త్వరలో నారాయణఖేడ్‌లో సేవలు

జిల్లాలో ఇప్పటికే నాలుగు చోట్ల షీ బృందాలు పని చేస్తున్నాయి. త్వరలో నారాయణఖేడ్‌లోనూ సేవలకు శ్రీకారం చుట్టాలని జిల్లా పోలీసు శాఖ భావిస్తోంది. ఇటీవల జిల్లా ఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి ఈ విషయాన్ని ప్రకటించారు. ఇటీవల కాలంలో నారాయణఖేడ్ పట్టణంలో వేధింపుల కేసులు అధికమవుతుండటంతో పోలీసులు ఈ నిర్ణయం తీసుకున్నారు.

రెండోసారి వేధిస్తే.. పీడీ చట్టం ప్రయోగమే..

– చంద్రశేఖర్‌రెడ్డి, ఎస్పీ, సంగారెడ్డి



జిల్లాలో విద్యార్థినులు, యువతులకు రక్షణ కల్పించేందుకు షీ బృందాలు కృషి చేస్తున్నాయి. మొదటి సారి మా వంతు ప్రయత్నంగా ఆకతాయిలకు కౌన్సెలింగ్ ఇస్తాం.. అప్పటికీ ప్రవర్తనలో మార్పు రాకుంటే కేసు నమోదు చేస్తాం. పీడీ చట్ట ప్రయోగానికీ వెనకాడం. బాధితులు ధైర్యంగా ఫిర్యాదు చేయాలి. ఎవరికీ బయపడవద్దు. వేధింపులకు పాల్పడితే ఎంతటివారినైనా వదలం. ఇటీవల ప్రేమ పేరుతో యువతులపై దాడులు పెరిగాయి. ప్రేమ పేరుతో అపహరించడం, వేధింపులకు పాల్పడుతున్నారు. బాధితులకు రక్షణ కల్పించడానికి పోలీసుశాఖ సిద్ధంగా ఉంది.

బాహ్య వలయ రహదారి నిర్మించాలని డిమాండ్



కార్యక్రమంలో మాట్లాడుతున్న నర్సింహ్మారెడ్డి

సంగారెడ్డి అర్బన్, న్యూస్‌టుడే: సంగారెడ్డి పట్టణం చుట్టూ బాహ్య వలయ రహదారి (రింగ్ రోడ్డు) నిర్మించాలని భారతీయ కిసాన్ సంఘం డిమాండ్ చేసింది. సోమవారం స్థానిక సంఘం కార్యాలయంలో జిల్లా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు పి. నర్సింహ్మారెడ్డి మాట్లాడారు. చెరకు ట్రాక్టర్లు, లారీలు గణపతి పరిశ్రమకు తీసుకు వెళ్లడానికి ప్రత్యేక దారి లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. సంగారెడ్డి పట్టణం చుట్టూ బాహ్య వలయ రహదారి నిర్మిస్తే రైతులకు సౌకర్యంగా ఉంటుందన్నారు. పంట నష్టపోయిన పత్తి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. చెరకు సాగును ప్రోత్సహించేందుకు యాజమాన్యాలు చర్యలు తీసుకోవాలని కోరారు. రైతులకు పర్మిట్లు అత్యధికంగా ఇచ్చి సాగు పెంచేందుకు తోడ్పాటును అందించాలన్నారు. ఈనెల 19న సంగారెడ్డి పట్టణానికి భారతీయ కిసాన్ సంఘ్ కేంద్ర సంఘటన కార్యదర్శి దినేశ్ కులకర్ణి వస్తున్నందున్న రైతులు సభను విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో నాయకులు సదానందరెడ్డి, యాదగిరిరెడ్డి, వీరప్ప, ఆశిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

అంత్యక్రియలకూ.. అవస్థలే..!



బురదలో నుంచి మృతదేహాన్ని ఇలా తీసుకెళ్లారు

సంగారెడ్డి అర్బన్, న్యూస్‌టుడే: శ్మశాన వాటికల నిర్మాణాలను ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తుందని ఓ వైపు అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రకటిస్తున్నా.. క్షేత్రస్థాయిలో పరిస్థితి మరోలా ఉంది. కేంద్రానికి కూత వేటు దూరంలో ఉన్న సంగారెడ్డి మండలం ఇస్మాయిల్‌ఖాన్‌పేటలోని పటేల్‌గూడకు చెందిన వెంకటేశం (40) అనారోగ్యంతో సోమవారం మృతి చెందారు. ఆ మృతదేహానికి అంత్యక్రియలు నిర్వహించేందుకు శ్మశానవాటికకు వ్యవసాయ పొలాల్లోని బురదమీదుగా తీసుకెళ్లాల్సి వచ్చింది. శ్మశాన వాటికకు వెళ్లడానికి రహదారి నిర్మించాలని పలుసార్లు అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు.

విద్యార్థుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

సంగారెడ్డి అర్బన్: వసతి గృహ విద్యార్థుల సంక్షేమమే తమ ప్రభుత్వ ధ్యేయమని సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ అన్నారు. సోమవారం రాత్రి సంగారెడ్డి మండలం చింతల్‌పల్లిలోని వసతి గృహాలను ఆయన తనిఖీ చేశారు. విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆదివారం చికెన్ వడ్డిస్తున్నారా? వార్డెన్లు అందుబాటులో ఉంటున్నారా? చదువు ఎలా సాగుతోంది. అంటూ విద్యార్థులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. బాక్సులు, దుప్పట్ల అందజేత, ఉపకార వేతనాలు చెల్లింపులపై ఆరా తీశారు. అనంతరం వసతి గృహ విద్యార్థులకు స్వెట్టర్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ ఆర్గనైజర్ దుర్గాల లక్ష్మి, సంగారెడ్డి, కంది మండల పార్టీ అధ్యక్షులు బైండ్ల అశోక్, చిల్వేరి ప్రభాకర్, పట్టణ అధ్యక్షుడు ఆర్. వెంకటేశ్వర్లు, పట్టణ ప్రధాన కార్యదర్శి పెరుమాళ్ల నర్సింలు, మండల కో ఆప్షన్ సభ్యులు ఎండీ యావర్, తెరాస నాయకులు జలాలుద్దీన్, శాగని హరికిషన్, గ్రామ సర్పంచి పావని, నాయకులు వెంకటేశం, వార్డెన్లు పాల్గొన్నారు.

మోతీమాతకు జన హారతి

- భారీగా తరలివచ్చిన భక్తజనం
- మొక్కులు తీర్చుకున్న మహిళలు

జహీరాబాద్ అర్బన్: బంజారా సంప్రదాయానికి ప్రతీకగా నిర్వహించే మోతీమాత జాతర మహోత్సవం సోమవారం అట్టహాసంగా ప్రారంభమైంది. మొగడంపల్లి మండలంలోని ఉప్పర్‌పల్లి తండాలోని ఆలయంలో సోమవారం ప్రారంభమైన జాతర ఉత్సవం మంగళ, బుధవారాలు కొనసాగనుంది. జాతర ప్రారంభోత్సవం సందర్భంగా ధ్వజారోహణం, దేవతా ఆహ్వాన హోమం నిర్వహించారు. జాతరకు తెలంగాణ జిల్లాల నుంచే కాకుండా కర్ణాటక, మహారాష్ట్రకు చెందిన భక్తులు తరలిరానున్న సందర్భంగా ఆలయ కమిటీ ఏర్పాట్లు పూర్తి చేసింది. ఉత్సవంలో మొదటి రోజు అమ్మవారికి భక్తులు సాంప్రదాయ వంటకాలు, బక్షాలతో నైవేద్యాలు సమర్పించారు.



హోమ గుండంలో నైవేద్యాలు సమర్పిస్తున్న భక్తులు



మోతీమాతకు హారతిస్తున్న పూజారి



దర్శనానికి బారులు తీరిన భక్తులు



ఉత్సవాల్లో భాగంగా అలంకరించిన ఆలయం

అలరించిన సంప్రదాయ నృత్యాలు..

జాతర మహోత్సవంలో బంజారా మహిళల నృత్యాలు అలరించాయి. సంప్రదాయ గీతాలాపనతో బృందాలుగా ఏర్పడి డప్పుదరువుల మధ్య ఆడిపాడారు. అనంతరం భక్తులు భారీగా తరలివచ్చి అమ్మవారికి మొక్కులు తీర్చుకున్నారు. అగ్నిగుండంలో టెంకాయలు, మోతీమాతకు ప్రీతి పాత్రమైన భక్షాలను నైవేద్యంగా సమర్పించారు. ఆలయ ప్రాంగణంలోని ముడుపుల చెట్టుకు మహిళలు, యువతులు, యువకులు ముడుపులు కట్టి మొక్కుకున్నారు. గతేడాది మొక్కులు పూర్తయిన భక్తులు మాతకు బంగారు, వెండి కానుకలను సమర్పించారు.

అధికారుల ఏర్పాట్లు....

తెలంగాణ ప్రాంతంలోనే ఏకైక బంజారా జాతరగా గుర్తింపు పొందిన మోతీమాత ఉత్సవానికి అధికారులు చేసిన ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. మహిళల సౌకర్యార్థం మహిళా పోలీసులతో పాటు భారీగా పోలీసు బందోబస్తు, రెవెన్యూ, పంచాయతిరాజ్, వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో సహాయక శిబిరాలు ఏర్పాటు చేశారు. జహీరాబాద్ ఆర్టీసీ డిపో నుంచి జాతరకు ప్రత్యేక బస్సులు నడుపుతోంది. మద్యం అమ్మకాలపై నిఘా సారిస్తూ జాతరలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా అబ్కారీ శాఖ ప్రత్యేకంగా గస్తీ నిర్వహిస్తోంది.

పటాన్‌చెరు

సంపు శుద్ధి ప్రక్రియ ముమ్మరం

ఖాజీపల్లి, జిన్నారం: గడ్డపోతారం-ఖాజీపల్లి పారిశ్రామికవాడల మధ్య జిల్లెల వాగులో పీసీబీ సంపు శుద్ధి ప్రక్రియ వేగవంతంగా సాగుతోంది. ఇప్పటికే సంపులోకి వ్యర్థ జలాలు రాకుండా అడ్డు కట్ట వేసి ఈటీపీలకు తరలిస్తున్నారు. ఇక మట్టితో కూడా వ్యర్థాలను కూడా సంపు నుంచి బయటకు తీశారు. పై భాగం నుంచి వచ్చే వ్యర్థాలను కట్టడి చేయటానికి చర్యలు చేపట్టారు. కాలుష్య నియంత్రణ మండలి- మోడల్ ఇండస్ట్రియల్ అసోసియేషన్ ఈ కార్యానికి శ్రీకారం చుట్టింది.

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు


సీఎంకు శుభాకాంక్షలు తెలుపుతున్న శ్రీధర్‌చారి, చెన్నారెడ్డి


మంత్రి హరీష్‌రావుకు శుభాకాంక్షలు తెలుపుతున్న అనిల్‌కుమార్


మహిపాల్‌రెడ్డికి పుష్పగుచ్ఛం ఇస్తున్న డీఎస్పీ సీతారాం


బండ్లగూడలో కేకు కోస్తున్న జయమ్మ

పటాన్‌చెరు అర్బన్, న్యూస్‌టుడే: కొత్త సంవత్సరం రాకతో పోలీసు ఉప మండలం అధికారి కార్యాలయ పరిధిలో ఉన్న సీఐలు, డీఎస్పీతో కలిసి ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. డీఎస్పీ సీతారాం ఆధ్వర్యంలో సీఐలు, ఎస్సైలు పటాన్‌చెరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మహిపాల్‌రెడ్డికి పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పటాన్‌చెరు సీఐ ప్రభాకర్, భానూర్ సీఐ వేణుగోపాల్, అమీన్‌పూర్ సీఐ రామిరెడ్డి, బొల్లారం సీఐ సతీష్, జిన్నారం సీఐ శ్యామలా వెంకటేశ్, ట్రాఫిక్ సీఐ శ్రీనివాసనాయుడు, ఎస్సై ప్రశాంత్, శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

పటాన్‌చెరు అర్బన్: పటాన్‌చెరులోని శ్రీనగర్‌కు చెందిన తెరాస యువజన నాయకులు శ్రీధర్‌చారి ముఖ్యమంత్రి కేసీఆర్‌కు నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. కొత్త సంవత్సరం రాక సందర్భంగా ముఖ్యమంత్రి నివాసానికి తెరాస యువజన నాయకులు శ్రీధర్‌చారి వెళ్లి సీఎం కేసీఆర్‌కు పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెరాస నాయకులు పాల్గొన్నారు.

రామచంద్రాపురం రూరల్: పటాన్‌చెరు, రామచంద్రాపురం పట్టణాలతో పాటు గ్రామాల్లో నూతన ఏడాది వేడుకలు ఘనంగా జరిగాయి. సాయంత్రం నుంచే ప్రత్యేకమైన కార్యక్రమాలు నిర్వహించారు. ఇస్నాపూర్, భానూరు, బీడీఎల్‌టౌన్‌షిప్‌లో ఉద్యోగులు సంబురాలు చేసుకున్నారు. మహిళలు ఇంటి ముందు ముగ్గులు వేసుకొని అలంకరించుకున్నారు. తెల్లాపూర్ గ్రామ చుట్టుపక్కల కాలనీల్లో ఉద్యోగులు సంబురాలు చేశారు. సర్పంచి సోమిరెడ్డి పాలకమండలి సభ్యులతో కలిసి నార్కట్‌పల్లిలో ఆలయాల సందర్శన చేశారు. బండ్లగూడ గ్రామంలో సర్పంచుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు జయమ్మ కోకు కోశారు.

అమీన్‌పూర్: నూతన సంవత్సరం సందర్భంగా సోమవారం మండల పరిధిలో దేవాలయాలు, ప్రార్థనా మందిరాలు కిట కిటలాడాయి. సెలవు రోజు కావడంతో ఉదయం నుంచి దేవాలయాల్లో భక్తులు బారులు తీరారు. కొత్త ఏడాదిలో భగవంతుని దర్శించుకుంటే ఏడాదంత శుభాలు జరుగుతాయని భక్తుల నమ్మకం. దాంతో ఉదయం నుంచి బీరంగూడ శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయంలో భక్తులతో కిటకిటలాడింది. మల్లికార్జునస్వామికి ప్రత్యేక అభిషేకాలు చేశారు. భ్రమరాంబిక దేవికి ప్రత్యేక అర్చనలు చేశారు. చర్చిలలోనూ ఉదయం నుంచి ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

మంత్రిని కలిసిన అనిల్‌కుమార్..

అమీన్‌పూర్: తెరాస నియోజకవర్గ ఇన్‌ఛార్జి గాలి అనిల్ కుమార్ సోమవారం భారీ నీటి పారుదల శాఖ మంత్రి హరీశ్ రావును కలిశారు. మంత్రి నివాసంలో ఆయనను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బీరంగూడలో మాట్లాడుతూ.. నియోజకవర్గం అభివృద్ధిపై మంత్రితో మాట్లాడినట్లు తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ బసవేశ్వర్, నియోజకవర్గ నాయకులు ఉన్నారు.

పటాన్‌చెరు అర్బన్: పటాన్‌చెరు పట్టణంలో నూతన సంవత్సర వేడుకలు అంబరాన్ని అంటాయి. అర్ధరాత్రి నుంచే వేడుకలు నిర్వహించారు. మహిళలు ఇళ్లముందు ముగ్గులు వేస్తే, యువకులు ఆట, పాటలతో నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు. రాత్రి 12 గంటలకు ఒకసారి విద్యుత్తు ఆగిపోయి వెంటనే వచ్చిన నేపథ్యంలో పటాన్‌చెరు పట్టణం టపాసులు, కేరింతలతో మారు మోగింది. కొంతమంది అర్ధరాత్రి దేవాలయాలను దర్శించుకోగా మరికొందరు ఉదయమే వెళ్లారు. చర్చిల్లో క్రైస్తవులు ప్రార్థనలతో నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు. పట్టణంలోని మహంకాళీ, వీరహనుమాన్, వేంకటేశ్వర, శివాలయాలల్లో భక్తులతో రద్దీగా మారింది.

అమీన్‌పూర్: అమీన్‌పూర్ మండల పరిధిలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. రాత్రి నుంచి కొత్త ఏడాది వేడుకలను నిర్వహించారు. వివిధ కాలనీల్లో కాలనీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించి అర్ధరాత్రి కొత్త ఏడాదికి స్వాగతం పలికారు. పటేల్‌గూడలో తెలుగు యువత మండల అధ్యక్షుడు చంద్రశేఖర్ ఆధ్వర్యంలో కేకు కోసి యువత ఆనందోత్సవంగా వేడుకలను నిర్వహించారు. వివిధ గామాల్లో కాలనీల్లో కుటుంబ సభ్యులతో కలిసి ఇళ్లలో కొత్త ఏడాది ఉత్సవాలను జరిపారు. ఉదయాన్నే మహిళలు ఇళ్ల ముందు రంగులతో ముగ్గులు వేసి అలంకరణలు చేశారు. అమీన్‌పూర్ పంచాయతీ పరిధిలోని ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి పర్యటించి ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఉసికెబావి గ్రామంలో పర్యటించిన ఎమ్మెల్యేకు ఎంపీటీసీ సభ్యురాలు అన్వర్ ఉన్నీసాతో పాటు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యేతో పాటు మండల పార్టీ అధ్యక్షుడు పాండురంగారెడ్డి, నాయకులు యూనస్, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.


సునీతారెడ్డికి శుభాకాంక్షలు చెబుతున్న కాంగ్రెస్ నాయకులు

జిన్నారం: నూతన సంవత్సర వేడుకల సంబురాలు అంబరాన్ని అంటాయి. ఎక్కడ చూసినా ఒకరి కొకరు శుభాకాంక్షలు చెప్పు కోవటం, చరవాణి సందేశాలు ఇవ్వటం కనిపించింది. వివిధ పార్టీల నాయకులు తమ ముఖ్య నేతలను కలిసి పుష్పగుచ్ఛాలతో అభినందనలు తెలిపారు. మండల కాంగ్రెస్ నాయకులు ఉమ్మడి మెదక్ జిల్లా డీసీసీ అధ్యక్షురాలు వి సునీతారెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. జడ్పీ ఫ్లోర్‌లీడర్ కె ప్రభాకర్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు డి శ్రీకాంత్‌రెడ్డి, లీగల్ సెల్ జిల్లా అధ్యక్షుడు డీ శ్రీధర్‌రెడ్డి, నాయకులు గోపాల్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, ఆది మల్లేశ్, జయశంకర్‌గౌడ్ పాల్గొన్నారు.

రామచంద్రాపురం రూరల్: నూతన ఏడాది సందర్భంగా రామచంద్రాపురం మండలం తెల్లాపూర్ గ్రామానికి చెందిన తెరాస విద్యార్థి విభాగం మండల అధ్యక్షుడు చెన్నారెడ్డి సోమవారం ముఖ్యమంత్రి కేసీఆర్‌ను కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.


గుమ్మడిదల: నూతన సంవత్సరం మొదటి రోజున గుమ్మడిదల మండలంలోని పలు ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. బొంతపల్లి శ్రీ వీరభద్రస్వామి ఆలయంలో భక్తుల తాకిడి అధికంగా కనిపించింది. ఈ మేరకు ప్రత్యేక పూజలు, కుంకుమార్చన చేశారు. గుమ్మడిదల కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలోనూ ప్రత్యేక పూజలు చేశారు.


పటాన్‌చెరు మహంకాళి దేవాలయంలో ..


బొంతపల్లిలో కంకుమ అర్చన..


బీరంగూడలో బారులు తీరిన భక్తులు

హలో ఈనాడు



పటాన్‌చెరు	: 8008573228
పటాన్‌చెరు అర్బన్	: 8008573229
రామచంద్రాపురం	: 7093981590
జిన్నారం	: 8008573231
గుమ్మడిదల	: 8008573232
అమీన్‌పూర్	: 7993300558

పటాన్‌చెరు అర్బన్

సమస్య: పటాన్‌చెరు పట్టణంలో చెత్తను జాగ్రత్తగా తీసుకెళ్లకపోవడంతో రహదారి వెంబడి పడటంతో ఇబ్బందిగా ఉంది. —మల్లేశ్, పటాన్‌చెరు

సమాధానం: చెత్తను సక్రమంగా తీసుకెళ్లేలా చర్యలు తీసుకుంటాం.

—సైదుల్‌రెడ్డి, పారిశుద్ధ్య పర్యవేక్షకుడు

సమస్య: పటాన్‌చెరు కుమ్మరబస్తీలో తాగునీరు రంగుమారి వస్తున్నాయి.

—విద్య, కుమ్మరిబస్తీ

సమాధానం: స్వచ్ఛమైన నీరు వచ్చేలా చర్యలు తీసుకుంటాం.

—వినోద్‌కుమార్, జలమండలి డీజీఎం

సమస్య: పటాన్‌చెరు మార్కెట్ రహదారిపై తోపుడు బండ్ల ఏర్పాటుతో ఇబ్బందిగా ఉంది.

—సంతోష్, పటాన్‌చెరు

సమాధానం: మార్కెట్ రహదారిపై నిలపకుండా చర్యలు తీసుకుంటాం.

—శ్రీనివాసనాయుడు, ట్రాఫిక్ సీఐ

ఎంఎంటీఎస్ వేళలు



పటాన్‌చెరు అర్బన్ : (ఆదివారం రోజు వేళల్లో మార్పులు తప్పనిసరి)

లింగంపల్లి నుంచి ఫలక్‌నూమా: 4.25, 5.55, 6.30, 7.05, 7.45, 8.23, 9.00, 9.25, 10.05, 10.45, 11.30, 12.00, 12.40, 13.10, 13.20, 14.30, 14.50, 15.45, 16.08, 16.25, 17.05, 17.35, 18.10, 18.35, 19.15, 19.38, 20.20, 20.45, 21.10, 21.45, 22.25 (చివరిది సికింద్రాబాద్ వరకూ మాత్రమే)

లింగంపల్లి నుంచి హైదరాబాద్ : 5.25, 5.50, 6.38, 7.20, 8.00, 8.43, 9.19, 9.55, 10.29, 11.05, 11.48, 12.30, 13.05, 15.00, 16.13, 17.15, 18.09, 18.40, 19.01, 19.55, 21.00, 21.55, 22.45

కూరగాయల ధరలు

పటాన్‌చెరు అర్బన్, న్యూస్‌టుడే: దోసకాయ రూ 40, దొండకాయ 20, బంగాళదుంప 20, చామదుంప 30, టమాట 10, బెంగళూరువంకాయ 30, వంకాయ 20, తెల్ల వంకాయ 20, క్యాబేజి(ఒకటి) 20, క్యాలిఫ్లవర్(ఒకటి) 20, గోకరకాయ 40, క్యాప్సికం 50, పచ్చిమిర్చి 30, బెండకాయ 40, కాకరకాయ 30, చిక్కుడుకాయ 50, బీరకాయ 45, కీర 30, క్యారెట్ 40, బొబ్బరికాయ 15, బీన్స్ 40, సొరకాయ 10, బీట్‌రూట్ 40, నిమ్మకాయలు(5) రూ.10, మునగకాడలు(2) రూ.20

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

సదాశివపేట, న్యూస్‌టుడే: సదాశివపేట పట్టణ పరిధిలోని జాతీయ రహదారిపై గల చెరువు వద్ద ఆదివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మరణించాడు. సదాశివపేట సీఐ సురేందర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రమైన రాయికోడ్ గ్రామానికి చెందిన ఈశ్వరప్ప(44) అందోల్ గ్రామంలోని బంధువుల వేడుకల్లో పాల్గొనేందుకు మోటార్ సైకిల్‌పై వెళ్లారు. వేడుకల అనంతరం రాత్రి గ్రామానికి తిరిగి వెళ్తుండగా పట్టణ పరిధిలోని చెరువు వద్ద ఎదురుగా వస్తున్న మోటార్ సైకిల్ ఢీకొట్టడంతో ఈ ప్రమాదం జరిగిందన్నారు. ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ ఈశ్వరప్పను 108 సిబ్బంది చికిత్స నిమిత్తం సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మరణించాడన్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామన్నారు.

పటాన్‌చెరు

పద్మశాలీ సంఘం అధ్యక్షుడిగా విఠల్ మల్లేశ్

అమీన్‌పూర్, న్యూస్‌టుడే: పద్మశాలీ సంఘం నియోజకవర్గ అధ్యక్షుడిగా విఠల్ మల్లేశ్‌ను నియమించారు. సోమవారం బీరంగూడలో జరిగిన ఓ కార్యక్రమంలో రాష్ట్ర పద్మశాలీ సంఘం అధ్యక్షుడు గోశిక యాదగిరి విఠల్‌మల్లేశ్‌కు నియామక పత్రాన్ని అందజేశారు.

చెత్తకు పరిష్కారం లభించేనా?

● చెత్తదిబ్బలు లేక ఇబ్బందులు ● పట్టించుకోని అధికారులు

న్యూస్‌టుడే, అమీన్‌పూర్

అమీన్‌పూర్ పంచాయతీ పరిధిలో ఎక్కడ చూసినా చెత్తా చెదారం ప్లాస్టిక్ కవర్లే. చెత్త దిబ్బలు లేకపోవడంతో చెత్తను ఇష్టాను సారంగా పారబోస్తున్నారు. స్వచ్ఛ భారత్‌పై అవగాహన కల్పించే వారులేక ఇష్టాను సారంగా పారబోస్తున్నారు. పంచాయతీ కార్యాలయం నుంచి చెత్త సేకరించేవారు ఉన్నప్పటికీ చెత్తపై అవగాహన లేకపోవడంతో కొంతమంది చెత్తను స్థానికంగా ఉన్న చెరువులు, కుంటలు, వాగుల్లో పారబోస్తున్నారు. పంచాయతీ కార్మికులు సేకరించిన చెత్తను కూడా ప్రభుత్వ స్థలాల్లో పారబోసి కాల్చివేస్తున్నారు. కొన్ని కాలనీల్లో ఇళ్ల మధ్యనే చెత్త వ్యర్థాలను కాల్చివేయడంతో పరిసరాలన్ని కాలుష్య మయమవుతున్నాయి. పరిసర కాలనీలు దుర్గంధంగా మారుతున్నాయి. పంచాయతీ పరిధిలో ఖాళీ స్థలాలు ఉన్నాయంటే అందులో చెత్తను వేస్తున్నారు. సాయికాలనీ పక్కన ఉన్న వాగులో స్థానికులు ఇష్టానుసారంగా చెత్తను పారబోస్తున్నారు. బీరంగూడలో ఉన్న శంభుని కుంట పరిసర కాలనీ వాసులు కొంత మంది అవగాహన లేక చెత్తను శంభునికుంటలో పారబోస్తున్నారు. దాంతో ఆ చెత్త నీటిలో మురిగి పోయి పరిసరాలంతా వాసనలు వస్తున్నాయి. దోమలు అధికంగా పెరిగిపోతున్నాయి. స్థానికులు రోగాల బారిన పడుతున్నారు. అయితే పంచాయతీ పరిధిలో అధికారులు ఏనాడు కూడా చెత్తపై అవగాహన కల్పించకపోవడంతోనే కొంతమంది స్థానికులు చెత్తను ఇష్టానుసారంగా పారబోస్తున్నారని కాలనీల వాసులు చెబుతున్నారు. చెత్తను పారబోస్తున్న వారిని గుర్తించి కాలనీల్లో, పంచాయతీ కార్యాలయంలో వారికి అవగాహన కల్పిస్తే మార్పులు వస్తాయని కొంతమంది అభిప్రాయాన్ని చెబుతున్నారు. గత పదేళ్లుగా పంచాయతీ పరిధిలో చెత్త దిబ్బలు ఏర్పాటు చేయాలని కోరుతున్నా.. ఉన్నతాధికారులు స్పందించడంలేదని స్థానిక ప్రజాప్రతినిధులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అమీన్‌పూర్ పంచాయతీ పరిధిలో చెత్తదిబ్బ నిర్మాణం చేసి చెత్తను సక్రమంగా తీసుకు పోవాలని ప్రజలు కోరుతున్నారు. అనేక గ్రామాల్లో చెత్త డంపుయార్డు నిర్మాణం కోసం స్థలాలు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. కానీ అమీన్‌పూర్ పంచాయతీ పరిధిలో వందల ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. చెత్త డంపుయార్డు నిర్మాణం చేసి చెత్తను గ్రేడింగ్ చేస్తే పంచాయతీకి ఆదాయంతో పాటు పలువురికి ఉపాధి లభిస్తుంది.


ప్రభుత్వ స్థలంలో చెత్తను కాల్చివేస్తున్న..


జయలక్ష్మినగర్ కాలనీలో..


బీరంగూడ శంభుని కుంటలో..

ఉన్నతాధికారులకు నివేదిక ..

–శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శి అమీన్‌పూర్

పంచాయతీ పరిధిలో ప్రభుత్వ స్థలం కేటాయించి చెత్త దిబ్బలు నిర్మాణం చేయాలని ఉన్నతాధికారులకు నివేదిక పంపించాం. అధికారులు పరిశీలించి డంపుయార్డు నిర్మాణం చేస్తామని తెలిపారు. స్థలం కేటాయింపు చేస్తే త్వరలోనే డంపుయార్డు నిర్మాణానికి చర్యలు తీసుకుంటాం.

గ్రామాభివృద్ధికి సహకరించండి

ఐడీఏ బొల్లారం, జిన్నారం: గ్రామాభివృద్ధికి సహకరించాలని ఎమ్మెల్సీ రాములు నాయక్‌ను మండల తెరాస నాయకులు విజ్ఞప్తి చేశారు. సోమవారం క్యాంపు కార్యాలయంలో కలిసి ప్రత్యేక నిధులు ఇవ్వాలని కోరారు. ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి, ఎమ్మెల్సీ భూపాల్‌రెడ్డిలు సమకూరుస్తున్నారని అన్నారు. కార్మికులు ఎక్కువగా ఉండే ఐడీఏ బొల్లారంలోని పలు కాలనీల్లో రహదారులు, మురుగు కాలువలు ఇతర సమస్యలు ఉన్నాయని అన్నారు. మీ కోటా నిధులు కూడా ఇస్తే మరిన్ని పనులు చేయవచ్చని కోరగా ఎమ్మెల్సీ సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ కె బాల్‌రెడ్డి, తెరాస ముఖ్య నాయకుడు వి.చంద్రారెడ్డి, తెరాస కార్మిక సెల్ జిల్లా అధ్యక్షుడు వి వరప్రసాద్‌రెడ్డిలు ఎమ్మెల్సీని కలిసిన వారిలో ఉన్నారు.

కాలమానిని ఆవిష్కరణ


కాలమానిని ఆవిష్కరిస్తున్న నాయకులు

ఐడీఏ బొల్లారం, జిన్నారం: పాలమూరు సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఐడీఏ బొల్లారంలో 2018 సంవత్సరానికి సంబంధించిన కాలమానిని సోమవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీపీ కె రవీందర్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ కె బాల్‌రెడ్డి, తెరాస నాయకులు వి చంద్రారెడ్డి, సర్పంచి కె రోజారాణి, నాయకులు హనుమంతరెడ్డి, విజయభాస్కర్‌రెడ్డి, సంఘం నాయకులు పాల్గొన్నారు.

గీతం విద్యార్థులకు ఉత్తమ చాప్టర్ అవార్డు


అవార్డు అందుకున్న విద్యార్థులతో అధ్యాపకులు

పటాన్‌చెరు, న్యూస్‌టుడే: పటాన్‌చెరు మండలం రుద్రారం గ్రామం గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయానికి చెందిన విద్యార్థులు ఏర్పాటు చేసిన ఇంజినీర్స్ వితౌట్ బోర్డర్స్ (ఈ డబ్ల్యూ బీ) విభాగానికి అవార్డు అందజేశారు. ఇటీవల హైదరాబాద్ మల్లారెడ్డి కళాశాలలో ఈడబ్ల్యూబీ అఖిల భారత బాధ్యులు భరత్ మహరాజ్, అశోక్ అగర్వాల్‌లు అవార్డును అందజేశారని అదనపు ఉపకులపతి శివప్రసాద్ తెలిపారు.

జనవరి 3న జాతీయ ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించాలి

సంగారెడ్డి మున్సిపాలిటీ: సావిత్రిబాయిపూలే జయంతి జనవరి 3న జాతీయ ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించాలని టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి టి.లక్ష్మారెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం సంఘ భవనంలో నూతన సంవత్సర కాలమానిని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక చైతన్యం కలిగిన సంఘంగా బాలికల విద్యాభివృద్ధికి కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బి. సాయిలు, కోశాధికారి శ్రీనివాసరావు, ఉపాధ్యక్షుడు కాశీనాథ్, కార్యదర్శులు ఏసప్ప, నరేష్, అశోక్, వీరారెడ్డి, జ్ఞానమంజరి పాల్గొన్నారు.

విహారయాత్రలో విద్యార్థులు

జోగిపేట టౌన్: స్థానిక నెహ్రూ స్మారక ప్రభుత్వ డిగ్రీ కళాశాల, సీఆర్ఎన్ఎం మహిళా డిగ్రీ కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం విజ్ఞాన విహారయాత్రకు తరలివెళ్లారు. యాత్రను కళాశాల ఎన్‌సీసీ అధికారి, అధ్యాపకుడు వెంకటేశం పచ్చజెండా ఊపి ప్రారంభించారు. రెండు కళాశాలల నుంచి సుమారు 100 మంది విద్యార్థులు వెళుతున్నట్లు తెలిపారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి పోరుబాట

సంగారెడ్డి టౌన్: ప్రజా సమస్యలపై పోరుబాట నిర్వహిస్తామని టీమాస్ ఫోరం జిల్లా కార్యవర్గ సభ్యులు సాయిలు పేర్కొన్నారు. సోమవారం స్థానిక కేవల్ కిషన్ భవన్‌లో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈనెల 2 నుంచి 23 వరకు గ్రామాల్లో సమస్యలపై సర్వేలు నిర్వహిస్తామని తెలిపారు. సమస్యల పరిష్కారం కోసం మండల పరిషత్తు కార్యాలయాల ఎదుట ధర్నాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. తాగునీరు, పారిశుద్ధ్య నిర్వహణ లోపంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నా పట్టించుకునేవారు కరవయ్యారని ఆరోపించారు. ఇప్పటికైనా స్పందించాలని లేకపోతే ఉద్యమాన్ని ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు కృష్ణ, శ్రీధర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న సాయిలు

కనీస వేతనాలకు పోరాటం

సంగారెడ్డి టౌన్, న్యూస్‌టుడే: కనీస వేతనాల సవరణ కోసం ఉద్యమాన్ని ఉద్ధృతం చేస్తామని బీఎంఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం స్థానిక జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో 10 సంవత్సరాల క్రితం ఉన్న కనీస వేతనాల జీవోలను ఇప్పటి వరకు సవరించకపోవటం అన్యాయమన్నారు. ప్రభుత్వం స్పందించి జీవోలను సవరించాలని కోరారు. కార్యక్రమంలో బీఎంఎస్ సంఘటన కార్యదర్శి విజయ్, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మోహన్‌రెడ్డి

ప్రతి ఒక్కరూ సేవ చేయాలి



పటాన్‌చెరు వసతిగృహంలో దుప్పట్లు అందిస్తున్న లయన్స్‌క్లబ్ సభ్యులు

పటాన్‌చెరు అర్బన్: ప్రతి ఒక్కరూ సేవ చేయడం అలవర్చుకోవాలని లయన్స్‌క్లబ్ ఛైర్మన్ జైపాల్ అన్నారు. విద్యానికేతన్ విద్యార్థులు లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో కొత్త సంవత్సరం పురస్కరించుకుని ఆసుపత్రిలో, వసతి గృహంలో పాలు, పండ్లు, దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. మానవసేవే మాధవ సేవ అని తలవాలని అప్పుడే అందరూ సుఖంగా ఉంటారని తెలిపారు. లయన్స్‌క్లబ్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో విద్యానికేతన్ కరస్పాండెంట్ సాయితేజ, జానకిరామ్‌రెడ్డి, లింగస్వామి, లయన్స్‌క్లబ్ సభ్యులు కేపీఎం రెడ్డి, అమరేందర్, అశోక్, ఈవీ రమణ, ప్రతాప్, రాజేందర్‌సింగ్, ఆసుపత్రి సూపరింటెండెంట్ కిష్టయ్య, వార్డెన్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

కార్మిక సమస్యలు పరిష్కరించండి

కంది, న్యూస్‌టుడే: పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని సీఐటీయూ మండల కార్యదర్శి ఖాజ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని సీఐటీయూ కార్యాలయంలో సోమవారం సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశంలో ఖాజా మాట్లాడుతూ పంచాయతీ కార్మికులకు కనీస వేతనాలు అమలు చేసి, ఈఎస్ఐ, పీఎఫ్ లాంటి సౌకర్యాలు కల్పించాలన్నారు. సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్నా ప్రభుత్వం కార్మికుల శ్రమను దోచుకుంటుందన్నారు. కార్మికుల సమస్యలు పట్టించుకోకుంటే ఆందోళనలు చేపడతామన్నారు. కార్యక్రమంలో హన్మంత్, సుదర్శన్, శ్రీనివాస్, క్రిష్ణ, శివ, మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

తారురోడ్డు లేక ప్రయాణికుల అవస్థలు

పెద్దలోడి(మునిపల్లి): పెద్దలోడి మీదుగా రాయికోడ్ మండలం హస్నాబాద్ గ్రామానికి వెళ్లే మట్టి రహదారిని పదేళ్ల క్రితం కంకర వేసి మెటల్‌రోడ్డుగా మార్చినప్పటికి తారు వేయకపోవడంతో గుంతలు ఏర్పడ్డాయి. దీంతో రాకపోకలు సాగించే వాహనదారులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇరు మండలాలకు చెందిన ప్రజలు తారురోడ్డు కోసం పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికి ప్రతిపాదనలు పంపించామని అధికారులు చెప్పడం తప్ప చేసేది ఏమి లేదని వాహనదారులు అంటున్నారు. సంబంధిత అధికారులు దృష్టి సారించి తారు రోడ్డు నిర్మాణానికి కృషి చేయాలని కోరుతున్నారు.

576వ రోజు కొనసాగిన దీక్ష

వేములఘాట్ (తొగుట): మల్లన్నసాగర్ ముంపు గ్రామం వేములఘాట్‌లో సోమవారం రాయల్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 576వ రోజు రిలే నిరాహార దీక్షను కొనసాగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వం తమ గ్రామాన్ని ముంపునకు గురిచేయడానికి ఎన్నో కుయుక్తులు పన్నుతోందన్నారు. తమ గ్రామాన్ని ముంపు నుంచి తప్పించేంత వరకు తమ పోరాటం ఆపమని తెలిపారు.

ముందుకు పడని అడుగులు

మార్కెట్‌యార్డుకు వీడని గ్రహణం



ఖాళీగా ఉన్న 14 ఎకరాల మార్కెట్‌యార్డు



మూసి ఉన్న కార్యాలయం

న్యూస్‌టుడే, పటాన్‌చెరు

ఆరుగాలం కష్టపడి సాగు చేస్తున్న వ్యవసాయదారులకు గిట్టుబాటు ధరలు కల్పించేందుకు ఏర్పాటు చేసిన మార్కెట్ కమిటీకి ఎటువంటి జవసత్వాలు వేళ్లూను కోలేదు. ఏడాది కావస్తున్నా అధికారుల కేటాయింపులు జరగలేదు. జిల్లాలో అత్యధిక ఆదాయం కలిగిన యార్డుగా పేరుంది. అభివృద్ధికి పెద్దఎత్తున నిధుల కేటాయింపులు జరుపుతామంటూ ఆర్భాటంగా ప్రకటనలు చేస్తున్నారు. కానీ నేటికీ పైసా విదల్చలేదు. ఎటువంటి లావాదేవీలు జరగకపోవడం గమనార్హం.

ఇదీ పరిస్థితి..

హైదరాబాద్ శివారు ప్రాంతంగా పేరొందిన పటాన్‌చెరు పారిశ్రామికంగా అభివృద్ధి చెందింది. వ్యవసాయ ఆధారిత రంగాలు ఎక్కువగా ఉన్నాయి. వీటికి సంబంధించిన ఆదాయం ఇతర ప్రాంతాలకు తరలి పోతోంది. ఇందుకు అనుగుణంగా ప్రత్యేకంగా మార్కెట్ యార్డు ఏర్పాటు చేయాలని అధికారులు సంకల్పించారు. మార్కెటింగ్‌శాఖ మంత్రి హరీశ్‌రావు ఆదేశాల మేరకు 2016 డిసెంబరు 24న నూతనంగా మార్కెట్ కమిటీ ఏర్పాటు చేశారు. వీరికి ప్రత్యేకంగా 14 ఎకరాల భూ కేటాయింపులు జరిపారు. దీనిలో పెద్దఎత్తున మార్కెటింగ్‌కు సంబంధించిన యూనిట్‌లు ఏర్పాటు చేయాలని సంకల్పించారు. మలక్‌పేట ఉల్లి మార్కెట్‌ను తరలించాలని ఉన్నతస్థాయి అధికారులు ఆదేశాలు జారీ చేశారు. ఇందుకు కావలసిన ఏర్పాట్లు చేయలేదు. పాతబస్తీలోని గొర్రెల మాంస విక్రయశాలను తరలించే ప్రతిపాదనలు చేశారు. దానికి సైతం ఎటువంటి అడుగులు పడలేదు. 70 దుకాణాలు నిర్మించాలని ప్రతిపాదించారు. ఇందుకు ఒక్క అడుగు కూడా ముందుకు పడనే లేదు. ఆదాయ మార్గాలు పెంచడానికి కావలసిన ఏర్పాట్లు చేయలేదు. ఇస్నాపూర్ రైతుబజార్‌కు చెందిన అద్దెల వసూలు రావాల్సి ఉంది. అందుకు ఎటువంటి చర్యలు చేపట్టలేదు. తహసీల్దార్‌కు లేఖ రాసి వదిలేశారని.. రుద్రారం గణేష్‌గడ్డ చెక్‌పోస్టును ఆధునికీకరించి నెలకు రూ.50వేలు ఆదాయం వచ్చేటట్టు చేద్దామనుకున్న ప్రతిపాదనలు బుట్టదాఖలు అయ్యాయి.

ఎందుకు ఇలా?

మొదటి మార్కెట్ కమిటీలో విభిన్న వర్గాలకు చెందిన సభ్యులు ఉన్నారు. ఇటీవల జరిగిన సమావేశం రాజకీయ దుమారం లేచింది. ముత్తంగి, వెలిమెల, జిన్నారం ప్రాంతాల్లో రూ.4.5 కోట్లతో గోదాంలు నిర్మించారు. పటాన్‌చెరు మార్కెట్ యార్డుకు దారి చూపుతున్నట్టుగా మూడు కమాన్‌లు నిర్మించారు. కోటి రూపాయలతో కార్యాలయ భవనం నిర్మిస్తున్నారు. 70 దుకాణాల సముదాయం, మధ్య భాగంలో రెండు పెద్దవి, రెండు చిన్న గిడ్డంగులు నిర్మించాలని ప్రతిపాదించారు. 80 అడుగుల వెడల్పున రహదారి నిర్మించి ఆనుకొని వేబ్రిడ్జీ నిర్మిస్తారు. 250 లారీలు రోజువారీగా రాకపోకలు సాగించే విధంగా నిర్మాణాలు చేపట్టాలని ప్రతి పాదించారు. ఇందుకు అనుగుణంగా ఏడాది క్రితం రూ.17కోట్లు కావాలంటూ పాలకమండలి ప్రభుత్వానికి ప్రతిపాదనల లేఖను పంపారు. నేటికీ ఆమోదముద్ర పడకపోవడం విశేషం. పటాన్‌చెరులో నడుస్తున్న కూరగాయల దుకాణాల సముదాయాన్ని మార్కెట్‌యార్డుకి మార్చాలని నిర్ణయించారు. దీనికి 20 దుకాణాలు నిర్మించే విధంగా చర్యలు తీసుకున్నారు. కోటిన్నర రూపాయలు కావాలని ఉన్నతస్థాయి అధికారులకు ప్రతిపాదనలు పంపారు. వాటికి సైతం మోక్షం కలగలేదు.



పూర్తయిన కమాన్ నిర్మాణం

సిబ్బంది కేటాయింపులు ఏవీ?

ఏడాదికి రెండున్నర కోట్లు ఆదాయం ఉన్న మార్కెట్‌యార్డుకు సిబ్బంది కేటాయింపులు జరపకపోవడం విమర్శలకు తావిస్తోంది. ఇప్పటికే ముగ్గురు ఇన్‌ఛార్జి కార్యదర్శులు మారారు. ఇప్పుడు జహీరాబాద్‌కు చెందిన దామోదర్ కార్యదర్శిగా వ్యవహరిస్తున్నారు. అభివృద్ధి పనుల విషయంలో బడ్జెట్ కేటాయింపులకు అనుగుణంగా ఖర్చులు చేయాల్సి ఉంటుంది. దానికి ఉన్నతస్థాయి అధికారులు ఆమోదం ఇవ్వలేదు. ఫలితంగా నిధులకు సంబంధించిన ఎటువంటి లావాదేవీలు జరగడం లేదు. ఆదాయానికి సంబంధించి వసూలుకు సిబ్బందిని ఇద్దరిని తాత్కాలిక ప్రాతిపదికన నియమించారు. వారికి జీతాల చెల్లింపులు జరపలేని పరిస్థితి ఉంది. ప్రస్తుతం కొనసాగుతున్న పాలకమండలి పదవీకాలం గత ఏడాది డిసెంబరు నెలతో ముగిసింది. మరో ఆరు నెలలు పొడిగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

ఉన్నంతలో అభివృద్ధి చేశాం

పుష్పానగేష్ యాదవ్, మార్కెట్ కమిటీ అధ్యక్షురాలు

ఏడాది కాలంలో కోటి రూపాయల విలువైన అభివృద్ధి పనులు చేశాం. చాలా వరకు ప్రారంభదశలోనే ఉంది. పనులు జరగాల్సి ఉంది. నిధులు కావాలని ఉన్నతస్థాయి అధికారులకు లేఖలు రాశాం. ఎటువంటి స్పందన రాలేదు.

సిబ్బంది కేటాయింపు జరపాల్సి ఉంది


దామోదర్, ఇన్‌ఛార్జి కార్యదర్శి మార్కెటింగ్‌శాఖ

ఏడాది కాలంగా సిబ్బందిని ఇవ్వలేదు. ఎటువంటి పనులు చేయలేక పోతున్నాం. పన్నులు వసూలు చేయాలంటే దానికి ప్రత్యేకమైన నిబంధనలు ఉన్నాయి. రసీదు పుస్తకాలు, ఆడిట్ తదితర లెక్కలు ఉన్నాయి. వాటిని చూసుకోవడానికి సిబ్బంది కావాల్సి ఉంది. స్థానికంగా పర్యవేక్షణ జరపడానికి శాశ్వత కార్యదర్శిని నియమించాల్సి ఉంది.

ఇంటర్‌లో గ్రేడింగ్ అమలుకు యోచన..!

ఈ విద్యాసంవత్సరం అమలుకు కసరత్తు

పెద్దశంకరంపేట, న్యూస్‌టుడే: ఇంటర్మీడియట్ విద్యా వ్యవస్థలో సంస్కరణకు రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఇంటర్‌లో మార్కుల విధానానికి స్వస్తి పలికి గ్రేడింగ్ విధానం అమలు చేయాలని నిర్ణయించారు. ఇప్పటికే ద్వితీయ సంవత్సరం విద్యార్థులు మొదటి సంవత్సరంలో మార్కుల పద్ధతిలో పరీక్షలు రాశారు. ఈ మేరకు తొలి ఏడాది చదువుతున్న వారికి ఈ సారి నుంచి ఈ గ్రేడింగ్ విధానం అమలు చేయాలని అధికారులు భావిస్తున్నారు. 2018 ఫిబ్రవరి 28 నుంచి నిర్వహించే ప్రథమ ఇంటర్ పరీక్ష నుంచే కొత్త విధానం అమల్లోకి రానుంది. ఈ సారి ప్రథమ సంవత్సరం పరీక్షలు రాస్తున్న విద్యార్థులు సాధించిన మార్కులను పరిగణనలోకి తీసుకుని ఏడు రకాల గ్రేడ్లు కేటాయించనున్నారు. ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు 2018-19 నుంచి ఈ కొత్త విధానం అమలుకు సన్నద్ధమయ్యారు.



పరీక్షలు రాస్తున్న విద్యార్థులు (పాతచిత్రం)

పాయింట్ల రూపంలో.. మెదక్ జిల్లాలో మొత్తం 60 జూనియర్ కళాశాలలు ఉన్నాయి. మొత్తం 16,580 మంది ప్రథమ, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు చదువుతున్నారు. ఈ సంవత్సరం నుంచే జీపీఏ విధానం ద్వారా విద్యార్థులకు మార్కులు తెలుసుకునే వీల్లేకుండా గ్రేడింగ్ విధానం అమలు చేయనున్నారు. ఏ1, ఏ2, బీ1, బీ2, సీ1, సీ2, డీ1 పాయింట్ల రూపంలో ఉత్తీర్ణత వెల్లడించనున్నారు. 91-100 మార్కులకు గ్రేడ్ ఏ1 (10), 81-90 మార్కులకు ఏ2 (9.0), 71-80 బీ1 (8.0), 61-70 మార్కులకు సీ1 (6.0), 41-50 మార్కులకు సీ2 (5.0 పాయింట్లు), 0-34 మార్కులు మధ్యన వస్తే అనుత్తీర్ణతగా ప్రకటించనున్నారు. ఇప్పటికే పదో తరగతిలో ఈ గ్రేడింగ్ విధానాన్ని ప్రవేశపెట్టారు. దీంతో పది విద్యార్థులపై మార్కుల ఒత్తిడి తగ్గింది. ఇదే పద్ధతిని ఇంటర్‌లో ప్రవేశానికి బోర్డు కసరత్తు చేపట్టింది.

ప్రయోజనాలు ఇలా.. పోటీతత్వంలో ఒక్కమార్కు తక్కువైనా విద్యార్థుల్లో నిరాశ కలుగుతుంది. గ్రేడింగ్ విధానం వల్ల ఇక ఈ సమస్య ఉండదు. మార్కుల్లో కొద్దిపాటి వ్యత్యాసం ఉన్నా అందరికీ ఒకే గ్రేడింగ్‌లోకి వస్తారు. కార్పొరేట్, ప్రైవేట్ కళాశాలల మధ్య పోటీ తగ్గుతుంది. తమది మొదటి ర్యాంకు అని చెప్పుకొనే అవకాశం ఉండదు. భవిష్యత్తులో విద్యార్థుల ప్రతిభకు మంచి అవకాశాలు లభిస్తాయి.

జీవో రావాల్సి ఉంది

– నర్సింలు డీఐఈఓ, మెదక్

గ్రేడింగ్ విధానం ఈ ఏడాది నుంచి అమలు జరిగే అవకాశం ఉంది. 90 శాతానికిపైగా గ్రేడింగ్ వచ్చే అవకాశం ఉంది. దీనికి సంబంధించిన జీవో మాత్రం బోర్డు నుంచి రావాల్సి ఉంది.

వసతికి చోటు... అవస్థలు తీరు

(మొదటిపేజీ తరువాయి) మహిళల సంఖ్య సైతం పెరుగుతోంది. వారికి ఉండేందుకు సరైన వసతి లేకపోవడంతో అవస్థలు పడుతున్నారు. వాటి సమస్యలు తీర్చడానికి సంగారెడ్డిలోని సంయుక్త పాలనాధికారి కార్యాలయం సమీపంలో గిరిజనుల బాలికల కళాశాల వసతిగృహం, వర్కింగ్ ఉమన్స్ వసతిగృహం భవన నిర్మాణానికి జిల్లా యంత్రాంగం స్థలం కేటాయించింది. భవన సముదాయ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం ఏకంగా రూ. 4.10 కోట్లు మంజూరుచేసింది. ప్రస్తుతం పనులు టెండర్ల దశలో ఉన్నాయి. టెండర్లు పూర్తికాగానే పనులు ప్రారంభించనున్నారు. పనులు పూర్తయితే కళాశాలల్లో చదువుతున్న గిరిజన బాలికలకు ప్రయోజనం చేకూరనుంది. సొంత భవనం కావటంతో సదుపాయాలు సైతం మెరుగుపడతాయి. వివిధ సంస్థల్లో ఉద్యోగాలు చేస్తున్న గిరిజన మహిళలకు కూడా ఇందులో వసతి కల్పించనున్నారు. రెండు వసతిగృహాలు ఒకేచోట ఉండటంతోపాటు రక్షణపరంగానూ ఏర్పాట్లు చేయనున్నారు.

విద్యార్థినుల సంఖ్య పెరిగే అవకాశం

కళాశాలస్థాయి వసతి గృహం ఏర్పాటైతే గిరిజన విద్యార్థినుల సంఖ్య పెరిగే వీలుంటుంది. ప్రభుత్వ భవనంలో వసతి గృహ సదుపాయం ఉంటే తగిన రక్షణ ఉంటుందన్న ఉద్దేశంతో తల్లిదండ్రులు కూడా తమ పిల్లలను ఇందులో చేర్పించేందుకు ముందుకు వస్తారు. దీనివల్ల గిరిజనులు విద్యాపరంగా రాణించేందుకు వీలుంటుంది. రిజర్వేషన్లు సైతం అనుకూలంగా ఉండటంతో ప్రతిభ చాటితే ఉద్యోగాలు కూడా సులభంగా సాధించే అవకాశాలు ఉంటాయి.

విద్యార్థినులు, ఉద్యోగినులకు ప్రయోజనం

–మాణెమ్మ, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి

జిల్లా కేంద్రంలో వసతి గృహ సముదాయం నిర్మాణ పనులు పూర్తయితే విద్యార్థినులతోపాటు ఉద్యోగినులకు సైతం ప్రయోజనం ఉంటుంది. మంజూరైన నిధులతో పనులు త్వరితగతిన పూర్తయ్యేలా చూస్తాం. పనుల్లో నాణ్యతకు ప్రాధాన్యం ఇస్తాం.

చిన్నారుల మోములో చిరునవ్వులు



రెవెన్యూ సంఘం నేతలతో ఎస్పీ చంద్రశేఖర్‌రెడ్డి

(మొదటిపేజీ తరువాయి) ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు వై. శివప్రసాద్, కార్యదర్శి బొమ్మ రాములు, అసోసియేట్ అధ్యక్షులు షఫీయుద్దీన్, నాయకులు దశరథ్, ఉమర్‌పాషా, వరప్రసాద్, వీరేషం, గుండేరావు, బాల్‌రాజు, తదితరులు పాల్గొన్నారు.

ఎస్పీ కార్యాలయంలో సంబరాలు

సంగారెడ్డి అర్బన్: జిల్లా ఎస్పీ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో పని చేస్తున్న డీఎస్పీలు, సీఐలు, ఎస్సైల రాకతో సందడిగా మారింది. పోలీసు అధికారులతో కార్యాలయం కిటకిటలాడింది. డీఎస్పీలు, సీఐలు, కానిస్టేబుళ్లు, పోలీసు అధికారుల సంఘం, ఎస్పీ కార్యాలయం, ఐటీ కోర్‌టీం, డీసీఆర్‌బీ, తదితర ఉద్యోగుల ఆధ్వర్యంలో వేర్వేరుగా కేక్ కోశారు. ఎస్పీ చంద్రశేఖర్‌రెడ్డి, జిల్లా అదనపు ఎస్పీ మహేందర్, డీఎస్పీ శ్రీనివాస్ కుమార్, ఏఆర్ డీఎస్పీ సంజీవ్, తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగమస్తు..!

(మొదటిపేజీ తరువాయి) అవసరమైన శిక్షణను అందిస్తారు. వీరు రూపొందించిన కార్యక్రమాలతోపాటు ఎక్కువ మంది ఫలానా అంశంలో శిక్షణ కావాలని కోరితే నిపుణులను రప్పించి వాటిని ఇస్తామని స్పష్టం చేస్తున్నారు. ఇప్పటి వరకు మూడు నెలలకు ఒకసారి ఉద్యోగమేళాలు నిర్వహిస్తున్నారు. నెలకోమారు వీటిని ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలిస్తున్నారు. ప్రతి మూడు మండలాలకు ఒక జాబ్ రిసోర్స్ పర్సన్లు ఉన్నారు. వీరి ద్వారానూ నిరుద్యోగ యువతీయువకుల్లో అవగాహన పెంచేలా చర్యలు తీసుకోనున్నారు.

మమ్మల్ని ఎప్పుడైనా సంప్రదించొచ్చు

–వెంకటేశ్వర్లు, జిల్లా అధికారి, గ్రామీణాభివృద్ధి సంస్థ



మా శాఖ తరఫున నిరుడు 2500 మందికి ఉద్యోగాలు చూపించాం. ఈసారి అయిదు వేల ఉద్యోగాలు అందించాలనే లక్ష్యంతో పనిచేయనున్నాం. నిరుద్యోగ యువతలో నైపుణ్యాలను పెంచడంతోపాటు పరిశ్రమలతో అనుసంధానమై వారికి ఉపాధి కల్పించేలా చర్యలు తీసుకుంటున్నాం. ప్రజాప్రతినిధులూ తమ పరిధిలో ఉన్న నిరుద్యోగ యువతకు ఈ సమాచారాన్ని ఇవ్వాలనే ఉద్దేశంతో వారికీ సందేశాలు పంపించాం. నైపుణ్యాలు పెంచుకొని ఉద్యోగాలు పొంది ఆర్థికంగానూ నిలదొక్కుకుంటున్న వారి వివరాలతో కరపత్రాలూ ముద్రిస్తున్నాం. ఇలా నిరుద్యోగ యువతలో స్ఫూర్తి నింపి వారిని ప్రయోజకులుగా మారేలా చొరవ తీసుకుంటున్నాం. శిక్షణతోపాటు ఉద్యోగాలు కావాలనుకునే వారు 08455-27234, 80085 55628, 9492561363 నంబర్లలో మమ్మల్ని ఎప్పుడైనా సంప్రదించగలరు.

ఎందుకు.. ధరల్లో హెచ్చుతగ్గులు?

★ ఆరా తీస్తున్న ప్రభుత్వం ★ ప్రతి వారం సాగు వివరాలతో నివేదిక

న్యూస్‌టుడే, సంగారెడ్డి టౌన్



మారేపల్లిలో చేనును పరిశీలిస్తున్న ఉద్యాన అధికారిణి సమత

ఆరుగాలం శ్రమించే రైతన్నకు అన్నీ కష్టాలే. విత్తన దశ నుంచి ఉత్పత్తులను మార్కెట్‌కు తరలించే వరకు ఇదే పరిస్థితి. పండించిన పంటకు గిట్టుబాటు ధర దక్కుతుందో లేదో తెలియదు. ధర అనుకూలంగా లేకపోతే పెట్టుబడి కోసం చేసిన అప్పులు తీర్చలేని పరిస్థితి కారణంగా తప్పని ఆందోళన. అయితే ఎక్కువ మంది రైతుల పంట చేతికొచ్చిన సమయంలో ఒక్కసారిగా ధర పడిపోవటం, దిగుబడులు తక్కువగా ఉన్నప్పుడు ధరలు అమాంతం పెరగటం సాధారణమైంది. దీని వల్ల శ్రమకు తగిన ఫలితం దక్కక అన్నదాతలు, ధరలు అమాంతం పెరిగన సందర్భాల్లో వినియోగదారులు సైతం నష్టపోవాల్సి వస్తోంది. ఇలాంటి పరిస్థితి ఎందుకు తలెత్తుతోందనే అంశంపై ప్రభుత్వం ఆరా తీస్తోంది. దీనిపై 'న్యూస్‌టుడే' కథనం.

సాగు విస్తీర్ణం పెంచేందుకు..

జిల్లాలో ఎక్కువగా గుమ్మడిదల, కొండాపూర్, కంది, సదాశివపేట, సంగారెడ్డి, జహీరాబాద్ తదితర మండలాల్లో కూరగాయల సాగు ఎక్కువగా ఉంది. వారికున్న భూమిలో కొంతభాగాన్ని రైతులు కూరగాయల సాగు చేయటం సంప్రదాయంగా కొనసాగిస్తున్నారు. ఆయా మండలాల నుంచి జిల్లాలో జరిగే వారాంతపు సంతలు, హైదరాబాద్‌లోని వివిధ మార్కెట్లకు సైతం కూరగాయలు తరలించి రైతులు ఆదాయాన్ని పెంపొందించుకుంటున్నారు. అవసరాలకు సరిపడా కూరగాయల ఉత్పత్తులు జిల్లాలో ఇప్పటికే ఉన్నాయి. సాగు విస్తీర్ణం పెంచేందుకు పంట కాలనీలు కూడా ఏర్పాటు చేయాలని భావిస్తోంది. ఇదే సమయంలో రైతులకు గిట్టుబాటు ధర విషయంపై దృష్టి సారిస్తోంది.

కమిషనర్ కార్యాలయానికి సమాచారం

ఉల్లి, ఆలు, టమాటా విషయంలో ధరల్లో ఎక్కువగా హెచ్చుతగ్గులు ఉంటున్నాయి. నెల రోజుల్లోనే ఎంతో తేడా ఉంటోంది. ధర బాగా ఉందన్న ఉద్దేశంతో ఆ పంటలు సాగుచేసే రైతులు దిగుబడులు చేతికందగానే ధర లేక అప్పులపాలవుతున్న పరిస్థితులు ఉన్నాయి. ఈ నేపథ్యంలో జిల్లాలో ఆయా పంటల సాగుకు సంబంధించి ప్రతివారం నివేదికలు పంపాలని ఉద్యాన అధికారులకు ఉద్యాన కమిషనర్ కార్యాలయం నుంచి ఆదేశాలు అందాయి. ప్రతి వారం ఈ మూడు పంటల సమాచారాన్ని జిల్లా నుంచి కమిషనర్ కార్యాలయానికి పంపుతున్నారు. నివేదిక ఆధారంగా పంట ఉత్పత్తులు, ధరలు ఎలా ఉండబోతున్నాయన్న అంచనాకు మార్గం సుగమం అవుతుంది. ఇందుకు అనుగుణంగా అటు రైతులు ఇటు వినియోగదారులకు అనుకూలంగా ప్రభుత్వం నిర్ణయాలు తీసుకునేందుకు వీలుంటుంది.

అవగాహన కల్పిస్తే సత్ఫలితాలు

ఏ పంట ఏ సమయంలో సాగుచేస్తే గిట్టుబాటు ధర దక్కే అవకాశం ఉంటుందన్న అంశంపై రైతులకు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పిస్తే సత్ఫలితాలు వచ్చే అవకాశం ఉంది. అందరూ ఒకే పంటను ఒకేసారి సాగు చేస్తుండటంతో ధర ఒక్కసారిగా పడిపోతుందన్న విషయాన్ని రైతులు గుర్తించకపోవటంతో ఇబ్బందులు తలెత్తుతున్నాయి. తమకు ఉన్న భూమిలో వివిధ రకాల కూరగాయల పంటలు సాగు చేసినా కొంతవరకు ప్రయోజనం చేకూరే అవకాశం ఉంటుంది.

నివేదికలు పంపుతున్న విషయం వాస్తవమే..

– సోమేశ్వర్‌రావు, ఉద్యాన, పట్టుపరిశ్రమ శాఖ జిల్లా అధికారి

జిల్లాలో ఆలుగడ్డ, టమాటా, ఉల్లి సాగుకు సంబంధించిన నివేదికను ప్రతివారం రాష్ట్ర కమిషనర్ కార్యాలయానికి పంపుతున్న మాట వాస్తవమే. మెరుగైన ఉత్పత్తులపై రైతులకు సలహాలు, సూచనలు అందజేస్తున్నాం. అందరూ ఒకే రకమైన పంటను సాగు చేస్తుండటంతో ధరల్లో హెచ్చుతగ్గులు వస్తున్నాయి. దీనిపై క్షేత్రస్థాయిలో అవగాహన పెంపొందిస్తున్నాం.

ఐదు సంవత్సరాల్లో సగటు విస్తీర్ణం ఇలా..

పంట	ఖరీఫ్	రబీ/వేసవి
ఉల్లి	821	3,064
ఆలుగడ్డ	496	8,001
టమాటా	2,894	2,996

'నయా' జోష్

(మొదటిపేజీ తరువాయి) నృత్యాలు చేశారు. కేకులు కోసి సంబరాలు చేసుకున్నారు. మరోవైపు మద్యం ఏరులై పారింది. సంబంధిత దుకాణాలు, బార్లు అర్ధ రాత్రి వరకు తెరిచి ఉండటంతో యువకులు తెగ తాగేశారు. అబ్కారీ శాఖకు గతంలో ఎన్నడూ లేనివిధంగా ఆదాయం సమకూరింది. జిల్లాలో 85 మద్యం దుకాణాలు, 16 బార్లు ఉన్నాయి. వాటి ద్వారా జిల్లాకు ఈనెల 30, 31 రెండు రోజుల్లోనే రోజుకు రెండున్నర కోట్ల లెక్కన రూ. 5 కోట్ల వ్యాపారం సాగింది. 2016 డిసెంబర్‌లో జిల్లాకు రూ. 45.46 కోట్ల ఆదాయం వచ్చింది. అయితే 2017 డిసెంబర్ మాసంలో రూ. 62.43 కోట్ల రాబడి సమకూరడం గమనార్హం. అంటే రూ. 16.97 కోట్ల అదనపు ఆదాయం వచ్చింది. 2016 డిసెంబర్‌లో విస్కీ 91,791 పెట్టెలు, బీరు 78,296 పెట్టెలు విక్రయించారు. అవి 2017 డిసెంబరు వచ్చేసరికి విస్కీ 1,18,517 పెట్టెలు, బీరు 1,19,275 పెట్టెలు విక్రయించడం గమనార్హం. అంటే బీరు విక్రయాలు 52 శాతం, విస్కీ అమ్మకాలు 29 శాతం పెరిగాయని, మొత్తానికి 37 శాతం ఆదాయం పెరిగిందని అబ్కారీ శాఖ జిల్లా అధికారి చంద్రయ్య వివరించారు.

తాగిన మైకంలో బలవన్మరణం

రావురూకుల(సిద్దిపేట టౌన్): తాగిన మైకంలో వ్యక్తి బలవన్మరణానికి పాల్పడ్డ సంఘటన మండలంలోని రావురూకులలో చోటుచేసుకుంది. సిద్దిపేట రూరల్ ఎస్సై శ్రీనివాస్‌రెడ్డి తెలిపిన వివరాలు.. మండలంలోని రావురూకుల గ్రామానికి చెందిన కనకరాజు(35) కూలి పని చేస్తూ జీవనం సాగిస్తున్నారు. కొంతకాలంగా మద్యానికి బానిసైన అతను తరచూ భార్యతో గొడవపడేవాడు. ఈ క్రమంలో అతనిపై గతంలో పలు కేసులు నమోదయ్యాయి. ఆ కేసుల నుంచి ఎలా బయటపడాలని తరచూ ఆలోచించేవాడు. మనస్తాపానికి గురైన అతను తాగిన మైకంలో ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఆదివారం రాత్రి చీరతో ఫ్యాన్‌కు ఉరి వేసుకొని మృతిచెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలికి చేరుకొని పరిశీలించారు. సిద్దిపేట జిల్లా ఆసుపత్రిలో మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించారు. బాధిత కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు సోమవారం కేసు నమోదు చేసినట్లు ఎస్సై వివరించారు.

నీటిపారుదల శాఖ వర్క్ ఇన్స్‌పెక్టర్..

మెదక్ కలెక్టరేట్, న్యూస్‌టుడే: నీటిపారుదల శాఖ ఉద్యోగుల సంఘం జిల్లా కార్యదర్శి, స్థానిక నీటి పారుదల శాఖ సబ్ డివిజన్ కార్యాలయంలో వర్క్ ఇన్స్‌పెక్టర్‌గా పనిచేస్తున్న శంకర్ (56) సోమవారం గుండెపోటుతో మృతిచెందారు. పాపన్నపేట మండలం అర్కెల గ్రామానికి చెందిన అతను ఇటీవల నీటి పారుదల శాఖ ఉద్యోగుల సంఘానికి జిల్లా కార్యదర్శిగా నియమితులయ్యారు. మృతుడికి భార్య భారతి, ఇద్దరు కూతుళ్లు, కొడుకు ఉన్నారు. శంకర్ మృతి పట్ల టీఎన్జీవో జిల్లా కార్యదర్శి దొంతి నరేందర్, నీటిపారుదల శాఖ డీఈ శివ నాగరాజు, జేఈలు చాందీరాం, కుషాల్, నీటిపారుదల శాఖ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు దుర్గయ్య, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు సిద్దిరాములు సంతాపం తెలిపారు.

మంజీర నదీ పాయలో పడి వివాహిత మృతి



నీటిలో తేలుతున్న యశోద మృతదేహం

హవేలి ఘనపూర్, న్యూస్‌టుడే: ప్రమాదవశాత్తు ఏటిలో పడి వివాహిత మృతి చెందిన ఘటన మండల పరిధి సర్దన గ్రామంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు.. గ్రామానికి చెందిన పిల్లి యశోద (28) ఆదివారం ఉదయం బట్టలు ఉతికేందుకు గ్రామ శివారులో ఉన్న మంజీర నదీ పాయకు వెళ్లింది. రాత్రి అయిన ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు చుట్టుపక్కల వెతికినా ప్రయోజనం కనిపించలేదు. సోమవారం ఉదయం యశోద మృతదేహం నీటిపై తేలగా కాలుజారి నీటిలో పడి మృతి చెంది ఉంటుందని భావిస్తున్నారు. హవేలి ఘనపూర్ ఎస్సై శ్రీకాంత్ ఘటన స్థలాన్ని పరిశీలించి మృతదేహానికి పంచనామా నిర్వహించి అనంతరం మెదక్ ప్రాంతీయ ఆసుపత్రికి తరలించారు. యశోద తండ్రి నారాయణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై శ్రీకాంత్ తెలిపారు. మృతురాలికి ఇద్దరు పిల్లలు ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఉపాధ్యాయుడు..



మృతుడు యాదగిరి

సిద్దిపేట టౌన్: ద్విచక్ర వాహనం రహదారి విభాగినిని ఢీకొన్న ఘటనలో ప్రైవేటు పాఠశాల ఉపాధ్యాయుడు మృతిచెందాడు. సిద్దిపేట రూరల్ ఎస్సై శ్రీనివాస్‌రెడ్డి తెలిపిన వివరాలు. . కొమురవెల్లి మండలం మర్రిముస్త్యాలకు చెందిన చదరపల్లి యాదగిరి(27) సిద్దిపేటలోని ఓ ప్రైవేటు పాఠశాలలో ఉపాధ్యాయుడిగా చేస్తున్నారు. ఆదివారం పని నిమిత్తం సిద్దిపేట వచ్చారు. రాత్రి స్వగ్రామానికి ద్విచక్ర వాహనంపై బయల్దేరారు. ఈ క్రమంలో పొన్నాల వద్ద రాజీవ్ రహదారిపై డివైడర్‌ను ఢీకొన్నారు. తీవ్రగాయాలైన అతన్ని స్థానికులు సిద్దిపేట జిల్లా ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో మృతిచెందారు. అతని తండ్రి మల్లయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై వివరించారు.

రాతినేలలో.. రతనాల సాగు

సేంద్రియం, సాంకేతిక పద్ధతులే విజయ రహస్యం ● అద్భుత దిగుబడితో దూసుకెళ్తున్న యువరైతు

న్యూస్‌టుడే, న్యాల్‌కల్

పట్టుదల, ఆసక్తి ఉంటే చాలు.. ఎలాంటి భూమిలోనైనా అద్భుత ఫలితాలు సాధించవచ్చని నిరూపిస్తున్నాడు ఓ యువ రైతు. చదివింది బీఎస్సీ అయినా ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగం కోసం వెంపర్లాడకుండా నేలతల్లిని నమ్ముకున్నారు. ఆ నమ్మకమే అతన్ని లాభాల సాగులో నడిపిస్తోంది. 'వ్యవసాయం దండగ కాదు.. పండగ' అనే నానుడిని నిజం చేస్తూ సేద్యానికి ఎంతమాత్రం అనుకూలంగా లేని భూమిలో నూతన ఒరవడి, సేంద్రియ పద్ధతులతో అధిగ దిగుబడులు సాధిస్తున్నారు. మండలంలోని మామిడ్గి గ్రామానికి చెందిన యువ రైతు శరణయ్యస్వామి మూడేళ్ల సాగు ఫలితాలపై 'న్యూస్‌టుడే' కథనం..

పెట్టుబడి సాధించలేని స్థితి నుంచి..

పెద్దల నుంచి సంక్రమించిన మూడున్నర ఎకరాల్లో శరణయ్య కుటుంబ సభ్యులు వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తుండేవారు. ఆయనకు చిన్ననాటి నుంచే వ్యవసాయం అంటే అమితాసక్తి. అయితే వారికున్న భూమి ఇసుక, సుద్దమట్టి, రాతి నేల కావడంతో ఈ ప్రాంతంలో ఏటా ఒక పంట తీయడమే గగనంగా మారింది. దీంతో అతని



టమాట సాగు, రైతు శరణయ్యస్వామి



కుటుంబ సభ్యులు పెట్టిన పెట్టుబడి సాధించలేని దుస్థితి తలెత్తింది. ఈ క్రమంలో శరణయ్య స్వగ్రామంలో 10వ తరగతి వరకు, జహీరాబాద్‌లో ఇంటర్, డిగ్రీ(బీఎస్సీ) పూర్తి చేశాడు. చదువు పూర్తవగానే ఉద్యోగం కోసం తిరగకుండా ఇష్టమైన వ్యవసాయాన్ని నమ్ముకున్నారు.

పంట సాగు.. లాభాలు బాగు

రాతి నేలలో ఎలాగైనా మంచి దిగుబడులు సాధించాలనే ఆసక్తితో శరణయ్యస్వామి వ్యవసాయ, ఉద్యానవన శాఖాధికారుల సలహాలను తీసుకొని అనుసరించేవారు. సేంద్రియం, సాంకేతిక విధానాలతో సాగుచేస్తే మంచి ఫలితాలను పొందవచ్చని గ్రహించిన రైతు, బోరుబావి ద్వారా బిందు సేద్యం పరికరాలను ఏర్పాటు చేశారు. 1.20 ఎకరాల విస్తీర్ణంలో మల్చింగ్ సాగు పద్ధతుల్లో కర్ణాటకలోని గాట్ బోరాళ్ నుంచి యూఎస్-440 రకం టమాట విత్తనాలు తీసుకొచ్చి సాగు చేశారు. అలాగే గాట్ బోరాళ్‌తోపాటు మహారాష్ట్రలోని జల్‌గావ్ గ్రామాలకు వెళ్లి టమాట సాగుచేసిన రైతులను కలిసి సాగు విధానాలను తెలుసుకున్నారు. సేంద్రియ ఎరువులతోపాటు పంట క్రిమికీటకాల బారిన పడకుండా బిందు పరికరాల ద్వారా నేరుగా మందును మొక్కల మొదట్లో పడేలా ఏర్పాటు చేశారు. సాధారణంగా ఎకరం టమాట సాగులో 20 నుంచి 25 టన్నుల దిగుబడి సాధించవచ్చు. కానీ శరణయ్య తన పొలంలో ఎకరానికి 35 నుంచి 40 టన్నుల మేర పంట పండించారు. దీంతో ఇప్పటికే పెట్టుబడులు పోను రూ.1.50 లక్షల మేర లాభం వచ్చినట్లు ఆయన తెలిపారు.



మార్కెట్ తరలించేందుకు సిద్ధంగా ..

అద్వితీయం అల్లం సాగు..

అధిక దిగుబడులు సాధించాలనే లక్ష్యంతో రైతు ఎక్కువగా అంతర పంటలపై దృష్టిసారించారు. రెండెకరాల్లో సాగు చేసిన అల్లం పంటలో అంతరం పంటగా వివిధ రకాల కూరగాయలు సాగుచేస్తున్నారు. సేంద్రియ ఎరువులు, బిందు సేద్యంతో అల్లం సాగు చేయడంతో పంట ఆశాజనకంగా ఉంది. ఎకరాకు అల్లం పంట 55 నుంచి 60 క్వింటాలు సాధించవచ్చని, కానీ తన పొలంలో ప్రస్తుతం 90 నుంచి 100 క్వింటాళ్ల చొప్పున దిగుబడి వచ్చే అవకాశం ఉందని ఆయన ఆనందంగా చెబుతున్నారు.



సాగు చేసిన అల్లం పంట

కార్మికుల పిల్లలు... జ్ఞానంలో దిట్టలు

ఐడీఏ బొల్లారం విద్యార్థుల ప్రతిభ ● జాతీయ, రాష్ట్ర స్థాయిలో రాణిస్తున్న విద్యార్థులు



రాష్ట్రస్థాయి చెకిముకి పోటీల్లో విజేతలు...

న్యూస్‌టుడే, జిన్నారం

ఒక పాఠశాలకు ఒక పతకం వస్తేనే ఎంతో గొప్పగా భావిస్తారు. అటువంటిది పతకాల పంట పండితే ఎలా ఉంటుంది. రాష్ట్ర జాతీయ స్థాయిలో రాణిస్తున్న కార్మిక కుటుంబాల పిల్లల ప్రతిభ జిన్నారం మండలం ఐడీఏ బొల్లారంలో సర్వసాధారణమై పోయింది. రంగులు వేసే పోటీల్లో జాతీయ స్థాయిలో బంగారు పతకాల పంటను పండించారు. అలాగే జన విజ్ఞాన వేదిక నిర్వహించిన చెకుముకి పోటీల్లో, కేంద్ర జల సంస్థ నిర్వహించిన క్విజ్ పోటీల్లో రాష్ట్రస్థాయికి ఎంపిక కావటం ఇక్కడ ప్రత్యేకం. త్వరలో మరిన్ని జాతీయ పోటీలకు ఎంపికయ్యేందుకు సిద్ధం అవుతున్న నేపథ్యంలో న్యూస్‌టుడే అందిస్తున్న కథనం...

● **రంగులు వేశారు... పతకాలు సాధించారు..** రెయిన్ బో ఆర్ట్స్ కేంద్రం గుజరాత్ రాష్ట్రం నిర్వహించిన జాతీయ స్థాయి పోటీల్లో పలు పతకాలు సాధించారు. ఇచ్చిన బొమ్మకు రంగులు వేసే పోటీల్లో ఐడీఏ బొల్లారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు సత్తా చాటారు. 6వ తరగతికి చెందిన కార్తీక్, 7వ తరగతి చదువుతున్న గుంజా కుమారి, 8వ తరగతి విద్యార్థిని పరమేశ్వరీలు బంగారు పతకాలు సాధించారు. 8వ తరగతికి చెందిన పల్లవి, 10వ తరగతికి చెందిన నాగరాణి వెండి పతకాలు పొందారు. మరో 50 మంది విద్యార్థులు ప్రశంసా పత్రాలను అందుకోవటం విశేషం. గుజరాత్ రాష్ట్రంలోని భావనగర్‌కు చెందిన రెయిన్ బో ఆర్ట్స్ కేంద్రం ప్రతి ఏటా ఇటువంటి పోటీలు నిర్వహిస్తారు. 6, 7, 8 తరగతులకు చెందిన వారు ఒక బృందంగా, 9, 10 తరగతులకు చెందిన వారు మరో బృందంగా పోటీల్లో పాల్గొంటారు. బొమ్మ స్వభావాన్ని బట్టి రంగును ఎంపిక చేసి వేయాలి. ఉత్తమ ప్రతిభ చూపిన వారికి జాతీయ స్థాయిలో బంగారు వెండి పతకాలు అందిస్తారు. ఇటువంటి వాటిలో ఐడీఏ బొల్లారం విద్యార్థులు ఐదుగురికి ఏకంగా పతకాలు రాగా, మరో 50



క్విజ్ పోటీల్లో ప్రతిభ...

టర్నింగ్ పాయింట్



రంగులు వేసే పోటీలో రాణించిన ఐడీఏ బొల్లారం విద్యార్థులు

మందికి ప్రశంసా పత్రాలు ఇవ్వటంతో స్థానికంగా ప్రశంసల జల్లు కురుస్తోంది. మొదటి సారి ఈ పోటీలకు 57 మంది పోటీ పడగా అందరూ ప్రతిభ చాటారు.

● **రాష్ట్ర స్థాయి క్విజ్ పోటీకి...** కేంద్ర ప్రభుత్వ జల సంస్థ నిర్వహించిన క్విజ్ పోటీల్లో పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక కావటం విశేషం. పాఠశాలకు చెందిన ఉదయ్‌కిరణ్, నరేశ్‌లు ప్రత్యేక ప్రతిభ చాటారు. జనవరి 2న హైదరాబాద్ లోని సీడబ్లూసీ కార్యాలయంలో నిర్వహించే పోటీలకు వీరు హాజరు కావటానికి సిద్ధం అయ్యారు. ఇక్కడ విజయం సాధిస్తే ఫిబ్రవరి 5న దిల్లీలోని ప్రధాన కార్యాలయంలో జరిగే తుది పోటీలకు ఎంపికయి జాతీయ స్థాయిలో అవార్డులను పొందనున్నారు. ఈ విషయంలో పాఠశాలకు చెందిన అడ్డాడ శ్రీనివాస్‌రావు గైడ్ ఉపాధ్యాయుడుగా చేయూతను అందించారు. ప్రస్తుతం రాష్ట్ర స్థాయిలో పోటీ పడటానికి ఏఏ ప్రశ్నలు ఉంటాయి, ఇతర విద్యార్థులను ఎలా ఎదుర్కోవాలనే విషయంలో తర్ఫీదు పొందుతున్నారు. విద్యార్థులు జాతీయ స్థాయిలో కూడా రాణిస్తారనే ధీమాను వ్యక్తం చేస్తున్నారు.

● **చెకుముకి పోటీల్లో...** జన విజ్ఞాన వేదిక సంగారెడ్డిలో నిర్వహించిన జిల్లా స్థాయి పోటీల్లో ప్రతిభ చూపి రాష్ట్రస్థాయి ఎంపికైన జడ్పీ పాఠశాల విద్యార్థులు అందరి మన్ననలు పొందారు. అయితే రాష్ట్రస్థాయి పోటీలు ఖమ్మం జిల్లా కొత్తగూడెంలో నిర్వహించగా అక్కడ నాలుగోస్థానంలో నిలిచారు. రెండేళ్ల కిందట ఐడీఏ బొల్లారం విద్యార్థులు రాష్ట్రస్థాయి చెకుముకి పోటీల్లో మొదటి స్థానంలో నిలిచి సత్తా చాటారు. ఈసారి మాత్రం నాలుగో స్థానానికి పరిమితం అయ్యారు. అయినా వచ్చే ఏడాది తప్పక విజయం సాధిస్తామని అంటున్నారు. ఆంగ్ల మాధ్యమ విభాగంలో 10వ తరగతికి చెందిన బాలాజీసాయి, 9వ తరగతికి చెందిన దుర్గాప్రసాద్, 8వ తరగతికి చెందిన సంతోష్‌లు రాష్ట్రస్థాయికి వెళ్లడంపై స్థానిక విద్యార్థులకు స్ఫూర్తిదాయకమైంది. వీరికి జీవశాస్త్ర ఉపాధ్యాయుడు నర్సింలు గైడ్‌గా వ్యవహరించారు.



ప్రత్యేక బహుమతులు అందుకున్న విద్యార్థులు

● **అందరూ కార్మికుల పిల్లలే...** ఐడీఏ బొల్లారం పారిశ్రామిక ప్రాంతం. పరిశ్రమల మూలంగా దేశంలోని అన్ని రాష్ట్రాలకు చెందిన వారు ఉంటారు. ఒడిశా, బిహార్, ఉత్తరప్రదేశ్, అస్సాం, మహారాష్ట్ర, కర్ణాటక, పశ్చిమబంగ తదితర రాష్ట్రాలకు చెందిక కార్మికుల పిల్లలే ఇక్కడ చదువుతారు. ఆంగ్ల, తెలుగు మాధ్యమాల్లో రాణిస్తారు. చాలావరకు రెక్కాడితే కాని డొక్కాడని పిల్లలే. మాతృభాషతో పాటు తెలుగు బాగా మాట్లాడటమే కాక బాల కవులుగా, చేతిరాతలో దిట్టలుగా రాణిస్తున్నారు. ఈ పాఠశాల విద్యార్థులు ప్రపంచ తెలుగు మహాసభలకు హాజరయ్యే అవకాశం లభించింది.

అందరినీ ప్రోత్సహిస్తాం

- మాణిక్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయుడు



చదువుతో పాటు ఇతర రంగాల్లో రాణించటానికి పూర్తిస్థాయిలో ప్రోత్సహిస్తున్నాం. ఇందుకు ఉపాధ్యాయులు ఎవరికి వారు సమష్టిగా విద్యార్థులకు సహకారం అందిస్తున్నారు. పాఠశాలకు వారానికో సారి అవార్డును తీసుకురావటం ఆనందంగా ఉంటుంది.

మా మంచి మాస్టారు!!

● విద్యలో మూస ధోరణులకు చరమగీతం ● సమాజ ప్రగతికి కృషి



అప్పటి రాష్ట్రపతి నుంచి అవార్డు అందుకుంటూ..


వృత్తి-ప్రవృత్తి

న్యూస్‌టుడే, మనూరు

ప్రస్తుత రోజుల్లో సొంత లాభర్జన కోసం పనిచేసే వారే ఎక్కువమంది. అయితే ఈ మాస్టారు మాత్రం దీనికి పూర్తి విరుద్ధం. విద్యాబుద్ధులు నేర్పడం మొదలుపెట్టిన నాటినుంచే సమాజం ప్రగతి సాధించాలంటే సాంఘిక దురాచారాలను రూపుమాపాలని నిశ్చయించుకున్నారు. అందుకు తోలుబొమ్మలాటను సాధనంగా ఎంచుకున్నారు. తనవంతుగా దురాచారాలపై పోరు కొనసాగిస్తున్నారు. అందరి చేత మా మంచి మాస్టారు అని పిలిపించుకొని ఆప్యాయతకు. అనురాగానికి నిదర్శనంగా నిలుస్తున్నారు.

తోలుబొమ్మలాటలతో అవగాహన..

మనూరుకు చెందిన రాఘవచారి జోషి 1965లో ఉపాధ్యాయ వృత్తి చేపట్టారు. విద్యార్థులకు పాఠాలు అర్థం కావాలంటే మూస పద్ధతిలో కాకుండా వినూత్న మార్గాలు ఎంచుకున్నారు. మూఢనమ్మకాలను అరికట్టడానికి వివిధ తొలుబొమ్మల నాటకాలు రూపొందించారు. 1974లో జరిగిన జిల్లా స్థాయి క్రీడా పోటీల్లో 'సామ్రాట్ పృథ్వీరాజ్' నాటకాన్ని ప్రదర్శించగా ఉత్తమ దర్శకుడిగా ఎంపికై అప్పటి రెవెన్యూ శాఖ మంత్రి పి.నర్సారెడ్డి చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. 1985లో ఎన్‌సీఆర్‌టీ న్యూదిల్లీలో తొలు బొమ్మలాట, గేయాలు రాసి ఆలపించడంలో ఆయన శిక్షణ పొందారు. దీన్ని ఆసరా చేసుకుని గ్రామీణ ప్రాంతాల్లో ఎన్నో ప్రదర్శనలు ఇచ్చారు.



నిరక్షరాస్యుల కోసం తయారుచేసిన పరికరాన్ని చూసిస్తూ..

అవార్డులు దాసోహం

పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచడానికి తనదైన రీతిలో కృషి చేసి, ఆకట్టుకునేలా విద్యాబోధన చేసినందుకు 1984లో రాష్ట్రస్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికై అప్పటి గవర్నర్ శంకర్‌దయాళ్‌శర్మ చేతుల మీదుగా పురస్కారాన్ని అందుకున్నారు. మారుమూల ప్రాంతాల్లో విద్య ప్రాధాన్యాన్ని వివరించడం, అంటరానితనం నిర్మూలనకు ఆయన చేసిన విశేష కృషి వల్ల ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికయ్యారు. విద్యాబోధన ద్వారా దళిత, గిరిజనులను చైతన్యవంతులను చేసినందుకు 1990లో అప్పటి ఉప రాష్ట్రపతి శంకర్‌దయాళ్‌శర్మ చేతుల మీదుగా జాతీయ ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డును అందుకున్నారు. 1992లో 'గీతభారతి' పుస్తకాన్ని రచించడంతో మరోమారు అప్పటి రాష్ట్రపతి శంకర్ దయాళ్‌శర్మ చేతుల మీదుగా జాతీయ ఉత్తమ ఉపాధ్యాయుడి పురస్కారం కైవసం చేసుకున్నారు.





'మంజీర అక్షర ప్రభ'లో మాట్లాడుతున్న జోషి

చైతన్యమే ధ్యేయంగా..

1995 నుంచి 2005 వరకు మండల లిటరసీ ఆర్గనైజర్‌గా పనిచేసి మారుమూల ప్రాంతాలలో అక్షరాస్యత శాతం పెరగడానికి దోహదం చేశారు. ప్రస్తుతం రాజకీయాల్లో కొనసాగుతున్న ఈ మాస్టారు పార్టీలకతీతంగా సేవలు అందించడంలో ముందుంటున్నారు.

స్వయంచాలిత కేంద్రాలు... ఆధునిక హంగులు



వాతారణ పరిస్థితులు తెలిపే పరికరాలు

● కొత్త మండలాలకూ వాతావరణ కేంద్రాలు

● సర్వే ఆఫ్ ఇండియా సాయంతో ఫలితాలు

న్యూస్‌టుడే, నారాయణఖేడ్

ప్రగతిపథం

రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటైన మండలాల్లో స్వయం చాలిత(ఆటోమెటిక్) వాతావరణ కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి ప్రణాళిక మండలి నిర్ణయించింది. దీంతో జిల్లాలో కొత్తగా ఏర్పాటైన ఏడు మండలాల్లో వీటిని ఏర్పాటు చేయనున్నారు. ఆధునిక హంగులతో ఏర్పాటుకానున్న వాటితో కచ్చితమైన వాతావరణ పరిస్థితులు తెలుసుకోవడానికి ఆస్కారం ఏర్పడుతుంది.

జిల్లాలో ఖేడ్‌తో మొదలు

ఖేడ్ జిల్లాలో మారుమూల ప్రాంతం కర్ణాటక, మహారాష్ట్రాల సరిహద్దులో ఉంది. ఇతర నియోజకవర్గాలతో పోలిస్తే అన్నిరంగాల్లోనూ వెనుకబాటుకు గురైంది. ఖేడ్‌లో నాలుగేళ్ల కిందట వాతావరణ పరిస్థితులు తెలిపే టవర్లు, ఆటోమెటిక్ వర్షమాపిని, గ్లోబల్ పొజిషనింగ్ సిస్టం(జీపీఎస్) ఏర్పాటు చేశారు. రాష్ట్రంలోకెల్లా మొట్టమొదటి స్వయంచాలిత వర్షమాపిని ఇక్కడే ఏర్పాటు చేయడం గమనార్హం.

వాతావరణ పరిస్థితులు తెలిపే టవర్లు

వాతావరణ శాఖ ఆధ్వర్యంలో వాతావరణ పరిస్థితుల్ని తెలిపే టవర్లను ప్రయోగాత్మకంగా నాలుగేళ్లకిందట కేంద్ర ప్రభుత్వం నారాయణఖేడ్, జహీరాబాద్, జోగిపేటలకు మంజూరు చేసింది. అనంతరం దశలవారీగా ఉమ్మడి జిల్లాలోని మొత్తం 29 చోట్ల వీటిని ఏర్పాటు చేశారు. వీటిని యాంటెనాల ద్వారా ఉపగ్రహానికి అనుసంధానించారు. దీంతో ఆయా ప్రాంతాల్లోని గాలి వాటం, తేమశాతం, ఉష్ణోగ్రత తదితర పరిస్థితులు ఆటోమెటిక్‌గా దేశంలోని అనుసంధానిత వాతావరణ కేంద్రాలకు చేరుతాయి. విద్యుత్తు అవసరం లేకుండా సోలార్ పలకల ద్వారా బ్యాటరీలు రిఛార్జ్ అయ్యేలా దీనిని ఏర్పాటు చేశారు. ఇవి 24 గంటలపాటు సంబంధిత వివరాలను అందిస్తున్నాయి.



ఖేడ్‌లో ఏర్పాటు చేసిన స్వయంచాలిత వర్షమాపిని

పుణె కార్యాలయానికి అనుసంధానం...

ఖేడ్ తహసీల్దార్ కార్యాలయ ఆవరణలోనే ఏర్పాటు చేసిన ఆటోమెటిక్ వర్షమాపిని(రేయిన్‌గేజ్)ని భారత ప్రభుత్వ మెట్రోలజీ శాఖ తరఫున ఏర్పాటు చేసి ఉపగ్రహంతో అనుసంధానించారు. 24 గంటలూ పనిచేస్తూ వర్షపాతం, ఉష్ణోగ్రత వివరాలను మహారాష్ట్రాలోని పుణెలో ఉన్న ప్రధాన కార్యాలయానికి పంపుతుంది. ఆయా వివరాలను అంతర్జాలంలో ఉంచి గంటగంటకు అప్‌డేట్ చేస్తుంటారు. ఉమ్మడి రాష్ట్రంలో 66 చోట్ల, ఉమ్మడి జిల్లాలో మూడుచోట్ల మాత్రమే ఆటోమెటిక్ వర్షమాపినిలను ఏర్పాటు చేశారు.

జీపీఎస్‌తో సర్వేలు సులభం

సర్వే ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో అప్పటి ఉమ్మడి రాష్ట్రంలో 338 చోట్ల ఏర్పాటు చేయగా అందులో ఒకదాన్ని ఇక్కడ ఏర్పాటు చేశారు. దీనిద్వారా ఆ ప్రాంత రేఖాంశాలు, అక్షాంశాలు, సముద్రమట్టం నుంచి ఈ ప్రాంతం ఎంత ఎత్తులో ఉందో తెలుసుకునే వీలు కలిగింది. రాష్ట్ర అభివృద్ధి, ప్రణాళిక మండలి తాజా నిర్ణయం మేరకు రాష్ట్రంలోని 125 కొత్త మండలాల్లో స్వయం చాలిత వాతావరణ కేంద్రాలు ఏర్పాటు చేయనున్నారు. జిల్లాలో కొత్తగా ఏర్పాటైన నాగల్‌గిద్ద, సిర్గాపూర్, మొగుడంపల్లి, వట్‌పల్లి, గుమ్మడిదల, అమీన్‌పూర్, కంది మండలాల్లో స్వయంచాలిత వాతావరణ కేంద్రాలు ఏర్పాటు కానున్నాయి.

కచ్చితమైన ఫలితాలు

ప్రభుత్వం అనావృష్టి వల్ల ఏర్పడ్డ కరవు, అతివృష్టి వల్ల ఏర్పడిన పంటల నష్టాలకు సంబంధించిన మండలాలను ప్రకటించేది ఆయా మండలాల్లో, ప్రాంతాల్లో నెలకొన్న పరిస్థితుల ఆధారంగానే. స్వయంచాలిత వర్షమాపిని, వాతావరణ పరిస్థితులను తెలిపే పరికరాల వల్ల కచ్చితత్వానికి అవకాశం ఏర్పడింది. జీపీఎస్ వల్ల టోపోగ్రాఫిక్, రెవెన్యూ, నీటిపారుదల, రహదారుల సర్వేల్లో శతశాతం కచ్చితమైన ఫలితాలు వస్తాయి. రెండేళ్లుగా చేపట్టిన రోడ్ల విస్తరణకు ఇక్కడి నుంచే సర్వేలు నిర్వహించారు. కొత్త మండలాల్లో వీటిని ఏర్పాటు చేయనుండటంతో మేలు చేకూరనుంది.



చీరలకు డిజైన్లు వేస్తున్న మహిళలు



బ్లౌస్‌లకు వేసిన ఎంబ్రాయిడరీ వర్క్

ఉపాధిలో విజయం!

• స్వయంకృషితోపాటు ఇతరులకు శిక్షణ • స్ఫూర్తిదాయంగా మహిళల ప్రస్థానం

తరుణి

న్యూస్‌టుడే, జహీరాబాద్ అర్బన్

పెద్ద చదువులు చదువుకోలేదు. ఆర్థికంగా అంతంత మాత్రమే.. ఒక్కరి సంపాదనే ఆధారం.. కుటుంబం గడిచేదెలా..? ఈ సమస్యలు మధ్యతరగతి మహిళలను నిత్యం వేధించేవే.! కానీ ఈ మహిళలు మాత్రం తమ సమస్యలను చూసి కుంగిపోలేదు. తమవంతుగా ఏం చేయాలి..? కుటుంబ బాధ్యతలు నిర్వహిస్తూనే తీరిక సమయాన్ని ఎలా వినియోగించుకోవాలని ఆలోచించారు. స్వయం ఉపాధితోపాటు తమ లాంటి మరికొందరికి శిక్షణ ఇస్తూ ఆసరాగా నిలుస్తున్నారు. ముందడుగు వేయడం ఎలా అని ఆలోచిస్తే ఎందులోనైనా విజయం సాధిస్తారని మహిళలు ఆత్మవిశ్వాసంతో ధీమా వ్యక్తం చేస్తున్న తీరుపై 'న్యూస్‌టుడే' ప్రత్యేక కథనం.

పొదుపు సంఘం సభ్యులు...

జహీరాబాద్ పట్టణంలోని శాంతినగర్‌కు చెందిన విజయలక్ష్మి, స్వరూప, విజయ టైలరింగ్, కుట్లు, అల్లికలు, ఎంబ్రాయిడరీతో స్వయం ఉపాధి పొందుతున్నారు. సొంతంగా ఉపాధి పొందడంతోపాటు ఔత్సాహిక మహిళలు, యువతులకు శిక్షణ ఇస్తూ స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నారు. శాంతినగర్‌లో ఇరుగు పొరుగుగా ఉండే మహిళలు పొదుపు సంఘంగా ఏర్పడి స్వయం ఉపాధికి బాటలు వేసుకున్నారు. కుటుంబాలకు తమ వంతుగా చేయూత ఇవ్వాలని తమకు నచ్చిన విభాగాల్లో పట్టణంలోనే శిక్షణ పొందారు. ముందు నుంచి అభిరుచిగల టైలరింగ్, అల్లికలు, ఎంబ్రాయిడరీ, కుట్లు, పేయింటింగ్‌లను ఎంచుకుని స్వయం ఉపాధి పొందుతున్నారు. ఇందుకు పొదుపు సంఘాల్లో కొంత రుణం తీసుకుని తమ ఉపాధికి ఉపయోగించుకుని నిలదొక్కుకున్నారు. ఇంటి పనులతోపాటు స్వయం ఉపాధి పొందుతూ నెలకు రూ.10 నుంచి రూ. 12 వేల వరకు అర్జిస్తున్నారు.

ఆకట్టుకునేలా డిజైన్‌లు...

మహిళల ఫ్యాషన్‌లో వస్తున్న మార్పులను ఎప్పటికప్పుడు గుర్తిస్తూ మగువలు ఆకట్టుకునేలా డిజైన్‌లతో బ్లౌసులు కుట్టడంలో విజయలక్ష్మి సిద్ధహస్తురాలు. ఈమెకు తోడుగా స్వరూప, విజయలు చీరలకు ఎంబ్రాయిడరీ, కుందన్ వర్క్, పేయింటింగ్ చేస్తున్నారు. బ్లౌసులకు ప్యాచ్ వర్క్, కుందన్, కాగడకుట్టు, గొలుసుకుట్టు, కాంతా వర్క్, మోతి వర్క్ తదితరాలు చేస్తూ ఉపాధి పొందుతున్నారు. ప్యాచ్ వర్క్‌లకు రూ.150 నుంచి రూ.3 వేల వరకు, కుందన్ వర్క్‌కు రూ.25 నుంచి రూ. 250, స్టోన్‌లైన్ వర్క్‌కు రూ. 40 నుంచి రూ. 250 వరకు తీసుకొంటూ సొబగులు అద్దుతున్నారు.

అవకాశాలు అందిపుచ్చుకోవాలి

– విజయలక్ష్మి, శిక్షకురాలు



మహిళలం కదా అన్న ధోరణి విడనాడాలి. అందివచ్చిన అవకాశాలను వెతికిపట్టుకుంటే అన్నింటా రాణించడం సాధ్యమే. టైలరింగ్‌తో స్వయం ఉపాధి పొందుతూ కుటుంబానికి చేదోడుగా నిలవడం ఆనందంగా ఉంది.

తగిన శిక్షణ అవసరం: విజయ, ఎంబ్రాయిడరీ శిక్షకురాలు

అభిరుచిగల రంగాన్ని గతంలో ఎంచుకుని ఇప్పుడు ఉపాధి పొందుతూ ఔత్సాహికులకు శిక్షణ ఇస్తున్నాం. ప్రభుత్వం మహిళలకు తగిన శిక్షణతోపాటు రుణాలు ఇచ్చి ప్రోత్సహిస్తే కుటుంబాలు అభివృద్ధి చెందుతాయి.



కదలరు.. మెదలరు!

శారీరక చురుకుదనం తగ్గిపోతున్న చిన్నారి లోకం

ఈనాడు - హైదరాబాద్

ఇంటి ముందుకే ఆటో వచ్చి పాఠశాలకు పిల్లలను తీసుకెళ్తుంది.. లేదా తల్లిదండ్రుల్లో ఎవరో ఒకరు కారులోనో, ద్విచక్రవాహనం పైనో బడికి తీసుకువెళ్లి దింపుతుంటారు.. ఇక విద్యాలయాల్లో ఎక్కడా క్రీడా మైదానాలు ఉండవు. ఒకవేళ ఉన్నా ఆ దిశగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల నుంచి ప్రోత్సాహం కరవు. వెరసి బాల్యం బండబారిపోతోంది. కదలని, మెదలని రీతిలో తయారవుతోంది. ఇలా పెరిగి పెద్దయ్యాక యుక్త వయసులోనే అధిక రక్తపోటు, మధుమేహం, మోకాళ్ల నొప్పులు.. అజీర్తి, ఆయాసం, గ్యాస్ సమస్యలు ఎన్నెన్నో. అధిక బరువు సరేసరి. ఇలా అమ్మాయిలకంటే అబ్బాయిలే ఎక్కువమంది ఊబకాయులుగా మారుతున్నారని జాతీయ పోషకాహార సంస్థ ఇటీవల నిర్వహించిన అంతర్జాతీయ సదస్సు పేర్కొంది. ప్రాథమిక విద్యాదశలోనే అధిక బరువుకు గల కారణాలేమిటో నగరంలోని భవన్స్ వివేకానంద కళాశాల బయోకెమిస్ట్రీ విభాగానికి చెందిన డి. రజని, డా. ఎస్. పద్మ, డా. ఎ. సాయిపద్మ, ఎం. ఉష సర్వే చేసి వివరాలను వెల్లడించారు.

సర్వేలో ఏం తేలిందంటే

నగరంలోని పలు విద్యాలయాల్లో 6 నుంచి 10 ఏళ్ల వయసున్న ప్రాథమిక విద్యార్థులపై ఈ సర్వే జరిగింది. 57 శాతం మంది చిన్నారులు సాధారణ బరువులోనే ఉన్నారు. 9.8 శాతం అధిక బరువుతో బాధపడుతుండగా 17 శాతం మంది ఊబకాయులుగా తేలింది. ఇందులో అమ్మాయిలు 66 శాతం సాధారణ బరువుతో ఉండగా.. అబ్బాయిలు 46 శాతం మాత్రమే వయసు, ఎత్తుకు తగ్గ బరువుతో ఉన్నారు. అబ్బాయిల్లో 11 శాతం ఉండాల్సిన బరువుకంటే ఎక్కువ ఉండగా.. 20.3 శాతం ఊబకాయంతో ఉన్నారు. అమ్మాయిల్లో 8.8శాతం మంది బరువు ఎక్కువగా ఉండగా, 14.7శాతం ఊబకాయులున్నారు.

నిద్రించాలంటే 10 దాటాల్సిందే



చిన్నారులకు కంటి నిండా నిద్ర ఉండడంలేదు. వీరు 8 నుంచి 9 గంటలు నిద్రపోవాల్సి ఉండగా కేవలం 6 నుంచి 7 గంటలవరకే పరిమితమవుతున్నారని సర్వేలో వెల్లడైంది. ఇక రాత్రి పది దాటిన తర్వాతే నిద్రకు ఉపక్రమిస్తున్నారు. పాఠశాలకు సమయం అయిపోతుందని ఉదయం 6 గంటలకే నిద్రలేవడం తప్పనిసరైంది. ఇదే సమయంలో కనీసం ఒక గంట ఆరుబయట ఎండలో ఆడుకోవాల్సి ఉన్నా.. అలాంటి అవకాశమే తమ పిల్లలకు లేదని తల్లిదండ్రులు తెలిపారు. తమ వద్దకంటే పిల్లలు పాఠశాలలోనే ఎక్కువ సమయం ఉంటున్నారని.. వారికివేమీ పట్టడం లేదని వెల్లడించారు. ఇదే సమయంలో అధిక బరువు సమస్యతో ఉన్న పిల్లలు చురుగ్గా మారడానికి ఏం చేయాలో కూడా పాఠశాలల్లో చెప్పడంలేదని తెలిపారు.

ఇవి అవసరం



కార్బోహైడ్రేట్లు, కొవ్వులు వంటివి గింజధాన్యాలు, చిరుధాన్యాలు, వివిధ నూనెలలో ఉంటాయి.

మాంసకృత్తులు: పప్పులు, కాయలు, నూనె గింజలు, పాలు, మాంసం, చేపలు వంటివాటిలో ఉండే పోషక విలువలను అంచనా వేసుకుని పిల్లలకు అందించాలి.

విటమిన్లు: ఆకుకూరలు, పండ్లు, గుడ్లు, పాలు, మాంస పదార్థాలలో..

ఇనుము: ఆకు కూరల్లో ఎక్కువగా ఉంటుంది. విటమిన్-సి ఉండే నారింజ, బత్తాయి, ఉసిరి, జామ, అరటి, టమోటా తీసుకోవాలి.





వయసు వారీగా రోజూ ఆహారంలో అందాల్సినవి

వయసు	బరువు కి.గ్రా	నికరశక్తి కి. కేలరీలు	మాంసకృత్తులు గ్రాముల్లో	కొవ్వు గ్రా.	కాల్షియం మి.గ్రా	ఇనుము మి.గ్రా
4-6	19.0	1690	30	25	400	18
7-9	26.9	1950	41	25	400	26
10-12 (బాలురు)	35.4	2190	54	22	600	34
10-12 (బాలికలు)	31.5	1970	57	22	600	19

ప్చ్...!

- బాలానగర్‌లో డబుల్ డెక్కర్ ఫ్లైఓవర్ లేనట్లే
- ప్రతిపాదనను పక్కన పెట్టేసి.. ముందు అనుకున్నట్లుగానే
- జనవరి మొదటివారంలో పునాది పనులు షురూ



ఈనాడు, హైదరాబాద్

డబుల్ డెక్కర్ బస్సును చూశాం. అందులో ప్రయాణిస్తే మస్త్ మజా ఉండేది. ఇక డబుల్ డెక్కర్ ఫ్లైఓవర్‌ను కూడా చూస్తామంటూ నగరవాసులు ఖుషీ అయ్యారు. కానీ .. ప్చ్..మన ఆశ.. నిరాశే అయ్యింది. బాలానగర్‌లో సాధ్యం కాదని తేలడంతో హైదరాబాద్ మహా నగరాభివృద్ధి సంస్థ(హెచ్ఎండీఏ) ఆ ప్రతిపాదనను పక్కన పెట్టేసింది. ముందు అనుకున్నట్లుగానే అక్కడ పైవంతెన పనుల్ని పట్టాలెక్కిస్తోంది.

▼ బాలానగర్ జంక్షన్ పేరు చెబితే చాలూ.. అక్కడ ట్రాఫిక్ కష్టాలు గుర్తుకొస్తాయి. ఆ సిగ్నల్ దాటాలంటే ఒక్కోసారి అర గంట, గంట కూడా పడుతుంది. వాహనాల రద్దీ రోజురోజుకు పెరుగుతోంది. ఈ తిప్పలను తగ్గించేందుకు అప్పటి ప్రభుత్వం అక్కడ ఫ్లైఓవర్ నిర్మించాలని నిర్ణయించి.. ఆ బాధ్యతను హెచ్ఎండీఏకు అప్పగించింది. రూ.387 కోట్లతో నర్సాపూర్ చౌరస్తా, ఫతేనగర్ జంక్షన్ల మీదుగా కూకట్‌పల్లి వై జంక్షన్ నుంచి బోయిన్‌పల్లి జంక్షన్ వరకు ఆరు లేన్లతో కూడిన 1.09 కిలోమీటర్ల టూ వే ఫ్లైఓవర్‌ను నిర్మించేందుకు ప్రణాళికలు రూపొందించారు. రూ.70 కోట్లు పైవంతెనకు మిగిలిన మొత్తాన్ని భూసేకరణ, ఇతరత్రా పనులకు వినియోగించనున్నట్లుగా అధికారులు పేర్కొంటున్నారు.

▼ భూసేకరణ బాధ్యతను హెచ్ఎండీఏ జీహెచ్ఎంసీకి అప్పగించింది. ఇందుకు రూ.25 కోట్లను కేటాయించింది. చాలా రోజుల క్రితమే గుత్తేదారును కూడా ఎంపిక చేసింది. ఆగస్టు 21న మంత్రి కేటీఆర్ చేతుల మీదుగా భూమి పూజ కూడా జరిగింది. కానీ భూ సేకరణలో జాప్యం ఫ్లైఓవర్ పాలిట శాపంగా మారింది. ప్రాజెక్టు కోసం 450 ప్రైవేట్ ఆస్తులను సేకరించాల్సి ఉంది. ఆ ప్రక్రియ ఎప్పటి నుంచో కొనసాగుతూనే ఉంది. దీంతో పనులు మూడు అడుగులు ముందుకు ఆరు అడుగులు వెనక్కి అన్న చందంగా మారాయి. పైగా భూసేకరణ భారీ ఖర్చుతో కూడుకున్న వ్యవహారం. ఇలాంటి తరుణంలోనే 'డబుల్ డెక్కర్ ఫ్లైఓవర్' ప్రతిపాదన తెరపైకి వచ్చింది. కింద నాలుగు లైన్లు.. పైన నాలుగు లైన్లు నిర్మించాలని యోచించారు.

▼ అసలు బాలానగర్‌లో డబుల్ డెక్కర్ ఫ్లైఓవర్ సాధ్యమేనా అంటూ క్షేత్రస్థాయిలో హెచ్ఎండీఏ అధికారులు ఆరా తీశారు. సాంకేతిక నిపుణులు ప్రాథమికంగా అధ్యయనం చేశారు. ఆ క్రమంలోనే కొన్ని అంశాలు తెరపైకి వచ్చాయి. నిర్మాణ వ్యయం మరో రూ.100 కోట్లు పెరిగే అవకాశముంది. ముందు అనుకున్న పైవంతెన పక్కన 45 మీటర్ల భూమి సేకరించాల్సి ఉంది. అదే డబుల్ డెక్కర్ ఫ్లైఓవర్ విషయానికొస్తే 35 మీటర్ల నుంచి 40 మీటర్ల వరకు అవసరమవుతుందని గుర్తించారు. భూసేకరణ వ్యయం పెద్దగా తగ్గడం లేదు. ఆ సాంకేతిక పరిజ్ఞానం మనకు కొత్త కూడా. ఈ నేపథ్యంలోనే 'డబుల్' ప్రతిపాదనను పక్కన పెట్టి.. ముందు అనుకున్నట్లుగానే ఆరు లేన్లతో కూడిన ఫ్లైఓవర్‌ను పట్టాలెక్కించాలని నిర్ణయించారు.

▼ పైవంతెన పనులను హెచ్ఎండీఏ యంత్రాంగం ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. ఒక్కో సమస్యను అధిగమిస్తూ ముందుకెళ్తోంది. రద్దీ మార్గం కావడంతో పనులు ప్రారంభించిన తర్వాత ట్రాఫిక్ పరంగా ఇబ్బందులు రాకుండా ఉండేందుకు పక్కాగా చర్యలు తీసుకుంటోంది. రోడ్డు వెడల్పు పనులను యుద్ధప్రాతిపదికన చేపడుతోంది. అత్యాధునిక యంత్రాలను వినియోగించనున్నారు. జనవరి మొదటి వారంలో పునాది పనులు మొదలు పెట్టేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

ఆ భూములు అన్యుల చేతుల్లో...

ఇతరుల వద్ద 3795 ఎకరాలు ● అసైన్డ్ అన్యాక్రాంతం గుట్టు విప్పుతున్న 'ప్రక్షాళన'

ఈనాడు-హైదరాబాద్



పేదలకు కేటాయించిన భూములు అన్యుల చేతుల్లోకి వెళ్లిపోయాయి. నగర శివారులు సహా రంగారెడ్డి, మేడ్చల్-మల్కాజిగిరి, వికారాబాద్ జిల్లాల పరిధిలో పేదలకు కేటాయించిన భూములు ఇప్పుడు ఇతరుల ఆధీనంలో ఉన్నాయి. తాజాగా సేకరించిన వివరాల మేరకు రంగారెడ్డి జిల్లాలో 1040 ఎకరాలు, మేడ్చల్- మల్కాజిగిరిలో 928 ఎకరాలు, వికారాబాద్‌లో 1827 ఎకరాల భూమి ఇతరుల పరమైంది.

నిబంధనలకు తూట్లు..

నగర శివారులు సహా పూర్వ రంగారెడ్డి జిల్లా పరిధిలోని ప్రతి మండలంలో భూ క్రయవిక్రయాలు ఎప్పుడూ జరుగుతూనే ఉంటాయి. ఈ ప్రాంతంలో స్థిరాస్తి వ్యాపారం జోరుగా ఉండటం వల్ల ప్రభుత్వ భూములను కబ్జా చేసి అమ్ముకోవడం తెలిసిందే. అయితే పేదలకు కేటాయించిన అసైన్డ్ భూములను కూడా కొందరు కొనుగోలు చేసి వాటిని ప్లాట్లుగా మార్చి అమ్ముకుంటే.. మరికొందరు తమ ఫాంహౌజుల్లో కలిపేసుకున్న ఉదంతాలు వెలుగుచూశాయి. నిబంధనల ప్రకారం పేదలకు అసైన్ చేసిన భూములను ఇతరులకు అమ్మడం నిషేధం. ఆ భూములను సాగు చేసుకొని జీవించాలే తప్ప వాటిని అమ్మకూడదు. అలాగే వారసులకు తప్ప ఇతరులకు బదలాయించకూడదు. ఈ నిబంధనలన్నీ పక్కన పెట్టి అనేక గ్రామాల్లో అసైన్డ్ భూముల అన్యాక్రాంతం జరిగింది. తాజాగా భూదస్త్రాల ప్రక్షాళనలో అసైన్డ్ భూములు ఎక్కడెక్కడ అన్యాక్రాంతమయ్యాయన్న వివరాలు సేకరించారు. రంగారెడ్డిజిల్లాలోని 69 గ్రామాల పరిధిలో 786 సబ్‌డివిజన్ల(సర్వేనెంబర్లు)ల్లోని దాదపు 1040 ఎకరాల మేర భూమి అన్యుల చేతుల్లో ఉంది. అలాగే మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాపరిధిలో 8 గ్రామాల పరిధిలో 928 ఎకరాలు కేటాయించిన వారి పేర్లతో కాకుండా వేరే వారి ఆధీనంలో ఉన్నట్లు తేలింది. వికారాబాద్‌లో 51 గ్రామాల్లో 1213 సబ్ డివిజన్లల్లోని 1827 ఎకరాలు పరుల పాలైందని గుర్తించారు. ఈ పరిశీలన ఇంకా తుది దశకు చేరలేదు. అయితే పక్కాగా ఆరా తీస్తే ఇతరుల చేతుల్లోకి మారిన మరింత అసైన్డ్ భూమి వివరాలు వెల్లడయ్యే అవకాశం ఉందని అధికారులు చెపుతున్నారు.

బీఆర్ఎస్‌కు ఆస్కారం..

హెచ్ఎండీఏ పరిధికి వెలుపల ఉండే అసైన్డ్ భూమి అన్యుల చేతుల్లో ఉండి.. వారు నిజంగా అర్హులైతే వారి పేరుతో క్రమబద్ధీకరించే యోచన జరుగుతోంది. అంటే ఒకరి పేరుతో అసైన్ చేసిన భూమిని ఆ వ్యక్తికి విక్రయించడం నిబంధనల మేరకు చెల్లదు. అయితే ఇలా కొనుగోలు చేసిన వ్యక్తి అణగారిన వర్గాలకు చెందిన వాడై ఉండి.. నిబంధనల మేరకు అసైన్డ్ భూమి పొందేందుకు కావాల్సిన అన్ని అర్హతలూ ఉన్నట్లైతే ఆ భూమిని అతని పేరుతో క్రమబద్ధీకరించే యోచన చేస్తున్నారు. ఇలా చేయడం వల్ల అనేక మందికి ప్రయోజనం చేకూరుతుందని అధికారులు చెపుతున్నారు. భూదస్త్రాల ప్రక్షాళన వల్ల కలిగే పెద్ద ప్రయోజనాల్లో ఇదొకటని జాయింట్ కలెక్టర్ సుందర్అబ్నార్ వ్యాఖ్యానించారు.

సైబర్ నేరాల వెల్లువ

- నైజీరియన్ నేరగాళ్లకు తోడైన అంతర్రాష్ట్ర ముఠాలు
- నేరాల నియంత్రణలో ఫలించని పోలీసుల చర్యలు

ఈనాడు, హైదరాబాద్



రాజధాని వాసుల్ని నిండా ముంచుతూ సైబర్ నేరగాళ్లు రెచ్చిపోతూనే ఉన్నారు. సైబర్ నేరాల బారిన పడకుండా ఉండేందుకు ఓవైపు పోలీసులు ఎంత అవగాహన కల్పిస్తున్నా మోసాల పరంపర కొనసాగుతూనే ఉంది. ఒకప్పటిలా నైజీరియన్ మోసగాళ్ల రూపంలో కాకుండా జామ్‌తారా లాంటి ప్రాంతాలకు చెందిన అంతర్రాష్ట్ర ముఠాలు రెచ్చిపోతుండటంతో గతంతో పోల్చితే ఈసారి సైబర్ నేరాల సంఖ్య అమాంతం పెరిగిపోయింది. సరికొత్త పరిజ్ఞానాన్ని వినియోగించి దిల్లీ, మహారాష్ట్ర, బిహార్, ఝార్ఖండ్, పశ్చిమ్‌బంగ.. తదితర రాష్ట్రాల నుంచి నేరగాళ్లను పోలీసులు పట్టుకొచ్చి కటకటాల్లోకి పంపిస్తున్నా నేరాలకు అడ్డుకట్ట పడటం లేదు. మూడు కమిషనరేట్ల పరిధిలో ఈసారి కేసులు పెరిగిపోవడంతో వీటికి అడ్డుకట్ట వేసేందుకు సైబర్‌క్రైమ్ పోలీసులు కొత్త తరహా ఎత్తుగడలు వేయాల్సిన అవసరం ఏర్పడింది.

చెమట చుక్క చిందకుండా.. కన్నుమేయకుండా.. కేవలం ఫోన్‌కాల్ ద్వారా రూ.లక్షల్లో సొమ్ము స్వాహా చేసే వ్యవహారం ఏదైనా ఉందంటే అది తప్పనిసరిగా సైబర్‌క్రైమే. సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి బాధితుల్ని వంచించడం సైబర్ నేరగాళ్లకు సులభమైన వ్యాపకంగా మారిపోయింది. ఒకప్పుడు సైబర్ నేరాలు జరిగాయంటే అది ఏ నైజీరియన్ల పనిగానో భావించాల్సి వచ్చేది. ఈ తరహా నేరాలకు చిరునామాగా వారి పేరు మార్మోగిపోయేది. ఒకరకంగా చెప్పాలంటే సైబర్ నేరాలకు మారుపేరుగా '419 నైజీరియన్ ఫ్రాడ్' వ్యవహారంలోకి వచ్చింది. ఆఫ్రికా ఖండంలోని నైజీరియా, కాంగో, సూడాన్, సౌత్‌సూడాన్, ఇథియోపియా.. తదితర దేశాల నుంచి ఉన్నత విద్య, వ్యాపారం, పర్యాటకం, వైద్యచికిత్స పేరిట ఇక్కడికి వచ్చే విదేశీయులు పలువురు ఇక్కడే అక్రమంగా మకాం వేస్తూ సైబర్ నేరాలకు పాల్పడుతున్నారు. ఒకప్పుడు మాదక ద్రవ్యాల సరఫరా ద్వారా డబ్బు గడించే ఈ ముఠాలు సులభమైన మార్గం కావడంతో సైబర్ నేరాల వైపు మళ్లాయి. ముఖ్యంగా దిల్లీ, గుడ్‌గావ్, ముంబయి, బెంగళూరు, గోవాల్లో మకాం వేస్తూ హైదరాబాదీయుల్నే లక్ష్యంగా చేసుకొని వదిలేయడం ఆరంభించాయి. ఈసారి ఆఫ్రికన్ నేరగాళ్లకు తోడు అంతర్రాష్ట్ర ముఠాల మోసాలు ఇబ్బడిముబ్బడిగా పెరిగిపోయాయి. జార్ఖండ్ రాష్ట్రంలోని జామ్‌తారా ప్రాంతానికి చెందిన పలువురు నిరుద్యోగ యువకులు సైబర్ నేరాలే ఆలవాలంగా రెచ్చిపోయారు. ఉదయం లేచింది మొదలు కంప్యూటర్, చరవాణి, అన్నం సద్ది మూట పట్టుకొని శివారుల్లోని అటవీ ప్రాంతానికి వెళ్లి బాధితులకు వలేయడమే పనిగా పెట్టుకున్నారు. కొన్ని ఏజెన్సీల నుంచి బాధితుల చరవాణులు, క్రెడిట్, డెబిట్‌కార్డుల ప్రాథమిక సమాచారాన్ని కొనుగోలు చేయడం. అనంతరం వారికి ఫోన్లు చేసి బ్యాంకు ప్రతినిధులమంటూనో, లాటరీ తగిలిందనో, ఉద్యోగం ఇప్పిస్తామనో వలేసి డబ్బు కొల్లగొట్టేయడమే పనిగా పెట్టుకున్నారు. తీరా మోసపోయాక బాధితులిచ్చిన ఫిర్యాదులతో హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ సైబర్‌క్రైమ్ పోలీసులు ఆయా ప్రాంతాలకు వెళ్లి నిందితుల్ని పట్టుకొచ్చి జైళ్లకు పంపుతున్నా నేరాల పరంపర కొనసాగుతూనే ఉంది.

హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో నమోదైన కేసులు

2015లో 268, 2016లో 237 సైబర్ నేరాలు నమోదు కాగా.. ఈసారి 284 నమోదయ్యాయి. వాటిల్లో ప్రధానమైనవి ఇలా...

సైబర్ నేరం	2015	2016	2017
సామాజిక మాధ్యమాల్లో మహిళల నకిలీ ప్రొఫైళ్లు	43	20	23
సంక్షిప్త సందేశాల ద్వారా వేధింపులు	40	20	24
ఉద్యోగాలిప్పిస్తామంటూ మోసాలు	33	28	52
నైజీరియన్ల మోసాలు	16	14	23
ఏటీఎం/డెబిట్/క్రెడిట్‌కార్డు మోసాలు	43	70	73
ఆన్‌లైన్ మోసాలు	26	26	34
ఇతర	32	15	20

క్రెడిట్‌కార్డు.. లాటరీ.. ఉద్యోగం

సైబర్ నేరగాళ్లు ఎక్కువగా క్రెడిట్‌కార్డుల సమాచారాన్ని తస్కరించడం.. ఉద్యోగాలిప్పిస్తామని దరఖాస్తుదారుల్ని నమ్మించడం.. లాటరీ తగిలిందని మభ్యపెట్టడం.. ద్వారా ఎక్కువగా మోసాలకు పాల్పడ్డారు. బ్యాంకు ప్రతినిధులుగా ఫోన్లు చేస్తూ క్రెడిట్/డెబిట్‌కార్డును అప్‌డేట్ చేస్తున్నామంటూ నమ్మించి పాస్‌వర్డ్, ఓటీపీ, సీవీవీ నంబర్లను తెలుసుకోవడం ద్వారా రూ.లక్షలు కొల్లగొట్టేశారు. అలాగే లాటరీ తగిలిందని ఆశ పెట్టి కొంత మొత్తం ధరావతుగా తీసుకోవడం తోపాటు ఆన్‌లైన్ పోర్టళ్లలో దరఖాస్తు చేసుకున్న నిరుద్యోగులకు దొడ్డిదారిన ఉద్యోగాలిప్పిస్తామని డబ్బులు గుంజడం లాంటి ఘటనలు ఎక్కువగా చోటుచేసుకున్నాయి. టికెట్ కొనకుండా లాటరీ తగలిందనే ఫోన్‌కాల్‌ను నమ్మొద్దని.. క్రెడిట్/డెబిట్‌కార్డు అప్‌డేట్ చేసేందుకు బ్యాంకు ప్రతినిధులు ఫోన్ చేయరని సైబర్ క్రైమ్ పోలీసులు ఎంతగా అవగాహన కల్పించే ప్రయత్నం చేసినా ఈసారి సైబర్‌నేరాలు మరింతగా పెరగడం ఆందోళన కలిగిస్తోంది. ఈనేపథ్యంలో సైబర్ నేరగాళ్ల ఆట కట్టించేందుకు పోలీసులు వచ్చే ఏడాది సరికొత్త వ్యూహాలకు పదును పెట్టాల్సిన అవసరం ఏర్పడిందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

రాచకొండ కమిషనరేట్ పరిధిలో ఈ ఏడాది 366 సైబర్ నేరాలు నమోదయ్యాయి

- **ఖాతాల హ్యాకింగ్ - 15**
- **ఫిషింగ్ కాల్స్/కాల్ స్పూఫింగ్ - 192**
- **నైజీరియన్ల లాటరీ మోసాలు - 9**
- **ఉద్యోగాల పేరిట మోసాలు - 38**
- **సామాజిక మాధ్యమాల్లో వేధింపులు- 52**
- **ఆన్‌లైన్ మోసాలు - 58**
- **మెయిల్ స్పూఫింగ్ - 2**

☛ సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో ఈ ఏడాది 237 సైబర్ నేరాలు నమోదయ్యాయి. ఆయా కేసుల్లో 83 మంది నిందితుల్ని అరెస్ట్ చేశారు. ఎక్కువగా ఉద్యోగాల, లాటరీల, పెళ్లిళ్ల పేరిట మోసాలు వెలుగుచూశాయి.

ఫిర్యాదు తీసుకోకపోతే ఫిర్యాదు!

- పర్యవేక్షణకు ఏసీపీ ఆధ్వర్యంలో ప్రత్యేక విభాగం
- నగర కమిషనరేట్‌లో అందుబాటులోకి సేవలు

ఈనాడు, హైదరాబాద్



మీరు నగర కమిషనరేట్ పరిధిలోని ఏదైనా పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసేందుకు వెళ్తే చేదు అనుభవం ఎదురైందా? ఫిర్యాదు తీసుకునేందుకు అక్కడి సిబ్బంది నిరాకరించారా? ఎఫ్ఐఆర్ నమోదుకు రోజుల తరబడి తిరగాల్సి వచ్చిందా? ఇకపై మీరు ఆ ఇబ్బందులు పడాల్సిన అవసరం లేదు. ఠాణాలో సరైన స్పందన లేకపోతే విషయాన్ని మీరు నేరుగా పోలీస్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లొచ్చు. ఇందుకోసం హైదరాబాద్ కమిషనరేట్‌లో ప్రత్యేక విభాగం ఒకటి అందుబాటులోకి వచ్చింది. ఠాణాల్లో ఫిర్యాదులు తీసుకోకపోతే ఈ విభాగాన్ని సంప్రదించొచ్చు. ఆ విభాగంలోని అధికారి స్పందించి కేసు నమోదు చేసేలా సంబంధిత ఠాణా సిబ్బందికి ఆదేశాలు జారీ చేస్తారు. ఇది కాగ్నిజబుల్ అఫెన్స్(గుర్తించదగిన నేరాలు)కే వర్తిస్తుంది. ఠాణాలకు వెళితే ఫిర్యాదులు తీసుకోవడం లేదని విమర్శలు వినిపిస్తున్న నేపథ్యంలో కమిషనర్ వి.వి.శ్రీనివాసరావు ఈ నిర్ణయం తీసుకున్నారు. ఇందుకోసం నాంపల్లిలోని సీసీఎస్ ఆవరణలో కేంద్ర పర్యవేక్షణ విభాగాన్ని ఏర్పాటు చేశారు. ఈ కేంద్రాన్ని పర్యవేక్షించే బాధ్యతను ఏసీపీ వై.శ్రీనివాస్ కుమార్‌కు అప్పగించారు.

- బాధితుడు తొలుత ఠాణాకు వెళ్లి ఫిర్యాదు చేయాల్సి ఉంటుంది. ఒకవేళ ఎఫ్ఐఆర్ నమోదు చేయకపోతే పర్యవేక్షణ విభాగాన్ని సంప్రదించొచ్చు. ఠాణాకు కాకుండా నేరుగా ప్రత్యేక విభాగానికి వెళితే పరిగణనలోకి తీసుకోరు.
- తమ దృష్టికి వచ్చిన ఫిర్యాదును ఈ విభాగం సిబ్బంది ప్రాథమికంగా పరిశీలిస్తారు. అది గుర్తించదగిన నేరంగా తేలితే వెంటనే సంబంధిత ఠాణాలో ఎఫ్ఐఆర్ నమోదు చేయిస్తారు.
- అలా తాము జోక్యం చేసుకున్నాకే ఎఫ్ఐఆర్ నమోదయ్యే కేసులపై పర్యవేక్షణ విభాగం ప్రత్యేక దృష్టి సారిస్తుంది. ఆయా కేసుల దర్యాప్తులనూ పర్యవేక్షిస్తుంది. బాధితులు ఫిర్యాదు చేశారనే కోపంతో ఠాణాలో కేసు దర్యాప్తును దారి తప్పనీయకుండా చర్యలు తీసుకుంటుంది.
- ఒకవేళ ఎఫ్ఐఆర్ నమోదు చేశాక కేసు దర్యాప్తులో తీవ్ర జాప్యం జరిగినా పర్యవేక్షణ విభాగం దృష్టికి తీసుకెళ్లొచ్చు.
- ఎఫ్ఐఆర్‌ల జారీ విషయంలో తప్ప ఇతర వ్యవహారాల్లో కేంద్ర పర్యవేక్షణ విభాగం జోక్యం చేసుకోదు.

విభాగానికి ఫిర్యాదులు ఇలా...

- **పని వేళలు:** ఉదయం 10.30 నుంచి సాయంత్రం 5 గంటలు(అన్ని పని దినాల్లో)
- **ఫోన్ నంబర్లు:** 94901 57512, 040-23260720, 27852041
- **మెయిల్ ఐడీ:** cmcdd@hyd.tspolice.gov.in

అరుణ్‌సాగర్ అవార్డుల ప్రదానోత్సవం నేడు

నాంపల్లి, న్యూస్‌టుడే: సీనియర్ జర్నలిస్ట్ అరుణ్‌సాగర్ అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించనున్నట్లు తెలంగాణ ప్రెస్ అకాడమీ ఛైర్మన్ అల్లం నారాయణ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. నాంపల్లిలోని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలో సాయంత్రం 6 గంటలకు ఈ ప్రదానోత్సవం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు ముఖ్య అతిథిగా హాజరై ఉత్తమ జర్నలిస్టులకు 'అరుణ్‌సాగర్ బెస్ట్ జర్నలిస్టు' అవార్డులను ప్రదానం చేస్తారని పేర్కొన్నారు.

వృద్ధులకు రైళ్లలో ప్రాధాన్యమేది..?

న్యూస్‌టుడే, కాచిగూడ



- కాచిగూడకు చెందిన శివశంకర్ (71) తన భార్య అంజలి (64)తో కలిసి పాట్నా ఎక్స్‌ప్రెస్‌లో వారణాసి యాత్రకు రైలులో బయలుదేరారు. వారికి పై బెర్త్‌లను కేటాయించారు. శివశంకర్ మోకాళ్ల నొప్పులతో, అంజలి కాలుకు శస్త్ర చికిత్స జరగడంతో అప్పర్ బెర్త్ ఎక్కలేని పరిస్థితి నెలకొంది. తోటి ప్రయాణికులను ప్రాధేయపడి కింది బెర్త్‌కు మారాల్సి వచ్చింది.
- వనస్థలిపురానికి చెందిన విమల(65) రాజ్‌కోట్ ఎక్స్‌ప్రెస్‌లో సోమ్‌నాథ్ యాత్రకు కుటుంబంతో కలిసి బయలుదేరారు. ఆమె మోకాళ్ల నొప్పులతో బాధపడుతోంది. ఆమెకు రైలులో పై బెర్త్ కేటాయించడంతో పైకి ఎక్కలేకపోయారు.

ఇలాంటి పరిస్థితి నగరంలోని అనేక మంది వృద్ధులకు పలు ఎక్స్‌ప్రెస్ రైళ్లలో ఎదురవుతోంది. కొన్నిసార్లు కింది బెర్త్‌ల ప్రయాణికులు పై బెర్త్‌కు వెళ్లడానికి నిరాకరిస్తుండటంతో వృద్ధులు అప్పర్ బెర్త్ ఎక్కలేక నానా అవస్థలు పడుతున్నారు. రైల్వే బోర్డు గత ఏడాది వృద్ధులు, గర్భిణులు, 45 ఏళ్లకుపైబడిన మహిళలకు కింది బెర్త్ కోటా పెంచినా కూడా పెద్దగా ప్రయోజనం ఉండటం లేదు. నగరం నుంచి నిత్యం 200 లకుపైగా వెళ్లే ఎక్స్‌ప్రెస్ రైళ్లలో అప్పర్ బెర్త్‌ల కేటాయింపుతో వారు పడే బాధ వర్ణనాతీతం. వృద్ధులు లోయర్ బెర్త్ ప్రయాణికులను ప్రాధేయపడి ఒప్పించి అప్పర్ బెర్త్‌లను మార్చుకోవాల్సి వస్తోంది. లేదంటే వారు పై బెర్త్ ఎక్కలేక సతమతమవుతుంటారు. గర్భిణులు, వయసు పైబడిన మహిళల పరిస్థితి కూడా అంతే.

200 రైళ్లు.. ఐదు లక్షల ప్రయాణికులు: నగరంలోని కాచిగూడ, సికింద్రాబాద్, నాంపల్లి తదితర ప్రధాన రైల్వే స్టేషన్ల నుంచి ప్రతిరోజు 200 లకు పైగా ఎక్స్‌ప్రెస్‌లు, ప్యాసింజర్ రైళ్లు రాకపోకలు సాగిస్తున్నాయి. వీటి ద్వారా ఐదు లక్షల మంది ప్రయాణికులు తమ తమ గమ్యస్థానాలకు చేరుకుంటున్నారు. నగరం నుంచి రైళ్లు తెలంగాణ, ఏపీలోని పలు నగరాలు, పట్టణాలతోపాటు ఉత్తరాది, దక్షిణాది రాష్ట్రాలకు వెళుతున్నాయి. వారాంతాలు, సెలవులు, పండగల రోజుల్లో రైళ్లలో ప్రయాణికుల రద్దీ పెరుగుతోంది. సాధారణ ప్రయాణికులతోపాటు వృద్ధులు, గర్భిణులు, వయసు పైబడిన మహిళలు రైలులో ప్రయాణించడానికి ఇబ్బందులు తలెత్తుతుంటాయి. ఈ నేపథ్యంలో కేంద్ర రైల్వే బోర్డు రైలు ప్రయాణంలో వారికి కింది బెర్త్‌ల కేటాయింపులో ప్రాధాన్యం ఇచ్చింది. ఎక్స్‌ప్రెస్ రైలులో ప్రతి బోగీకి వారికి కొన్ని లోయర్ బెర్త్‌లను రిజర్వ్ చేస్తూ నిర్ణయం తీసుకుంది.

కోటా పెరిగినా ఇబ్బందులే: ఎక్స్‌ప్రెస్ రైళ్లలో స్లీపర్ క్లాస్ తోపాటు ఏసీ 2, 3 టైర్‌లో వృద్ధులు, గర్భిణులు, వయసు పైబడిన మహిళలకు బోగీలవారీగా లోయర్ బెర్త్‌లను ఆన్‌లైన్ రిజర్వేషన్ కోటా కింద కోటాయిస్తున్నారు. ఎక్స్‌ప్రెస్ రైళ్లలో వారి కింది బెర్త్‌ల కోటా పెంచుతూ కేంద్ర రైల్వే బోర్డు నిర్ణయం తీసుకుంది. అందుకు అనుగుణంగా 2016 మార్చి 23న రైల్వే బోర్డు ప్యాసింజర్ మార్కెటింగ్ డైరెక్టర్ విక్రమ్ సింగ్ లోయర్ బెర్త్‌ల కోటా పెంచుతూ నగరంలోని సికింద్రాబాద్ రైలు నిలయం కేంద్రంగా పనిచేసే దక్షిణ మధ్య రైల్వే తోపాటు దేశవ్యాప్తంగా అన్ని రైల్వే జోన్ల చీఫ్ కమర్షియల్ మేనేజర్లకు ఉత్తర్వులను జారీ చేశారు.

నామమాత్రంగానే... బెర్త్‌ల కేటాయింపు

సాధారణంగా ప్రతి ఎక్స్‌ప్రెస్ రైలులో ప్రయాణికుల డిమాండ్‌కు అనుగుణంగా గరిష్ఠంగా 24 వరకు బోగీలు ఉంటాయి. ప్రతి స్లీపర్ క్లాస్‌లో బోగీలో 72 బెర్త్‌లలో 6 కింది బెర్త్‌లను మాత్రమే వృద్ధులు, గర్భిణులు, 45 ఏళ్లకుపైగా ఉన్న మహిళలకు రిజర్వేషన్ కోటా కింద కేటాయిస్తున్నారు. అదేవిధంగా 3 ఏసీ బోగీలో 64 బెర్త్‌లతో 3 కింది బెర్త్‌లు, 2 ఏసీ బోగీలో 46 బెర్త్‌లతో 3 కింది బెర్త్‌లను రిజర్వ్ కోటాలో వారికి మంజూరు చేస్తున్నారు. ఈ రిజర్వేషన్ కోటా నామమాత్రంగా ఉండటం వల్ల వారికి తప్పనిసరి పరిస్థితిలో టిక్కెట్ల రిజర్వేషన్‌లో పై బెర్త్‌లను కేటాయిస్తున్నారు. దీంతో వారు అప్పర్ బెర్త్‌కు వెళ్లడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వృద్ధులు, గర్భిణులు, వయసుపైబడిన మహిళలకు కింది బెర్త్‌ల రిజర్వేషన్ కోటా పెంచాలని రైల్వే ప్రయాణికులు కోరుతున్నారు.

TENTH Social Studies

Globalisation

2 Marks Questions

Q: Why do Government try to attract more foreign investment?

A: More foreign investment helps in increasing the economic activities. This helps in employment generation. So the Government try to attract more foreign investment.

Q: Where do MNC's setup offices and factories for production? Give reason.

A: MNC's establish offices and factories for production near the markets or places where skilled and unskilled labours are available or where factors of production is available.

Q: What are the various ways in which countries can be linked?

A: The various ways in which countries can be linked are

★ The movement of goods, services, investment and technology.

★ The movement of people between countries in search of better income, better jobs, better education.

Q: The impact of globalisation has not been Uniform. Explain the statement.

A: ★ It is benifitted to rich persons in the urban areas.

★ Some large Indian companies emerged as MNCs.

★ Thousands of small producers closed their units and met losses.

★ Many employees lost their employment and workers saw their rights erode.

Q: Why do developed countries want developing countries to liberalise their trade and investment? What do you think should the developing countries in return?

A: ★ Developed countries want developing countries to liberalise their foreign trade and foreign investment.

★ So that MNC's owned by these developed countries can expand into developing countries.

★ Developed countries with huge wealth, which is greater than the budgets of many developing countries can influence the world trade balance.

Q: Appreciate the role of WTO in promoting Globalisation.

A: W.T.O. is playing a crucial role in promoting globalisation. It promotes global business and international trade. It is the process of rapid integration of the countries. It provides a global platform to the countries for smoother solution for their problems and to establish greater free trade agreements on goods, services and technology.

Q: MNCs provide better quality products. Do you agree?

A: MNCs setup offices and factories for production in regions where they can get cheap labour and other resources.

★ The production process is divided into small parts and spread out across the globe.

★ This is done so that the cost of production is low and the MNC's can earn greater Profits giving quality products.

Q: What is the difference between foreign trade and foreign investment?

A: **Foreign trade:** It is any kind of trade (exports & imports) with other countries of the world.

Foreign investment: Private capital investment by firms of one country into those of another country is called foreign investment.

Q: What are the problems being faced by the small producers and workers by the impact of Globalisation? (2 Marks)

A: The MNC place orders for production with small producers. The products produced are sold by the MNCs under their own brand names. The MNC's have tremendous power to determine manufacturing conditions for the local producers. The History has shown the most of the local producers have failed to compete with the MNC's. So, either they have sold their units to the MNC's or have been wiped off.

ప్రతిభ

What was the previous name of WTO?

Q: Nearly all major multi nationals are American, Japanese or European such as Nike, Coca-Cola, Pepsi, Honda, Nokia. Can you guess why?

A: To start a MNC, enormous wealth is required. Only developed countries like the above can start MNC's as their wealth sometimes exceeds the entire budget of the developing countries. They are financially strong. So most of the MNC's are from America, Europe and Japan.

4 Marks Questions

Q: How has liberalisation of trade and investment policies helped the globalisation process?

A: ★ Liberalisation of trade and investment helped the Globalisation process.

★ Its policies removed many barriers and restrictions in Industrialisation.

★ Establishment of MNCs accelerated the globalisation.

★ Quality of goods increased

★ Goods and services availability is greatly increased throughout the world.

★ Due to liberalisation of trade and investment policies transport system developed well.

★ Mobile Phones, internet and computer facilities developed well.

★ We can access any information with low cost internet facilities within seconds.

Q: What were the reasons for putting barriers to foreign trade and investment by the Indian Government? Why did it wish to remove these barriers?

A: ★ To protect the producers within the country from foreign competition.

★ Industries were just coming up, with foreign competition they may not survive.

★ Foreign investment may be influence our economy.

★ Our goods quality is less than compare to foreign goods.



Writer: K. Srinivasa Rao Subject Expert

★ Around 1991, Indian government decided that the time had come for foreign competition.

★ It believed that competition would improve our goods quality.

★ Foreign technology help for us.

★ So it wished to removed these barriers.

Q: Globalisation will continue in the future. Can you imagine what the world would be like twenty years from now? Give reasons for your answer.

A: After 20 years the world would undergo a positive change with the features of the following.

★ Improved quality of products

★ More access to information technology

★ Healthy competition

★ Better living standards

★ Increased volume of output, income and employment.

The above changes are going to happen because-

★ Human resources are plenty.

★ Enterpreneurship will grow.

★ Domestic markets of all major countries will experience growth.

★ All major countries will have a broad resource and Industrial base.

Q: Elsewhere we read what may be development for one may be destructive for others. The setting of SEZs has been opposed by some people in India. Find out who are these people why are they opposing it.

A: ★ What may be development for one may be destructive for others.

★ The setting of Special Economic zones has been opposed by some people.

★ SEZs need not pay taxes for first five years

★ SEZs have flexible labour laws.

★ They have world class facilities

★ People are against SEZs as many companies which setup SEZs are not functioning well.

★ They were provided exemptions at the expense of other companies.

Q: How is information technology connected with globalisation? Would globalisation have been possible without the expansion of IT?

A: Information and communication technology has played a major role in spreading out production of service across countries.

★ The development in IT in the areas of computers Tele communications, internet have been changing rapidly.

★ Internet also allows us to send instant e -mail and talk across the world at negligible costs.

★ With the help of IT, Globalisation able to integrate of one's country's economy with world economy.

★ Globalisation would not have been possible without expansion of IT.

Q: Supposing you find two people arguing: One is saying that globalisation has hurt our country's development. The other is telling globalisation is helping India develop. How would you respond to these arguments?

A: Positive Impact

1) Increases in the volume of trade in goods and services.

2) Inflow of private foreign capital and export orientation of the economy.

3) Increases the volume of out put, income and employment

Negative impact

1) It may not help in achieving sustainable growth

2) It may lead to aggravation of income inequalities within countries.

3) Whatever may be the negative impacts of the globalisation I feel that it has now become a process which is catching the fancy of more and more nations. Hence we must become ready to accept globalisation with grace and also maximise economic gains from the world market.

1 Mark Questions

Q: What is Globalisation?

A: Globalisation is a major change that occurred across the globe in the late 20th century. This has political, cultural as well as economic dimensions.

Q: What is Arab spring?

A: Tunisia, Egypt were influenced by each other's revolutions and uprooting of dictators. This was called Arab spring in the media.

Q: Would you say Ford motors is an MNC? Why?

A: Yes, we can say Ford motors is an MNC, because its production units have spread over 26 countries of the world. This is the most important feature of an MNC.

Q: What was the previous name of WTO?

A: The previous name of WTO was GATT (General Agreement on Trade and Tariff)

Q: When was the W.T.O established?

A: The W.T.O was established on 01.01.1995

Q: How many countries are currently the members of the W.T.O.?

A: The W.T.O has 159 member countries as on 2.3.2013

Q: What is tariff?

A: A tax on a duty on imports which can be levied on physical units is called tariff.

Q: What is Privatisation?

A: Privatisation means encouraging private sector and discouraging public sector.

Q: Where is the Headquarters of W.T.O?

A: It is in Geneva - Switzerland.

Q: What is meant by MNC?

A: An MNC is a Multi National Corporation, owns and controls production in more than one nation.

Q: What is liberalisation?

A: Removing barriers or restrictions set by the Government is known as liberalisation.

Q: Why was World Trade Organisation setup?

A: The World Trade Organisation was setup to liberalise international trade.

Q: Define Economic reforms of New Economic Policy 1991.

A: The Economic Reforms of NEP 1991 was called liberalisation of trade and business.

Q: Expand I.B.R.D. and S.E.Z and IMF.

A: I.B.R.D: International Bank for Reconstruction and Development.

S.E.Z: Special Economic Zone

IMF: International Monetary Fund

Q: What is outsourcing?

A: Outsourcing means going out to a source outside the company to buy regular service.

Q: State the new strategies of New Economic Policy.

A: 1) Liberalisation

2) Privatisation

3) Globalisation

Q: Write any two impacts of liberalisation and globalisation in India?

A: 1) There are better services in communication sector.

2) Many food processing companies have taken over the market.

టీఆర్‌టీ-2017

తెలుగు (కంటెంట్)

తెలుగు సాహిత్యంలో చాలా ఉద్యమాలు వెలువడ్డా ఎక్కువగా కవిత్వోద్యమాలు సాహిత్యాన్ని ప్రభావితం చేశాయి. ఉద్యమం అంటే తీవ్రమైన ప్రయత్నం. ఇది కార్యరూపంగా కూడా ఉంటుంది. ఆధునిక ఉద్యమాల్లో జాతీయోద్యమం, భావ కవిత్వోద్యమాలు సమాంతరంగా కొనసాగాయి.

ప్రతిభ

'కిన్నెరసాని' ఎవరి ఊహా ప్రేయసి ...?



రచయిత
ద్వానా శాస్త్రి
విషయ నిపుణులు

జాతీయోద్యమ కవిత్వం

దీన్నే స్వాతంత్ర్యోద్యమం అంటారు. 'అందరూ ఒక్కటే' అనే భావమే జాతీయత. ఈ ఉద్యమం దేశభక్తితో కూడింది. ఆంగ్లేయుల పాలనకు వ్యతిరేకంగా, స్వాతంత్ర్య కాంక్షకు ప్రతిబింబంగా జాతీయోద్యమం ప్రారంభమైంది. దీనికి అనుగుణంగా తెలుగు కవులు తమ కలాలను ఝుళిపించి 'మేము సైతం' అన్నారు. తమ పాటలు, కావ్యాల ద్వారా ప్రజలను జాగృతపరిచారు. దేశభక్తిని రగిలించారు.

'భరత ఖండంబు చక్కని పాడియావు
హిందువులు లేగదూడలై ఏడ్చుచుండ
తెల్లవారను గడుసరి గొల్లవారు
పితుకుచున్నారు మూతులు బిగియగట్టి'

అనే చిలకమర్తి వారి పద్యం తెలుగువారిని ఉద్రేకపరిచింది. ఇందులో ఆంగ్లేయుల దోపిడీని అందరికీ అర్థమయ్యేలా వెల్లడించారు. చిలకమర్తివారే జైలుకు వెళ్లడం మాతృభక్తికి నిదర్శనమంటూ - 'చెరసాలల్ పృథుచంద్రశాలలెయగున్... ' అని చాటారు. రాయప్రోలు సుబ్బారావు దేశభక్తితో కూడిన పద్యాలు, గేయాలు ఎన్నో రాశారు. ఆంధ్రావళి, జడకుచ్చులు లాంటి రచనలు చేసి 'కోకిలస్వామి' అనిపించుకున్నారు. రాయప్రోలు వారి...

'ఏ దేశమేగినా ఎందుకాలిడిన
ఏ పీఠమెక్కినా ఎవ్వరెదురైన
పొగడరా నీ తల్లి భూమి భారతిని
నిలుపరా నీ జాతి నిండు గౌరవము'

గేయం నేటికీ ప్రచారంలో ఉంది.

తుమ్మల సీతారామమూర్తిని 'మహాత్ముడి ఆస్థాన కవి' అంటారు. 'తెనుగులెంక' (లెంక అంటే సేవకుడు) అనే బిరుదు సంపాదించారు. వీరి 'రాష్ట్ర గానం', 'మహాత్మకథ', 'ధర్మజ్యోతి' లాంటి రచనలు స్వాతంత్ర్యోద్యమానికి ఊపిరినిచ్చాయి.

జాతీయోద్యమంలో అంటరానితనం నిర్మూలన, ఖాదీ ఉద్యమం, ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా, మద్యపాన నిషేధం లాంటివి అంతర్భాగాలయ్యాయి. వీటి గురించి తెలుగు కవులు ప్రచారం చేశారు. అంటరానితనాన్ని తీవ్రంగా నిరసిస్తూ మంగిపూడి వేంకటశర్మ 'నిరుద్ధ భారతం' రాశారు. అస్పృశ్యతపై రాసిన తొలి ఖండ కావ్యమిది. విశ్వనాథ, తుమ్మల, దాశరథి, వానమామలై వరదాచార్యులు, పుట్టపర్తి నారాయణాచార్యులు... ఇలా ఎందరో తమ కలాలతో ఆంగ్లేయులపై నిప్పులు కురిపించారు.

'మాతలకు మాత సంకల సంపత్సమేత
మా భరతమాత'

అన్న జాషువా 'బాపూజీ', 'నేతాజీ' లాంటి ఖండ కావ్యాలే కాకుండా, 'గబ్బిలం' సగమంతా దేశభక్తిని చాటేదే. గడియారం వేంకటశేషశాస్త్రి 'శివభారతం', దుర్భాక రాజశేఖర శతావధాని 'రాణా ప్రతాపసింహ', విశ్వనాథ 'ఝూన్సీలక్ష్మి' ఆ రోజుల్లో ఉత్తేజపరిచాయి. 'జాతీయ గేయ కవిసార్వభౌమ'గా పేరొందిన గరిమెళ్ల సత్యనారాయణ రాసిన 'మాకొద్దీ తెల్లదొరతనము దేవా..' అనే 120 పంక్తుల గేయం ఆంగ్లేయులను గడగడలాడించింది. తెలుగువారిని ఉద్రేకపరిచింది. ఉన్నవ లక్ష్మీనారాయణ - మాలపల్లి, వట్టికోట ఆళ్వారుస్వామి - ప్రజల మనిషి, మహీధర రామమోహనరావు - కొల్లాయి గట్టితేనేమి, వేంకట పార్వతీశ కవులు - మాతృ మందిరం... మొదలైన నవలలు స్వాతంత్ర్య పోరాటానికి సమాయత్తం చేశాయి. దామరాజు పుండరీకాక్షుడు రాసిన 'స్వరాజ్యసోపానాలు', 'గాంధీ మహోదయం', కొప్పరపు సుబ్బారావు రాసిన 'రోషనార', వేదం వెంకట్రాయశాస్త్రి రాసిన 'ప్రతాపరుద్రీయం' లాంటి నాటకాలు మరింత దేశభక్తికి తోడ్పడ్డాయి. శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రి, గోపీచంద్, గంగినేని వెంకటేశ్వరరావు, బొల్లిముంత శివరామకృష్ణ, నెల్లూరి కేశవస్వామి మొదలైన వారంతా తమ కథల ద్వారా చైతన్యం కలిగించారు. కనుపర్తి వరలక్ష్మమ్మ 'గాంధీ దండకం' రాస్తే మంగిపూడి 'గాంధీ శతకం' రాశారు. గాంధీపై వచ్చినంత కవిత్వం మరో నాయకుడిపై రాలేదు. జాతీయ పతాకం, రాట్నం కవితా వస్తువులయ్యాయి. జాతీయ పతాకాన్ని తెలుగువాడైన పింగళి వెంకయ్య రూపొందించడం గర్వకారణం. గురజాడ 'దేశభక్తి' గేయం అంతర్జాతీయ గేయంగా ప్రశంసలు పొందింది.

జాతీయోద్యమ కవిత్వంపై ఆచార్య మద్దూరి సుబ్బారెడ్డి అక్షరాలా పరిశోధన చేసి, గ్రంథం వెలువరించారు. ఆంధ్ర రాష్ట్రోద్యమం, తెలంగాణ సాయుధ పోరాటం జాతీయోద్యమంలో భాగంగానే భావించాలి.

భావ కవిత్వోద్యమం

ఆంగ్లంలోని కాల్పనికోద్యమం భావ కవిత్వ ఉద్యమానికి మూలం. ఫ్రాన్స్, జర్మనీ, ఇంగ్లండ్ దేశాల్లో దీని ప్రభావం బాగా ఎక్కువ. 'లిరికల్ పొయెట్రీ' పేరు కూడా భావ కవిత్వానికి వాడుతున్నారు. భావ కవిత్వానికి ఆ పేరు పెట్టిన వారు గాడిచర్ల హరిసర్వోత్తమరావు. ఈ కవిత్వం 1910 లో ప్రారంభమై దాదాపు 1935 వరకు కొనసాగింది. ఆంగ్ల కవులైన జాన్సన్, షెల్లీ, వర్డ్స్‌వర్త్, కీట్స్, బైరన్, షేక్‌స్పియర్‌ల ప్రభావం తెలుగు కవులపై బాగా ఉంది. 'భావ కవిత్వం' అనే పేరుపై వాదోపవాదాలు జరిగాయి. భావం లేని కవిత్వం ఉండదు కదా! ఇందులో అస్పష్టత ఎక్కువ కాబట్టి 'అభావ కవిత్వం' అంటే సముచితంగా ఉంటుందన్నారు. 'వస్తువు, భావం, భాషలలో భావానికే ప్రాధాన్యం ఎక్కువ కాబట్టి భావ కవిత్వం అనే పేరు సమంజసమే' అన్నారు సి.నారాయణరెడ్డి.

భావ కవిత్వ లక్షణాలు:

★ ప్రకృతి ప్రీతి ★ ప్రణయారాధన
★ స్వేచ్ఛా ప్రయత్నం ★ ఆత్మాశ్రయరీతి
★ అపూర్వత లేదా అద్భుతతత్వం

డా. సి. నారాయణరెడ్డి 'ఆధునికాంధ్ర కవిత్వం - సంప్రదాయములు - ప్రయోగములు' అనే సిద్ధాంత వ్యాసంలో దేశభక్తి కవిత్వం - సంఘ సంస్కరణ కవిత్వం - స్మృతి కవిత్వం అనేవి కూడా చేర్చారు.

భావ కవిత్వంలో ప్రణయ తత్వానికే పెద్దపీట. ఇది ప్రబంధాల్లోని శృంగారం లాంటిది కాదు. భావ కవిత్వం ఉదాత్త ప్రణయానికి ప్రాధాన్యంతో వెలువడింది. స్త్రీని ఒక ఆరాధ్య దేవతగా భావిస్తారు. ప్రేయసిగా ఆదరిస్తారు. సహచరిగా గౌరవిస్తారు. రాయప్రోలు సుబ్బారావు 'తృణకంకణం' కావ్యంతో భావ కవిత్వం మొదలైంది. ఈయన 'అమలిన శృంగార సిద్ధాంతం' ప్రతిపాదించారు. ఇందులో శారీరకమైన ఆకర్షణ కంటే స్నేహ మాధుర్యం ఎక్కువ. సంయోగ శృంగారంలో కంటే వియోగ శృంగారంలో పరవశిస్తారు. ఇందులో ఆత్మాశ్రయత్వం ఉంటుంది. ఒక్కొక్క కవి ఒక్కొక్క ఊహా ప్రేయసిని ఊహించుకుంటాడు.

దేవులపల్లి కృష్ణశాస్త్రి	- ఊర్వశి
నాయని సుబ్బారావు	- వత్సల
అడవి బాపిరాజు	- శశికళ
శివశంకరశాస్త్రి	- హృదయేశ్వరి
విశ్వనాథ	- కిన్నెరసాని

దేవులపల్లి కృష్ణశాస్త్రిపై ఆంగ్ల కవి షెల్లీ ప్రభావం ఎక్కువ. అందుకని ఆయన్ను 'ఆంధ్రా షెల్లీ' అంటారు. 'కృష్ణపక్షం'లో ఆత్మాశ్రయత్వం ఎక్కువ. కవి తన అనుభవాలను, కోరికలను, బాధలను నిర్భయంగా ప్రకటిస్తాడు. భావకవిత్వంలో దేశభక్తి, స్మృతి కవిత్వాలకు చెందినవి ఉంటాయనడానికి మచ్చుకి కొన్ని: విశ్వనాథ - వరలక్ష్మీ త్రిశతి, ఆంధ్రప్రశస్తి, దువ్వూరి రామిరెడ్డి - భగ్న హృదయం, నాయని సుబ్బారావు - మాతృ గీతాలు.

భావకవులు కొత్త భావచిత్రాలు ప్రయోగించి భావ నవ్యత తీసుకువచ్చారు. 'రేయి కడుపున చీకటి ఛాయవోలె' అనేది ఇలాంటి భావ చిత్రమే. కొత్త పదబంధాలు సృష్టించారు. మూగకనులు - మంచుమంట - లేత గుసగుసలు - వలపుటాకలి మొదలైనవి.

భావ కవిత్వంపై ప్రతి విమర్శ ఎక్కువగా వచ్చింది. ఇది కవి సొంత గోడు అన్నారు. అస్పష్టత హద్దులు మీరిందన్నారు. ఏడుపుగొట్టు కవిత్వం అన్నారు. భావకవిత్వం 'అంధానుకరణ' తప్ప ఏమీలేదన్నారు. అక్కిరాజు ఉమాకాంతం అనే పండితుడు 'నేటికాలపు కవిత్వం' అనే పుస్తకంలో భావ కవిత్వంపై దుమ్మెత్తి పోశారు. భావ కవిత్వం 'పులుముడు కవిత్వం'గా నిరసించారు. ఇంత వ్యతిరేకత వెలువడినా ఆధునిక కవిత్వంలో భావ కవిత్వం ఒక వినూత్నరీతిగా నిలదొక్కుకుంది. 'కొత్తపాతల మేలు కలయికతో సంప్రదాయ ప్రయోగముల సముచిత మేళనముతో తెలుగునాట వెలుగులు చిమ్మినదీ భావకవిత్వము' అని సినారె ప్రకటించారు.

జాతీయోద్యమంలో వెలువడిన గీతాలు, కవులు

★ శ్రీగాంధీ నామం మరువాం మరువాం
సిద్ధము జైలుకు వెరువాం వెరువాం
- దామరాజు పుండరీకాక్షుడు

★ కొల్లాయిగట్టితేనేమి? మాగాంధి
కోమటై పుట్టితేనేమి?
- బసవరాజు అప్పారావు

★ గాంధీలాలీ మోహన గాంధీ లాలీ
కరుణాసాంద్రా మోహన దాస
- కనుపర్తి వరలక్ష్మమ్మ

★ దండాలు దండాలు భారతమాత
అవి అందుకొని దీవించు భారతమాత
- వడ్డాది సీతారామాంజనేయ కవి

★ జండాయెత్తర - జాతికి ముక్తిర
నిండగు శక్తిర - నిల్పర కీర్తి
- గురజాడ రాఘవశర్మ

★ పరదేశీయులు తొలగండి
ఈ భారతదేశం మా దేశం
- వానమామలై వరదాచార్యులు

భావ కవిత్వంలో వెలువడిన ముఖ్యమైన కావ్యాలు

రాయప్రోలు సుబ్బారావు	తృణకంకణం, కష్టకవుల, వనమాల
దేవులపల్లి కృష్ణశాస్త్రి	కృష్ణపక్షం, ఊర్వశి, ప్రవాసం
నాయని సుబ్బారావు	సౌభద్రుని ప్రణయయాత్ర
వేదుల సత్యనారాయణశాస్త్రి	దీపావళి
నండూరి సుబ్బారావు	యెంకి పాటలు
విశ్వనాథ సత్యనారాయణ	కిన్నెరసాని పాటలు
దువ్వూరి రామిరెడ్డి	కృషీవలుడు, వనకుమారి
పింగళి, కాటూరి	సౌందరనందం
వేంకట పార్వతీశ కవులు	ఏకాంత సేవ

భావకవులు - వారి ముఖ్యమైన కవిత్వ పంక్తులు

దేవులపల్లి కృష్ణశాస్త్రి	'ఆకులో ఆకునై పూవులో పూవునై .....' 'నవ్వీపోదురుగాక నాకేటిసిగ్గు' 'నా మరణశయ్య పరచుకున్నాను నేనె'
నాయని సుబ్బారావు	'దైవతమ నీవు, నీదు ప్రత్యక్షమునకు గడియలెంచుచునుండు భక్తుడను నేను'
నండూరి సుబ్బారావు	'గుండె గొంతుకలోన కొట్లాడుతాదిరా కూకుండనీదు కూసింతసేపు'
బసవరాజు అప్పారావు	'కోకిలా కోకిలా కూయబోకే గుండెలు బద్దలు చేయబోకే'
రాయప్రోలు సుబ్బారావు	'సరససాంగత్య సుఖవికాసములకన్న దుస్సహ వియోగభారమెమధురము సకియ'
గురజాడ అప్పారావు	'ప్రేమనిచ్చిన ప్రేమ వచ్చును ప్రేమనిలిపిన ప్రేమనిలుచును'
విశ్వనాథ సత్యనారాయణ	'జలజలా పొంగింది - బిలబిలా నడిచింది పరికిణీతొక్కాడు పదియేళ్ళకన్నిలా'

అభ్యాస ప్రశ్నలు


1. 'చెరసాలల్ పృధు చంద్రశాలలె యగున్ ....' అన్నదెవరు?
   1) రాయప్రోలు 2) గరిమెళ్ల
   3) చిలకమర్తి 4) మంగిపూడిశర్మ
2. 'మహాత్ముడి ఆస్థాన కవి'గా పేరుగాంచింది ఎవరు?
   1) తుమ్మల సీతారామమూర్తి 2) జాషువా
   3) విశ్వనాథ 4) గురజాడ
3. 'జాతీయ గేయ కవిసార్వభౌమ' ఎవరు?
   1) వానమామలై వరదాచార్యులు 2) విశ్వనాథ
   3) దాశరథి 4) గరిమెళ్ల
4. 'నిరుద్ధ భారతం' రాసిన కవి ఎవరు?
   1) కుసుమ ధర్మన్న 2) బోయి భీమన్న
   3) మంగిపూడి వేంకటశర్మ 4) ఎవరూకాదు
5. కనుపర్తి వరలక్ష్మమ్మ రచన ఏది?
   1) గాంధీ దండకం 2) గాంధీ నాటకం
   3) బాపూజీ కావ్యం 4) నేతాజీ కావ్యం
6. 'కొల్లాయి గట్టితేనేమి మా గాంధి కోమటై పుట్టితేనేమి' రాసినవారు?
   1) బసవరాజు అప్పారావు
   2) తుమ్మల సీతారామమూర్తి
   3) జాషువా 4) కాళోజీ
7. 'జాతీయోద్యమ కవిత్వం'పై సిద్ధాంత గ్రంథం రాసిందెవరు?
   1) రాయప్రోలు 2) మద్దూరి సుబ్బారెడ్డి
   3) జి.ఎన్.రెడ్డి 4) ఆరుద్ర
8. 'శ్రీగాంధి నామం మరువాం మరువాం ...' అనే గేయం రచించిన కవి ఎవరు?
   1) దామరాజు పుండరీకాక్షుడు 2) గరిమెళ్ల
   3) వడ్డాది సీతారామాంజనేయ కవి 4) ఎవరూకాదు
9. భావ కవులపై ఏ ఆంగ్ల కవి ప్రభావం ఉంది?
   1) షెల్లీ 2) కీట్స్ 3) వర్డ్స్‌వర్త్ 4) అందరూ
10. 'అమలిన శృంగార సిద్ధాంతం' అంటే ఏమిటి?
   1) దాంపత్య శృంగారం
   2) దేవతా స్త్రీల శృంగారం
   3) స్నేహపూర్వకమైన శృంగారం
   4) వియోగ శృంగారం
11. భావ కవిత్వపు కాలం ఏది?
   1) 1910–25 2) 1910–35
   3) 1915–35 4) 1900–25
12. 'శశికళ' ఎవరి ఊహా ప్రేయసి?
   1) దేవులపల్లి 2) విశ్వనాథ
   3) అడివి బాపిరాజు 4) ఎవరూకాదు
13. 'గుండె గొంతుకలోన కొట్లాడుతాదిరా ....' అన్న కవి రాసిన కావ్యం ఏది?
   1) యెంకి పాటలు 2) నీలగిరి పాటలు
   3) కిన్నెరసాని పాటలు
   4) బసవరాజు గేయ సంపుటి
14. భావ కవిత్వంలోని కొత్త పదబంధానికి ఉదాహరణ ఏది?
   1) మంచుమంట 2) వలపుటాకలి
   3) మూగకనులు 4) అన్నీ
15. 'నేటి కాలపు కవిత్వం' రచించిందెవరు?
   1) సి.ఆర్.రెడ్డి 2) దేవులపల్లి
   3) అక్కిరాజు 4) రాళ్లపల్లి అనంతకృష్ణశర్మ

సమాధానాలు

1–3	4–3	7–2	10–3	13–1
2–1	5–1	8–1	11–2	14–4
3–4	6–1	9–4	12–3	15–3.

మీ అభిప్రాయాలు పంపాల్సిన మెయిల్ ఐడీ...
pratibhadesk@eenadu.net

హాయ్! బుజ్జీ!!



ఈ పిట్టలు అపార్టుమెంట్లు కట్టేస్తాయ్!

పక్షి గూళ్లు చూసే ఉంటారు... ఏ చూరుకో చెట్లపైనో కనిపిస్తుంటాయి... గుప్పెడంతే ఉంటాయా గూళ్లు... అయితే ఓ రకమైన పక్షులున్నాయి... అవి ఏకంగా అపార్టుమెంట్లు కట్టేస్తాయి... ఆశ్చర్యపరిచే ఆ సంగతులేంటో చదివేయండి మరి!

ఓ పది, ఇరవై కుటుంబాలతో మనం అపార్టుమెంట్లు కట్టుకుంటాం. ఒకే పెద్ద భవంతిలో వాటాల్ని పంచుకుంటాం. గదులు కేటాయించుకుంటాం. ఇలా చేసేది మనమేనా? సోషల్ వీవర్ పక్షులూ చేసేస్తాయి. అయితే అపార్టుమెంట్లు అనగానే మనలా ఇసుక, సిమెంటుతో కట్టినవి కాదండోయ్... చెట్లపైన చిన్న చిన్న కర్రలు... గడ్డి ఆకులు వంటి వాటితోనే. అయితే మిగతా పక్షి గూళ్లలా ఇవి చిన్నగా ఉండవు. భారీ పరిమాణంలో ఉంటాయి. లోపల అంతరాలు అంతరాలుగా వందల సంఖ్యలో గదులుంటాయి. ఒక్కమాటలో చెప్పాలంటే బోలెడు పక్షులు కలిసి ఒకే పెద్ద పక్షి గూడుని నిర్మించుకుంటాయన్నమాట.

■ ఈ గూళ్ల కొలతలు వింటే అయ్య బాబోయ్ అనేస్తారు. ఇరవై అడుగుల వెడల్పు, పది అడుగుల ఎత్తు, వెయ్యి కిలోల బరువుతో ఉంటాయివి. 100 జంటల పక్షులుండేంత పరిమాణం ఈ గూళ్లది.



> ■ ఆశ్చర్య పరిచే సంగతి తెలుసా? చెట్లు, విద్యుత్తు స్తంభాలపై కట్టుకునే ఈ గూళ్లు గాలివానకో, వాన నీటికో అంత సులువుగా కూలిపోవట. ఏకంగా ఏళ్లకు ఏళ్లు దృఢంగా స్థిరంగా ఉంటాయట.

ఈ గూళ్లతో ఏకంగా చెట్టే పడిపోగలదు.

■ అద్భుతమైన ఈ గూటికి... ఎండిపోయిన చెట్ల కొమ్మలే సిమెంట్. మనం ఇంటిని అలంకరించుకున్నట్టే ఈ పక్షులు కూడా గూటి లోపల నిర్మాణానికి గడ్డి, దూది, ఆకులు, ఈకల్ని వాడేస్తాయి. పది అంగుళాల పొడవుతో మూడు అంగుళాల వెడల్పుతో ద్వారమూ నిర్మించుకుంటాయి. వీటికి ఎంత తెలివంటే... పాముల్లాంటి శత్రువులు లోపలికి చొరబడకుండా ముళ్లతో ప్రత్యేకఏర్పాటు చేసుకుంటాయి.

■ అంతేకాదూ... ఈ గూళ్ల మధ్యలో హాలు లాంటి విశాలమైన గది దాని చుట్టూ బోలెడు బుల్లి గదులు ఉంటాయి. వీటి ప్రత్యేకతలు ఏమిటంటే... గూడు మధ్యలోని పెద్ద గది ఉష్ణాన్ని నిలిపి ఉంచుకుంటూ రాత్రుల్లో వెచ్చగా ఉంటుంది. పగటిపూట బయట వాతవరణ ఉష్ణోగ్రత ఎక్కువగా ఉంటుందిగా... దానికి తగ్గట్టు చుట్టూ ఉన్న గదులు పగటిపూట 7 నుంచి 8 డిగ్రీల సెల్సియస్‌తో చల్లగా ఉంటాయట. ఏమైనా భలే ఏర్పాటులెండి.

■ వీటిని చూస్తే మనకే కాదూ ఇతర జాతి పక్షులకూ ముచ్చటేస్తుందేమో... అందుకే పిగ్మీ ఫాల్కన్, రెడ్ హెడ్డెడ్ ఫించెస్ వంటి పక్షులూ ఈ గూళ్లను ఎంచక్కా వాడేసుకుంటాయి.


■ ఐదున్నర అంగుళాల పొడవు, 26 నుంచి 32 గ్రాముల బరువుండే ఈ పక్షుల చిరునామా ఆఫ్రికా.

■ ఈ చిట్టిపొట్టి పిట్టలు... కీటకాలు, పురుగులు, విత్తనాల్లాంటివి తిని పొట్ట నింపుకొంటాయి. ఇవి నీటిని తాగవట. పదార్థాల నుంచే అవసరమయ్యే తేమను గ్రహిస్తాయట.

ఆణిముత్యం

మౌనంగా ఉండటం అంటే మనం ఇంకో మార్గం ద్వారా మన వాదనను కొనసాగించడమే
– చేగువేరా


అంకెల్లో బొమ్మ



నేర్చుకుందాం!

Lose = కోల్పోవడం
Loose = వదులుగా ఉన్న

దారేది?




బావిలో నీరు వేడిగా ఉంటుందేం?

ఎందుకు ఏమిటి ఎలా

ప్రశ్న: **బావిలో నీరు చలికాలంలో వేడిగా, వేసవి కాలంలో చల్లగా ఎందుకుంటుంది?**

జవాబు: నీటికున్న ఉష్ణ వాహకత్వ లక్షణం వల్ల ఈ తేడా వస్తుంది. నీటి ఉష్ణవాహకత చాలా తక్కువ. వేసవికాలంలో పగలు చాలా వేడిగా ఉంటుంది. అయినా ఆ వేడిని నీరు గ్రహించి వేడిగా కావడానికి సాయంత్రం వరకూ పడుతుంది. అందుకే వేసవి కాలంలో పగలు బావి నీళ్లు చల్లగా ఉంటాయి. రాత్రి పూట కాస్త వెచ్చగా అనిపిస్తాయి. అదే విధంగా చలికాలంలో పగటిపూట ఉన్న చల్లదనాన్ని మెల్లగా పొందుతాయి. కానీ పగటి పూట ఉన్న ఎంతోకొంత ఎండ వల్ల వచ్చిన వేడిని గ్రహించడానికి సాయంత్రం వరకూ పడుతుంది. ఆ వేడి మరుసటి రోజు పగటి పూట వరకూ అంతో ఇంతో ఉంటుంది. చలి కాలంలో రాత్రి పూట బయట ఉన్న చలి వల్ల, బావి నీటికున్న అధమ ఉష్ణ వాహకత్వం వల్ల తన దగ్గరున్న వేడిని అంత తొందరగా కోల్పోదు. అందువల్ల పగటి పూట బావి నీరు కొంత వెచ్చగా అనిపిస్తుంది. ఒక్కోసారి మనం బయట ఉన్న లోహ పదార్థాల్ని తాకి, బావిలో నీటిని తాకితే అవి వెచ్చగా, లోహపు వస్తువులు చల్లగా అనిపిస్తాయి. అందుకు కారణం లోహపు వస్తువు వేడిగా ఉందని, బావిలో నీరు చల్లగా ఉందని భావించకూడదు. మన శరీరం నుంచి వేడిని స్వీకరించేతత్వం లోహపు వస్తువులకు ఎక్కువగా ఉండటం వల్ల అవి చల్లగా, నీటికి ఆ తత్వం తక్కువగా ఉండటం వల్ల సాధారణంగా అలా అనిపిస్తాయి.




- **ప్రొ॥ ఎ.రామచంద్రయ్య,** నిట్, వరంగల్;
ఎడిటర్, చెకుముకి, జనవిజ్ఞాన వేదిక(తెలంగాణ)

సబ్జెక్ట్ ల్యాబ్ ఇంగ్లిష్

ఆంగ్ల అచ్చులైన **a, e, i, o, u** లను బొమ్మల ఆధారంగా సరైన చోట నింపితే పదాలు అర్థవంతమవుతాయి.

1) _ pple
2) s _ t
3) d _ g
4) r _ d
5) b _ nch
6) v _ n
7) b _ s
8) p _ g



జర్మనీ రాజధాని?

స్కూల్ సవాల్

1. మన దేశంలో 'సిటీ ఆఫ్ సెవెన్ ఐలాండ్స్' అని ఏ నగరాన్ని పిలుస్తారు?
2. 'రాజతరంగిణి' రాసిందెవరు?
3. జర్మనీ రాజధాని ఏది?



దారిశెట్టి సాన్వి,
కృష్ణవేణి పాఠశాల, సిర్పూర్ కాగజ్‌నగర్

జవాబులు: స్కూల్ సవాల్: 1. ముంబయి 2. కల్హణుడు 3. బెర్లిన్
సబ్జెక్ట్ ల్యాబ్ - ఇంగ్లిష్: 1-A 2-I 3-O 4-E 5-E 6-A 7-U 8-I

ధర్మదీక్షకు టీటీఎఫ్ మద్దతు

గజ్వేల్ అర్బన్, న్యూస్‌టుడే: పాత పింఛను విధానం సాధనే ధ్యేయంగా ఈ నెల 7న గజ్వేల్ పట్టణంలో నిర్వహిస్తున్న 'అయుత ధర్మ దీక్ష'కు తెలంగాణ టీచర్స్ ఫెడరేషన్(టీటీఎఫ్) మద్దతు ఉంటుందని రాష్ట్ర అధ్యక్షుడు ఎ.రాంచంద్రం తెలిపారు. సోమవారం పట్టణంలోని టీటీఎఫ్ కార్యాలయం ఆవరణలో తెలంగాణ స్టేట్ కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ యూనియన్(టీఎస్‌సీపీఎస్‌ఈయూ) ఆధ్వర్యంలో నిర్వహించనున్న 'అయుత ధర్మదీక్ష'కు సంబంధించిన గోడపత్రికలను విడుదల చేశారు. ఉద్యోగ, ఉపాధ్యాయులు పెద్దసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.



గోడపత్రికలను ఆవిష్కరిస్తున్న టీటీఎఫ్ నాయకులు

4న జిల్లా సబ్ జూనియర్ ఎంపికలు

సిద్దిపేట టౌన్: సిద్దిపేట జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 4న ఉదయం 9.30 గంటలకు జిల్లా సబ్ జూనియర్ అథ్లెటిక్స్ ఎంపికలు నిర్వహిస్తున్నట్లు జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గ్యాదరి పరమేశ్వర్, కార్యదర్శి వెంకటస్వామి తెలిపారు. పరుగుపందెం, హైజంప్, షాట్‌పుట్ పోటీలు ఉంటాయన్నారు. ఆసక్తి కలిగిన 10, 12, 14 సంవత్సరాల విభాగాల బాలబాలికలు పాల్గొనాలని సూచించారు. ప్రతిభ కనబర్చిన క్రీడాకారులు ఈ నెల 8, 9 తేదీల్లో హైదరాబాద్‌లోని గచ్చిబౌలిలో జరిగే రాష్ట్రస్థాయి సబ్‌జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో పాల్గొనాల్సి ఉంటుందన్నారు. పూర్తి వివరాలకు 97040 61543 చరవాణిలో సంప్రదించాలని సూచించారు.

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45: ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: మంగళవారం గోంగూర దానంచేస్తే ఆర్థిక విషయాలు అనుకూలిస్తాయా?, వాస్తుదోషాలు ఆరోగ్యంపై ఎలాంటి ప్రభావం చూపిస్తాయి?, 08-30: టాలీవుడ్ టైమ్, 09-00: ఈనాడు సినిమా: అమ్మో! ఒకటో తారీఖు (శ్రీకాంత్, రాశి).

మధ్యాహ్నం

12-00: తెలుగు'రుచి': ఘుమఘుమలు 'బెండకాయ కొబ్బరి వేపుడు', మీ చేతి వంట 'మలైకోఫ్తా కర్రీ', 'ఆలూకార్న్ సూప్', జస్ట్ ఎ మినిట్ 'గుమ్మడి పరోటా' తయారుచేసే విధానం, ఇంటింటి వంటింటి చిట్కాలు, 01-00: స్టార్ మహిళ: (మెగా గేమ్ షో), 02-00: అభిషేకం (డైలీ సీరియల్), 02-30: అత్తారింటికి దారేది (డైలీ సీరియల్), 03-00: సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు(విధి-2) (డైలీ సీరియల్), 03-30: ఆడదే ఆధారం (డైలీ సీరియల్).

సాయంత్రం

04-00: ఋతుగీతం (డైలీ సీరియల్), 04-30: వసంతం (డైలీ సీరియల్), 05-00: జబర్దస్త్ (రిపీట్), 06-00: ఒకరికి ఒకరు (డైలీ సీరియల్) 06-30: తేనె మనసులు (డైలీ సీరియల్)

రాత్రి

07-00: సావిత్రి (డైలీ సీరియల్), 07-30: మనసు మమత (డైలీ సీరియల్), 08-00: స్వాతిచినుకులు (డైలీ సీరియల్), 08-30: నా పేరు మీనాక్షి (డైలీ సీరియల్), 09-00: ఈటీవీ న్యూస్, 09-30: సైసై సయ్యారే: దర్శకేంద్రుడి పాటల సందడి..., 10-30: 'ఫన్' డే (స్పెషల్ కామెడీ ప్రోగ్రాం).

ఈటీవీ ప్లస్

ఉదయం 11:00 కిక్ రిపీట్

మధ్యాహ్నం

12:00 జబర్దస్త్ రిమిక్స్
01:00 అమ్మాయి క్యూటు అబ్బాయి నాటు రిపీట్
01:15 పిట్టగోడ రిపీట్
01:30 పటాస్ రిపీట్
02:00 అల్లరే అల్లరి రిపీట్
02:30 సరదాగా కాసేపు
03:00 తారక్ మామా అయ్యోరామా రిపీట్
03:30 పోవే..పోరా రిపీట్

సాయంత్రం

04:30 నా షో నా ఇష్టం రిపీట్
05:00 జిల్ జిల్ జిగా
06:00 అమృతం రిపీట్
06:30 ఎక్స్‌ప్రెస్ రాజా

రాత్రి 07:30 తారక్ మామా అయ్యోరామా
08:00 అల్లరే అల్లరి
08:30 సరదాగా కాసేపు
09:00 పటాస్
09:30 మహాతల్లి
09:45 ఫ్రూట్స్
10:00 నా షో నా ఇష్టం రిపీట్
11:00 పటాస్ రిపీట్
11:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

ఈటీవీ లైఫ్

- ★ మానస: సాఫ్ట్ స్కిల్స్ ఎవరికి ఎంత అవసరం - పార్ట్ 1 (ఉ.6:00, రా.11:30)
- ★ యోగమంత్ర (ఉ.7:00, సా.6:00, రా.10:30)
- ★ గెట్‌సెట్‌ఫిట్ (ఉ.7:30, సా.6:30, రా.10:00)
- ★ అమృతం: వండర్ వెజిటబుల్స్ (ఉ.8:00, మ.12:30, రా.8:00)
- ★ హెల్దీ & టేస్టీ (ఉ.8:30, మ.1:00, రా.8:30)
- ★ కౌంట్ యువర్ కేలరీస్ (మ.1:30)
- ★ జీవనరేఖ – విమెన్స్ హెల్త్: మహిళల్లో గుండె జబ్బులా? ఎలా అడ్డుకుందాం? (ఉ.9:30)
- ★ జీవనరేఖ – విమెన్స్ హెల్త్: స్త్రీలలో మూత్రనాళ సమస్యలా? ఎటువంటి జాగ్రత్తలు అవసరం? (మ.2:00, రా.7:00)
- ★ అంతరంగం: కొత్త సంవత్సరంలో తీసుకునే సంకల్పాలను..మీరు మధ్యలోనే వదిలేయకుండా ఉండాలంటే ఏంచేయాలి? (ఉ.10:00)
- ★ అంతరంగం: మీ పిల్లల ఫోన్లను చెక్ చేయాలనుకుంటున్నారా? మరి వారిని ఎలా మ్యానేజ్ చేయాలి? (మ.2:30, రా.9:30)
- ★ ఆరోగ్యమస్తు: 1. నూతన సంవత్సరం - ఆరోగ్య సంకల్పాలు, 2. పూర్ణాయుషుకు పోషకాహారం, 3. లాలాజలం..ఓ దివ్యౌషధం (ఉ.10:30)
- ★ ఆరోగ్యమస్తు: 1. రక్తంలో పూడికలు ఏర్పడడానికి కారణాలు, 2. మనం హోటళ్ళో తినగా మిగిలిన ఆహారాన్ని ప్యాక్ చేసి ఇంటికి తీసుకొని వెళ్లడం మంచిదేనా?, 3. శరీరంలో వాపుల వెనుక దాగున్న వాస్తవాలు (మ.3:00, రా.9:00)
- ★ డా. ఈటీవి: గుండె ఆరోగ్యం (ఉ.11:00)
- ★ డా. ఈటీవి: చర్మ సంరక్షణ (ఉ.11:15)
- ★ డా. ఈటీవి: మధుమేహం (మ.3:30, రా.7:30)
- ★ డా. ఈటీవి: ENT (మ.3:45, రా.7:45)

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: టెలీషాపింగ్ 7-00: సన్‌రైజ్ సినిమా: దొంగపెళ్ళి (శోభన్‌బాబు, విజయశాంతి) 10-00: మార్నింగ్ షో: బాలమిత్రుల కథ (మాస్టర్‌దేవానంద్, మాస్టర్ సురేంద్ర) మధ్యాహ్నం: 1-00: మాట్నీ: ఘటోత్కచుడు (ఆలీ, రోజా) సాయంత్రం: 4-00: ఈవినింగ్‌షో : హృదయం (మురళి, హీరా) రాత్రి: 7-00: ఫస్ట్‌షో: బాగ్దాద్ గజదొంగ (ఎన్టీఆర్, జయలలిత) 10-00: మై ఛాయిస్ (స్పెషల్ ప్రోగ్రాం).

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - కోడిగుడ్డు శెనగల ఛాట్ & గోధుమగడ్డి బాదం పాన్‌కేక్, ఉ.8.00, రా.9.00: బ్రేక్ ఫాస్ట్ షో - కాబూలీ చెనా ముల్లంగి పరాటా & మష్రూమ్ మఫిన్స్, ఉ.8.45: టేస్ట్ ఆఫ్ ఇండియా (పంజాబీ క్యూసైన్) - చోలే ఆలూ ఔర్ గోబీ కా టిక్కీ ఛాట్, ఉ.9.30: సూపర్ భీమ్ - గేమ్ షో, ఉ.11.00: గోరుముద్దలు - కర్డ్ అండ్ ఓట్స్ సెరియల్, ఉ.11.15, రా.8.30: డైట్ మెనూ (మైగ్రేన్ నివారణకు) - స్పినాచ్ ఎగ్ పొంగణాలు, ఉ.11.30, రా.8:00: గోదావరి నెయ్యి "బాబాయ్ హోటల్" - మటన్ దమ్ బిర్యానీ & కార్జం వేపుడు, మ.12.00, సా.5.45: టేస్ట్ ఆఫ్ ఇండియా (కర్ణాటక క్యూసైన్) - అవలక్కి ఎర్రియప్ప, మ.12.15, రా.10.15: మమ్మీస్ కిచెన్ - అరవి కబాబ్, మ.12.30, రా.8.45: సూపర్ చెఫ్ - గుమ్మడికాయ హల్వా, మ.12.45, సా.6.15: ఛాట్స్ & సూప్స్ - గుమ్మడికాయ గింజలతో సూప్, మ.1.00, సా.4.30: వావ్ ఏమి రుచి (పారిస్ క్యూసైన్) - పార్శీ ఫ్రైడ్ చికెన్ & చికెన్ కర్రీ విత్ పొటాటోస్, మ.1.30, రా.10.00: చటపట్ (అత్తమ్మ రుచుల స్పెషల్) ఇండియన్ కేక్, మ.1.45, రా.7.30: ట్రెండీ ట్రీట్స్ - స్టఫ్‌డ్ ఎగ్ విత్ చికెన్ & చాక్లెట్ ఎక్లైర్స్, మ.2.15: మటన్‌తో మస్తీ మస్తీ - పెరుగు మర్చీ మటన్ బిర్యానీ & కాజు మటన్ ఫ్రై, మ.2.30, సా.6.00: మంత్రా డిటర్జెంట్ సోప్ "చోటా షెఫ్" - ఉల్లి పునుగులు, మ.2.45, రా.10.30: ఎట్‌హోమ్ - మ్యాంగో స్క్వాష్ & గ్లాసీ రంచ్ డ్రెస్సింగ్, మ.3.30: ఆహారవీధిలో - ప్రముఖ రెస్టారెంట్‌లో.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360 ⁰, 08-30 యువ (రి), 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి!, మధ్యాహ్నం: 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360 ⁰, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ, సాయంత్రం: 04-00 ఘంటారావం, 04-30 తీర్థ యాత్ర: శ్రీ లక్ష్మీనారాయణ దేవాలయం, మధురవాడ, విశాఖపట్నం, 5-00 ఘంటారావం, 05-30 కమర్షియల్ స్లాట్, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, రాత్రి: 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360 ⁰, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 బీబీసీ ప్రపంచం, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి.

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రి), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360 ⁰, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్, 10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి!, మధ్యాహ్నం: 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360 ⁰, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 తీర్థ యాత్ర: శ్రీ గోదారంగనాథస్వామి ఆలయం, ఎదులాబాద్, మేడ్చల్ జిల్లా, సాయంత్రం: 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ, 05-00 ఘంటారావం, 05-30 కమర్షియల్ స్లాట్, 06-00 ఘంటారావం, 06-30 జైకిసాన్, రాత్రి: 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి!, 08-00 ఈటీవీ 360 ⁰, 09-00 ఈటీవీ న్యూస్, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 బీబీసీ ప్రపంచం, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి.

ఏ ఛానల్లో ఏముంది.. 02-01-2018

SVBC ఉదయం: 05-30 తిరుప్పావై - గోదాస్తుతి, 06-30 శుభోదయం నిత్యపూజలివిగో, 07-00 విష్ణు సహస్రనామస్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు (అష్టాదళ పాదపద్మారాధన సేవ), 08-00 శతమానంభవతి, 08-30 పూజకు వేళాయె - ఆంజనేయ స్వామి, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీతమాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు - కన్నడ, 10-30 లైవ్ శ్రీపద్మావతి అమ్మవారికల్యాణం - తిరుచానూరు, 11-30 స్పెషల్ న్యూస్ +ఆముక్తమాల్యద, మధ్యాహ్నం:12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణుసహస్ర నామామృతం + లైవ్ డోలోత్సవం, 02-00 లైవ్ ఆర్జిత బ్రహ్మోత్సవం, 02-30 లైవ్ వసంతోత్సవం, 03-00 భగవద్గీత - బాలవికాసం, 03-30 అద్భుత ఆలయాలు - మురుడేశ్వర్ (రిపీట్), సాయంత్రం: 04-00 శ్రీదేవీ కటాక్షం, 04-30 విలువలు - విజ్ఞానం, 05-00 లైవ్ ఎస్.డి.సేవ - తిరుమల + స్పెషల్ న్యూస్ + ఆళ్వార్ శ్రీసూక్తి, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, రాత్రి: 07-30 లైవ్ ఘంటానాదం + శ్రీనివాసగద్యం + శివపంచాక్షరి + లింగాష్టకం, 08-00 లైవ్ అధ్యయనోత్సవాలు - భక్తిచైతన్యం, 08-30 మల్లికార్జున సుప్రభాతం - చాగంటి, 09-00 ఆలయదర్శనం - గుహ్య అగస్త్యేశ్వరస్వామి ఆలయం, 09-30 శివమహాపురాణం - శ్రీసామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 శ్రీరామ రసవాహిని - సాటులూరి గోపాలకృష్ణమాచార్యులు.

భక్తి TV ఉదయం: 06-00 శ్రీ లలితాసహస్రం, 06-30 హనుమాన్ చాలీసా, 07-00 అర్చన, 07-30 శ్రీ కనకధారాస్తోత్రం 08-00 పుణ్యక్షేత్రం, 08-30 ఆరుద్ర దర్శనం (లైవ్), 11-00 ధర్మ సందేహాలు, సాయంత్రం: 04-30 పుణ్యక్షేత్రం, 05-00 శ్రీ కనకధారాస్తోత్రం, 05-30 హనుమాన్ చాలీసా, 06-00 శ్రీ లలితాసహస్రం, రాత్రి: 07-00 భక్తి విశేషాలు, 07-30 అమృత కలశం 08-00 ఆరుద్ర దర్శన మహోత్సవం 08-30 శ్రీమద్భగవద్గీత, 09-00 దుర్గాసప్తశతి 09-30 మహా భారత పాత్రలు, 10-00 ధర్మ సందేహాలు, 10-30 భక్తి విశేషాలు, 11-00 గోదామృతం.

ZEE తెలుగు ఉదయం: 07-00 టెలిషాపింగ్, 07-30 శుభోదయం, 08-30 సినిమా: చందమామ, 11-30 వారెవా, మధ్యాహ్నం: 12-00 రారండోయ్ వేడుకచేద్దాం, 01-00 బతుకు జట్కా బండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం రిపీట్, 03-30 కళ్యాణ వైభోగం రిపీట్, సాయంత్రం: 04-00 డ్రామా జూనియర్స్ రిపీట్, 05-00 జై కృష్ణా ముకుంద మురారి, 05-30 కుంకుమభాగ్య, 06-00 పక్కింటమ్మాయి, 06-30 పున్నాగ, రాత్రి: 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్ద మందారం, 08-00 దట్ ఈజ్ మహాలక్ష్మీ, 08-30 ఎవరే నువ్వు మోహిని 09-00 కళ్యాణ వైభోగం, 09-30 ముత్యాల ముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 నా కోడలు బంగారం (రిపీట్).

maa ఉదయం: 06-30 సిల్వర్ స్క్రీన్, 07-00 హరహర మహాదేవ, 08-00 రాశి ఫలాలు దినఫలం, 08-30 జానకి రాముడు, 09-00 సినిమా: పోకిరి, మధ్యాహ్నం: 12-00 కోడలా కోడలా కొడుకు పెళ్లామా, 12-30 చిన్నారి పెళ్లి కూతురు, 01-00 కుంకుమపువ్వు (రిపీట్), 01-30 చూపులు కలిసిన శుభవేళ, 02-00 కార్తీక దీపం, 02-30 సినిమా: లీడర్, సాయంత్రం: 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 అగ్నిసాక్షి, రాత్రి: 07-00 లక్ష్మీ కల్యాణం, 07-30 కార్తీకదీపం, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమ పువ్వు, 09-00 సుందరకాండ, 09-30 పవిత్ర బంధం, 10-00 నీలికలువలు, 10-30 స్టార్ మా పరివార్ అవార్డ్స్.

GEMINI ఉదయం: 06-00 టెలీషాపింగ్, 07-00 అమృతకలశం, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం (రిపీట్), 08-30 సినిమా: నేనున్నాను, 11-30 నాగిని 2 (రిపీట్), మధ్యాహ్నం: 12-00 నువ్వు నాకు నచ్చావ్ (రిపీట్), 12-30 చక్రవాకం, 01-00 నందిని (రిపీట్), 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి, 02-30 షిరిడి సాయి, 03-00 సినిమా: శంభో శివ శంభో, 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, రాత్రి: 07-00 నాతిచరామి, 07-30 జై జై వినాయక, 08-00 మాతృదేవోభవ, 08-30 శనీశ్వరుని దివ్యచరిత్ర, 09-00 నందిని, 09-30 జూలకటక, 10-30 సినిమా: మిస్టర్ ఫర్‌ఫెక్ట్.

HBO ఉదయం: 06-00 స్నిచ్, 07-54 రాక్ ఆఫ్ ఏజెస్, 09-53 టీనేజ్ మ్యుటెంట్ నింజా టర్టిల్స్: ఔట్ ఆఫ్ ది షాడోస్, 11-52 300: రైజ్ ఆఫ్ యాన్ అంపైర్, మధ్యాహ్నం: 01-24 బ్యాట్‌మ్యాన్ వర్సెస్ సూపర్‌మ్యాన్: డాన్ ఆఫ్ జస్టిస్.

ఉపాధిహామి ద్వారా కూరగాయల సాగు



సకాలంలో వర్షాలు కురవక రైతులు పంటలు సాగు చేయలేకపోతున్నారు. ఉపాధి అవకాశాల కోసం ఇతర ప్రాంతాలకు వలస వెళుతున్నారు. గ్రామీణ ప్రజలకు ఉపాధి కల్పించడానికి మహాత్మాగాంధీ జాతీయ ఉపాధిహామి పథకం ద్వారా కూరగాయల పెంపకానికి రుణాలు అందిస్తున్నారు. దీంతో ప్రజలకు తమ గ్రామంలోనే ఉపాధి పొందుతూ ఆర్థికంగా ఎదిగే అవకాశం ఏర్పడుతుంది.

నిబంధనలు: రైతులు కూరగాయల పందిళ్లు వేసుకోవడానికి అర ఎకరం పొలం ఉండాలి. దానికి బోరు నీటివసతి ఉండాలి. ఉపాధిహామి జాబ్‌కార్డు ఉండి, ఏడాదిలో కనీసం ఇరవై రోజులు పనిచేసి ఉండాలి. బోరు ఉన్నట్లు ధ్రువపత్రం, ఆధార్‌కార్డు, పట్టాదారు పాసు పుస్తకం, రెండు ఫోటోలతో ఉపాధిహామి కార్యాలయంలో సంప్రదించాలి.

అర ఎకరంలో పందిరి వేయడానికి 110 రాతి కడీలు, 8 క్వింటాళ్ల ఇనుప వైరు అవసరం. కడీలు పాతడం, పందిరి వేయడం వంటి వాటికి రూ.1.13 లక్షలు ఖర్చవుతుంది. వీటిని పూర్తి రాయితీకింద 3 విడతల్లో చెల్లిస్తారు. వివరాలకు స్థానిక ఎంపీడీవో, ఉపాధిహామి కార్యాలయాల్లో సంప్రదించాలని నర్సాపూర్ ఎంపీడీవో శ్రవణ్‌కుమార్ తెలిపారు.

సాగు సులభం: కూరగాయల సాగుకు నీటి అవసరం ఎక్కువగా ఉండదు. ఎకరా వరి సాగుకు అవసరమయ్యే నీటితో సుమారు 4 ఎకరాల వరకు కూరగాయలు సాగుచేసే అవకాశం ఉంటుంది. ఆరుతడి పంటలుగా వీటిని పెంచవచ్చు. కాకర, బీర, సోర, టమాట, గుమ్మడి, చిక్కుడు వీటితోపాటు ఇతర పంటలను అంతర పంటలుగా సాగు చేసుకునే అవకాశం ఉంది.

– న్యూస్‌టుడే, నర్సాపూర్ రూరల్

రబీ మొక్కజొన్నలో చీడల నివారణ

రబీలో సాగుచేసిన మొక్కజొన్నలో పలు చీడపీడలు ఆశించి నష్టపరుస్తున్నాయి. వాటిని సకాలంలో గుర్తించి తగునివారణ చర్యలు చేపడితే మంచి దిగుబడులు సాధించవచ్చని కేవీకే శాస్త్రవేత్త ఎస్.నర్సింహారెడ్డి సూచించారు. మొక్కజొన్నకు పూతకు ముందు నుంచి గింజ పోసుకునే వరకు నీటి తడులు అందించాలి. మొక్కజొన్నలో రసం పీల్చే పురుగులు, కాండం తొలిచే పురుగులు ఎక్కువగా ఆశిస్తున్నాయి.

కాండం తొలిచే చారల పురుగు: ఇవి లార్వా దశలో ఆకుముడతలో దాగి ఉండి ఆకులోని పచ్చని భాగాన్ని తిని నష్టం కల్గిస్తాయి. తర్వాత దశలో కాండం అడుగుభాగాన చేరి కాండాన్ని తొలిచి రంధ్రం చేస్తాయి.

గులాబీ రంగు పురుగు: ఇది ఆకుల పత్రహరితాన్ని గోకి తినడం వల్ల ఆకులు పలుచగా మారతాయి. పెరిగిన లార్వా కాండానికి రంధ్రం చేసి మొవ్వు భాగాన్ని తిని మొక్క చనిపోయేటట్లు చేస్తుంది. ఈ పురుగుల నివారణకు పురుగాశించిన మొక్కలను పీకి నాశనం చేయాలి. మోనోక్రోటోఫాస్ 1.6 మి.లీ., లీటరు నీటికి కలిపి మొక్క మొలిచిన 15 రోజుల్లోపు పిచికారి చేయాలి. ఉధృతి ఎక్కువగా ఉంటే 30 రోజుల తర్వాత ఆకు సుడుల్లో కార్బోఫ్యూరాన్ 3జీ గుళికలను వేయాలి.

రసం పీల్చే పురుగు: 25 నుంచి 30 రోజుల పైబడిన పైరుపై పేనుబంక నల్లి ఆశించి దిగుబడులను తగ్గిస్తాయి. వీటి తల్లిపురుగులు మొక్క ఎదిగే భాగాల నుంచి, ఆకుల నుంచి రసం పీల్చడం వలన ఆకులు లేత పసుపు రంగుకు మారి మొక్కలు గిడసబారి పోతాయి. ఇవి విసర్జించే తేనెలాంటి జిగురు పదార్థంపై నల్లని బూజు ఏర్పడి కిరణజన్య సంయోగక్రియకు ఆటంకం కలుగుతుంది. వీటి నివారణకు ఎసిఫేట్ 1.5 మి.లీ. లేదా మోనోక్రోటోఫాస్ 1.6 మి.లీ. లేదా డైమిథోయేట్ 2 మి.లీ, లీటరు నీటికి చొప్పున కలిపి పైరుపై పిచికారి చేయాలి.

మొవ్వుతొలిచే పురుగు: ఈ పురుగుల వల్ల 90 శాతం పంటకు నష్టం కలిగే ప్రమాదం ఉంది. ఈగ ఆకు అడుగు భాగాలలో తెల్లని, సన్నటి పొడవాటి గుడ్లను విడివిడిగా పెడుతుంది. ఈ గుడ్లు 3 రోజుల్లో పొదిగి పిల్లపురుగు మొవ్వు భాగం నుంచి మొక్కలోకి ప్రవేశించి తినడం వలన మొవ్వు ఎండిపోతుంది. ఎండిన మొవ్వులను పీకితే తేలికగా వస్తాయి. నివారణకు కార్బోఫ్యూరాన్ 3జి గుళికలను మొవ్వు తొలిచే ఈగ నివారణకు చాళ్లలో విత్తేటపుడు ఒక మీటరు కు 2 గ్రాముల చొప్పున వాడాలి.

కంకినల్లి: పూతదశ నుంచి గింజలు గట్టిపడే దశవరకు కంకినల్లి బెడద ఎక్కువగా ఉంటుంది. పసుపుపచ్చ రంగులో ఉన్న వందల కొద్దీ నల్లులు కంకిని ఆశించి రసం పీల్చి నష్టపరుస్తాయి. గింజలు కట్టక 10-80 శాతం నష్టం జరుగుతుంది. గాలిలో తేమ ఎక్కువగా ఉన్నపుడు నల్లిసోకిన కంకులపై బూజు తెగులు ఎక్కువగా రావడానికి అవకాశం ఉంది. దీని నివారణకు కార్బరిల్ 5 శాతం పొడి మందును ఎకరానికి 8 కిలోల చొప్పున కంకులపై చల్లాలి.

– న్యూస్‌టుడే, గరిడేపల్లి

మెరిసిన ప్రఫుల్

☛ శ్రేయస్ కళాశాల ముందంజ ☛ స్ప్రైట్ ఈసీసీ కప్- 2017

ఈనాడు, హైదరాబాద్: సాయి ప్రఫుల్ (65 నాటౌట్; 38 బంతుల్లో 7x4, 1x6) రాణించడంతో స్ప్రైట్ ఈనాడు ఛాంపియన్ క్రికెట్ (ఈసీసీ) కప్-2017లో శ్రేయస్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ కళాశాల ముందంజ వేసింది. సోమవారం డానియెల్ మైదానంలో జరిగిన మ్యాచ్‌లో శ్రేయస్ కళాశాల 36 పరుగుల ఆధిక్యంతో వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాలపై విజయం సాధించింది. టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ చేసిన శ్రేయస్ జట్టు 10 ఓవర్లలో ఒక వికెట్‌కు 107 పరుగులు చేసింది. బదులుగా వివేకానంద కళాశాల 10 ఓవర్లలో 4 వికెట్లకు 71 పరుగులే చేయగలిగింది. వేద డిగ్రీ కళాశాలకు వాకోవర్ లభించింది.



ఆదిల్ (3/5)

సతీశ్, నవీన్ విజృంభణ: సతీశ్ (4/4), నవీన్ (3/3) విజృంభించడంతో డానియెల్ మైదానంలో జరిగిన మ్యాచ్‌లో భారత్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాల 89 పరుగుల ఆధిక్యంతో సిద్ధార్థ డిగ్రీ అండ్ పీజీ కళాశాలపై పైచేయి సాధించింది. సోమవారం జరిగిన ఈ మ్యాచ్‌లో మొదట బ్యాటింగ్ చేసిన భారత్ కళాశాల 10 ఓవర్లలో 3 వికెట్లకు 103 పరుగులు చేసింది. విశాల్ (42; 24 బంతుల్లో 4x4) ప్రతిభ కనబరిచాడు. అనంతరం సిద్ధార్థ కళాశాల 8.1 ఓవర్లలో 9 వికెట్లకు 14 పరుగులే చేసింది. సతీశ్, నవీన్ 7 వికెట్లు తీసి జట్టుకు విజయాన్ని అందించారు.

సాయికుమార్ ఆల్‌రౌండ్ నైపుణ్యం: సాయికుమార్ (50; 23 బంతుల్లో 5x4, 3x6) ఆల్‌రౌండ్ నైపుణ్యం కనబరచడంతో ప్రసాద్ మైదానంలో జరిగిన మ్యాచ్‌లో గురునానక్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ 55 పరుగుల ఆధిక్యంతో మహాత్మ గాంధీ లా కళాశాలపై గెలుపొందింది. టాస్ నెగ్గి తొలుత బ్యాటింగ్ చేసిన గురునానక్ కళాశాల 10 ఓవర్లలో 4 వికెట్లకు 110 పరుగులు సాధించింది. బదులుగా మహాత్మ గాంధీ కళాశాల 10 ఓవర్లలో 6 వికెట్లకు 55 పరుగులు చేసింది. సాయికుమార్ (2/2) బౌలింగ్‌లోనూ రాణించాడు.



సాయి ప్రఫుల్ (65 నాటౌట్)

★ **సీనియర్స్:** ★ **ఎంఎల్ఆర్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్‌మెంట్:** 63/6 (సాయినాథ్ 13, పార్థసాయి 11, అభిలాష్ 2/17, సాయికుమార్ 2/15, రవినాయక్ 2/13), **అరోరాస్ సైంటిఫిక్ టెక్నలాజికల్ రీసర్చ్ అకాడమీ:** 66/0 (సాయికుమార్ 24, అభిలాష్ 26), ★ **సిద్ధార్థ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ:** 71/8 (అభిలాష్‌కుమార్ 18, సాయివర్ధన్ 2/17, సాయికిరణ్ 2/9, రుఫుస్ 2/15), **సెయింట్ పీటర్స్ ఇంజినీరింగ్ కళాశాల:** 46 (ధన్‌రాజ్ 14, ఆదిల్ 3/5, రవిచంద్ర 2/14, నవీన్ 2/3), ★ **లయోలా అకాడమీ:** 101/6 (సంజయ్ 29, మైకెల్ 16, కార్తీక్‌రెడ్డి 15, అశోక్ 3/18, సామంత్ 1/22, అఖిల్ 1/16), **మహాత్మ గాంధీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ:** 89/2 (మనీష్ 39, అభిలాష్ 19, కార్తీక్ 1/7, అన్వర్ 1/11), ★ **జేఎన్‌టీయూ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్:** 93/5 (ప్రణీత్ 17, హేమంత్ 12 నాటౌట్, వినీత్ 11), **శ్రీదత్త గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్స్:** 69 (రోహిత్ 19, కిరణ్ 2/8, వినీత్ 2/7, సచిన్ 2/12), ★ **శ్రీచైతన్య క్యాంపస్:** 50/6 (గంగేష్ 13, హరేందర్ 2/12), **శ్రీదత్త ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ సైన్స్:** 51/3 (శివుడు 24 నాటౌట్, రిజ్వాన్ 2/10), ★ **అవంతి కళాశాల:** 67/5 (బీర్‌బల్ 21, సల్మాన్ 16, విష్ణు 2/9), **ఓయూ కాలేజ్ ఆఫ్ లా:** 64 (దేబాంషు 19, పాండు 3/8, సల్మాన్ 3/9), ★ **స్ఫూర్తి డిగ్రీ కళాశాల:** 97/7 (వరుణ్‌రెడ్డి 15, సందీప్ 14, నిసార్ 2/15, రవితేజ 2/18), **ఐఎస్ఓ డిగ్రీ కళాశాల:** 71/6 (రవితేజ 23, వరుణ్‌రెడ్డి 2/16), ★ **గురునానక్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ:** 110/4 (సాయికుమార్ 50, అక్షయ్ 15, భరతేందు 10, వినాయక్‌రావు 1/28), **మహాత్మ గాంధీ లా కళాశాల:** 55/6 (అల్తాఫ్ 12, మోహనకృష్ణ 11 నాటౌట్, సాయికుమార్ 2/2, రాహుల్ 1/3), ★ **భారత్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ:** 103/3 (విశాల్ 42, నవీన్ 29, సాయికుమార్ 1/22), **సిద్ధార్థ డిగ్రీ అండ్ పీజీ కళాశాల:** 14/9 (సతీశ్ 4/4, నవీన్ 3/3, సాయికిరణ్ 1/0), ★ **శ్రేయస్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్:** 107/1 (సాయి ప్రఫుల్ 65 నాటౌట్, చైతన్య 18, నరేశ్‌యాదవ్ 1/15), **వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాల:** 71/4 (ఫణీంద్ర 18 నాటౌట్, రంజిత్ 1/3, విజయ్‌కాంత్ 1/7), ★ **అర్జున్ కాలేజ్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్:** 55/3 (రాజు 19 నాటౌట్, భరత్ 1/3), **వెస్లీ పీజీ కళాశాల:** 56/3 (అక్షయ్ 27 నాటౌట్, ప్రవీణ్ 2/14)



శ్రేయస్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ జట్టు గెలుపు సంబరం



వెస్లీ పీజీ కళాశాల విజయోత్సాహం

నూతన సంవత్సరారంభం..

వైకుంఠపురం కిటకిట



ఆలయంలో లడ్డూల తయారీ

సంగారెడ్డి, మున్సిపాలిటీ: వైకుంఠపురం దేవాలయం భక్తులతో కిటకిటలాడింది. కొత్త సంవత్సరం తొలి రోజు కావడంతో జిల్లా నుంచే కాకుండా వివిధ జిల్లాల నుంచి భక్తులు సోమవారం భారీగా తరలివచ్చారు. ఉదయం నుంచే భక్తుల తాకిడి ఎక్కువగా ఉండటంతో అందుకు అనుగుణంగా దేవాలయ కమిటీ సభ్యులు ఏర్పాట్లు చేశారు. రెండు కి.మీ. మేర భక్తులు బారులు తీరారు. దర్శనానికి రెండు గంటల సమయం పట్టింది. గోవింద నామ స్మరణతో ఆలయం మార్మోగింది.



ఉత్సవమూర్తికి అలంకరణ



ఆవరణలో చిన్నారుల సందడి



యువతుల ఆధ్యాత్మికత..



ప్రదర్శనలోని పుస్తకాలను పరిశీలిస్తూ...

సేవలను మెరుగుపరుస్తాం: సీపీ

సిద్దిపేట టౌన్: సిద్దిపేట పోలీసు కమిషనరేట్ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. పోలీసు కమిషనరేట్‌లో విధులు నిర్వర్తిస్తున్న అధికారులు, సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపిన సీపీ శివకుమార్ కేక్ కోశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలని సూచించారు. ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా పని చేయాలన్నారు. ఇప్పటివరకు హోంగార్డు నుంచి అధికారుల వరకు అందరూ కష్టపడి పని చేయడంతో కమిషనరేట్‌కు మంచి పేరు వచ్చిందన్నారు. 2018 సంవత్సరంలో అదే స్ఫూర్తితో మరింత సాంకేతికతను ఉపయోగించి కమిషనరేట్‌ను ముందంజలో నిలపాలన్నారు. సామాజిక పోలీసింగ్‌లో భాగంగా డీజీపీ సూచించిన లక్ష్యాన్ని చేరుకోవాలన్నారు. అనంతరం పలువురు అధికారులు, సిబ్బంది కమిషనర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. తరువాత మందపల్లి ఏఆర్ హెడ్‌క్వార్టర్స్ వద్ద ఏఆర్ సిబ్బందితో కలిసి కేక్ కోశారు. అదనపు డీసీపీ నర్సింహారెడ్డి, అదనపు సీపీ బాపురావు, ఏసీపీలు, సీఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

త్రుటిలో తప్పిన ప్రమాదం

ములుగు: రజీవ్ రహదారిపై ఆదివారం రాత్రి త్రుటిలో ఘోర రోడ్డు ప్రమాదం తప్పింది. ములుగు ఎస్సై వీరన్న తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. రాత్రి ఒంటి గంట ప్రాంతంలో కరీంనగర్ నుంచి హైదరాబాద్ వైపు లారీ వెళ్తున్న సమయంలో వంటిమామిడి వైపు నుంచి వచ్చిన కారు హఠాత్తుగా ములుగు బస్టాండు వద్ద నర్సంపల్లి వైపు తిరిగింది. దీంతో లారీ కారును డీ కొట్టి పక్కనే ఉన్న ఇంటిలోకి దూసుకెళ్లడంతో ఇల్లు దెబ్బతింది. అక్కడే ఉన్న విద్యుత్తు స్తంభం విరిగిపోయింది. ఈ ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు గాయపడ్డారు. విషయం గమనించి ఇంట్లో నిద్రిస్తున్న వారు ప్రాణ భయంతో పరుగులు తీశారు.

ఇన్‌ఛార్జి కమిషనర్‌గా లక్ష్మీనారాయణ

సంగారెడ్డి మున్సిపాలిటీ, న్యూస్‌టుడే: పురపాలక సంఘం ఇన్‌ఛార్జి కమిషనర్‌గా పట్టణ ప్రణాళిక విభాగం అధికారి లక్ష్మీనారాయణకు బాధ్యతలు అప్పగించారు. ప్రస్తుతం ఉన్న కమిషనర్ కుమారస్వామి ఉద్యోగ విరమణ చేయడంతో టీపీవోకు బాధ్యతలు ఇచ్చారు. వారం రోజుల్లో కొత్త కమిషనర్ నియామకం అయ్యే అవకాశం ఉందని పురపాలక సంఘం వర్గాలు తెలిపాయి.

మంజీరా నీటి వృథా

లీకులకు మరమ్మతులు కరవు


కల్పగూర్ శివారులో..


అంగడిపేటలో..

నీరు జీవకోటికి ప్రాణాధారం. మంజీరా జలాలు అటే జిల్లా ప్రజలకే కాదు.. జంట నగరాల ప్రజలకు ఎంతో ఇష్టం. అలాంటి నీటిని సరఫరా చేసే పైపులైన్లు సరిగా లేకపోవడంతో లీకేజీలతో తాగునీరు వృథా అవుతోంది. సంగారెడ్డి మండలం కల్పగూర్ శివారులోని మంజీరా ప్రాజెక్టు, సదాశివపేట మండలం పెద్దాపూర్ నుంచి హైదరాబాద్‌కు తాగునీరు సరఫరా అవుతోంది. ఏ గ్రామంలో చూసినా మంజీరా పైపుల లీకేజీలు దర్శనమిస్తున్నాయి. సరైన సామర్థ్యంతో పైపులు లేకపోవడం, సిబ్బంది వెంటనే స్పందించి లీకులకు మరమ్మతులు చేపట్టకపోవడం సమస్యగా మారింది. పరిస్థితి ఇలాగే కొనసాగితే వేసవిలో నీటి ఇక్కట్లు తప్పవని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంగారెడ్డి, సదాశివపేట మండలాల పరిధిలో నీటి లీకేజీలకు సంబంధించిన చిత్రాలు ఇవి.. **– న్యూస్‌టుడే, సంగారెడ్డి అర్బన్**


గంజిగూడెం సమీపంలో..


సదాశివపేట మండలం పెద్దపూర్ శివారులో..

సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా


కాలమానిని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే చింతా ప్రభాకర్

సదాశివపేట: ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానని సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ అన్నారు. సోమవారం ఎస్‌టీయూ ఆధ్వర్యంలో రూపొందించిన కాలమానిని క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు కల్పిస్తామన్నారు. కార్యక్రమంలో ఎస్‌టీయూ జిల్లా అధ్యక్షుడు సయ్యద్‌సాబేర్, ప్రధానకార్యదర్శి రమేశ్‌కుమార్, నాయకులు రహిమాన్, గోపాల్‌రావు, లక్ష్మణ్, రమణ ప్రకాశ్, ప్రతాప్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

సదాశివపేట: సదాశివపేట పట్టణ పరిధిలోని జాతీయ రహదారిపై చెరువు వద్ద ఆదివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మరణించారు. సదాశివపేట సీఐ సురేందర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రమైన రాయికోడ్ గ్రామానికి చెందిన ఈశ్వరప్ప(44) అందోలు గ్రామంలోని బంధువుల వేడుకల్లో పాల్గొనేందుకు ద్విచక్ర వాహనంపై వెళ్లారు. వేడుకల అనంతరం రాత్రి గ్రామానికి తిరిగి వెళ్తుండగా పట్టణ పరిధిలోని చెరువు వద్ద ఎదురుగా వస్తున్న మోటార్ సైకిల్ ఢీకొట్టడంతో ఈ ప్రమాదం జరిగిందన్నారు. ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఈశ్వరప్పను 108 సిబ్బంది చికిత్స కోసం సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మరణించారన్నారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామన్నారు.

సమాన పనికి సమాన వేతనమివ్వాలి

కంది, న్యూస్‌టుడే: పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని సీఐటీయూ మండల కార్యదర్శి ఖాజా డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని సీఐటీయూ కార్యాలయంలో సోమవారం సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశంలో ఖాజా మాట్లాడుతూ పంచాయతీ కార్మికులకు కనీస వేతనాలు అమలు చేసి, ఈఎస్ఐ, పీఎఫ్ లాంటి సౌకర్యాలు కల్పించాలన్నారు. సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, ప్రభుత్వం కార్మికుల శ్రమను దోచుకుంటుందన్నారు. కార్మికుల సమస్యలు పట్టించుకోకుంటే ఆందోళనలు చేపడతామన్నారు. కార్యక్రమంలో హన్మంత్, సుదర్శన్, శ్రీనివాస్, క్రిష్ణ, శివ, మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఖాజా

ప్రజా సమస్యల పరిష్కారానికి పోరుబాట

సంగారెడ్డి టౌన్: ప్రజా సమస్యలపై పోరుబాట నిర్వహిస్తామని టీమాస్ ఫోరం జిల్లా కార్యవర్గ సభ్యులు సాయిలు పేర్కొన్నారు. సోమవారం స్థానిక కేవల్ కిషన్ భవన్‌లో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈనెల 2 నుంచి 23 వరకు గ్రామాల్లో సమస్యలపై సర్వేలు నిర్వహిస్తామని తెలిపారు. సమస్యల పరిష్కారం కోసం మండల పరిషత్తు కార్యాలయాల ఎదుట ధర్నాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. తాగునీరు, పారిశుద్ధ్య నిర్వహణ లోపంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నా పట్టించుకునేవారు కరవయ్యారని ఆరోపించారు. ఇప్పటికైనా స్పందించాలని లేకపోతే ఉద్యమాన్ని ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు కృష్ణ, శ్రీధర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సాయిలు

కనీస వేతనాలకు పోరాటం

సంగారెడ్డి టౌన్, న్యూస్‌టుడే: కనీస వేతనాల సవరణ కోసం ఉద్యమాన్ని ఉద్ధృతం చేస్తామని బీఎంఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం స్థానిక జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో 10 సంవత్సరాల క్రితం ఉన్న కనీస వేతనాల జీవోలను ఇప్పటికీ సవరించకపోవటం అన్యాయమన్నారు. ప్రభుత్వం స్పందించి జీవోలను సవరించాలని కోరారు. కార్యక్రమంలో బీఎంఎస్ సంఘటన కార్యదర్శి విజయ్, తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న మోహన్‌రెడ్డి

హలో ఈనాడు



సమస్యలను తెలియజేయాల్సిన ఫోన్‌నెంబర్లు

సంగారెడ్డి అర్బన్	: 80085 73233
సంగారెడ్డి పురపాలకం	: 80085 73235
సంగారెడ్డి పట్టణం	: 80085 73236
సదాశివపేట	: 80085 73237
కొండాపూర్	: 80085 73239

న్యూస్‌టుడే, సంగారెడ్డి మున్సిపాలిటీ

★ **సమస్య:** శాంతి నగర్ నుంచి నాల్‌సాబ్‌గడ్డ రోడ్డులో నెల రోజులుగా మంచినీళ్ల లీకేజీ అవుతున్నాయి. అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదు. తక్షణమే స్పందించి సమస్య పరిష్కరించాలి.

– శ్రీనివాస్, స్థానికుడు

సమాధానం: లీకేజీల మాట వాస్తవం. మరమ్మతులు చేయిస్తున్నాం.

– సుమంత్, పురపాలక ఏఈ

★ **సమస్య:** నారాయణరెడ్డి కాలనీలో రోడ్డుపై ఉన్న గోతులు ప్రమాదకరంగా మారాయి. వీటిని పూడ్చాలని అధికారులకు విన్నవించినా స్పందించడం లేదు. సమస్యను వెంటనే పరిష్కరించాలి.

– హన్మంతు, స్థానికుడు

సమాధానం:పరిశీలించి గోతులు పూడ్చేలా చర్యలు తీసుకుంటాం.

– హనుమంతరావు నాయక్, పురపాలక డీఈఈ

ఆధ్యాత్మికం

సంగారెడ్డి మున్సిపాలిటీ: ★ స్థానిక నవరత్నాలయంలోని సుబ్రమణ్య స్వామి దేవాలయంలో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహిస్తామని దేవాలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఉదయం 7 గంటల నుంచి అభిషేకాలు, ప్రత్యేక అలంకరణలు జరుగుతాయని పేర్కొన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

★ సంగారెడ్డి పరిధిలోని గణేష్‌గడ్డ వద్ద ఉన్న గణపతి మందిరంలో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహిస్తామని దేవాలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఇక్కడ 108 ప్రదక్షిణలు చేయడం ప్రత్యేకత.

★ అంబేద్కర్ మైదానం ముందున్న గంగారం నివాసంలో మంగళవారం ఉదయం 11 గంటలకు అయ్యప్ప స్వామి మహాపడిపూజ నిర్వహిస్తున్నట్లు గురుస్వామి శ్రీశైలం గౌడ్ తెలిపారు. అయ్యప్ప భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

బాధలు తెలుసుకొని.. భరోసా ఇవ్వాలని..!



సంగారెడ్డి మండలం చింతల్‌పల్లిలోని వసతి గృహాన్ని సోమవారం రాత్రి సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థుల నుంచి వివరాలు సేకరించిన అనంతరం అక్కడే.. వారితో కలిసి నిద్రించారు.

- ఈనాడు, సంగారెడ్డి

తెరపై ఈనాడు

★ రుక్మిణి - ఎంసీఏ
★ సితార - హలో
★ నటరాజ్ - 2 కంట్రీస్

–న్యూస్‌టుడే, సంగారెడ్డి మున్సిపాలిటీ

సంగారెడ్డి

సంపు శుద్ధి ప్రక్రియ ముమ్మరం

ఖాజీపల్లి, జిన్నారం: గడ్డపోతారం- ఖాజీపల్లి పారిశ్రామికవాడల మధ్య జిల్లెల వాగులో పీసీబీ సంపు శుద్ధి ప్రక్రియ వేగవంతంగా సాగుతోంది. ఇప్పటికే సంపులోకి వ్యర్థ జలాలు రాకుండా అడ్డుకట్ట వేసి కాలుష్య జలాలను ఈటీపీలకు తరలిస్తున్నారు. ఇక మట్టితో కూడా వ్యర్థాలను కూడా సంపు నుంచి బయటకు తీశారు. పై భాగం నుంచి వచ్చే వ్యర్థాలను కట్టడి చేయటానికి చర్యలు చేపట్టారు.

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు


శాంతి నగర్‌లో ముగ్గులు వేస్తున్న మహిళలు


రాక్ చర్చిలో కేక్ కోస్తూ..


తారా వాకర్స్ క్లబ్ సభ్యుల ఆధ్వర్యంలో..

సదాశివపేట: నియోజక వర్గం ప్రజలకు అవసరమైన సేవలందిస్తానని సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ అన్నారు. సోమవారం నూతన సంవత్సరం పురస్కరించుకొని తన క్యాంపు కార్యాలయంలో కేక్ కోసారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటూ వారి సమస్యలు పరిష్కరిస్తానన్నారు. ప్రజలందరు సురక్షితంగా ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు చింతాగోపాల్, భిక్షపతి, నాయకులు సుభాష్, చిన్న, అక్బర్‌హుస్సేన్, సత్యనారాయణ, సాయికుమార్, వీరేశం, ప్రకాశ్, మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.

సంగారెడ్డి మున్సిపాలిటీ: పట్టణంలో నూతన సంవత్సర వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఉదయం మహిళలు ఇళ్ల ముందు రంగురంగుల ముగ్గులు వేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. తారా వాకర్స్‌క్లబ్ ఆధ్వర్యంలో తారా కళాశాల వద్ద కేక్‌ను కోశారు. కార్యక్రమంలో అధ్యక్షుడు లింగాగౌడ్, కార్యదర్శి అంజయ్య, సభ్యులు మాణయ్య, తదితరులు పాల్గొన్నారు.


ఉత్సవాల్లో పాల్గొన్న మహిళలు

భక్తులతో కిటకిటలాడిన ఆలయాలు

సంగారెడ్డి మున్సిపాలిటీ: నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని పట్టణంలోని పలు దేవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. కొత్త బస్టాండ్ ముందు ఉన్న వీరభద్ర స్వామి దేవాలయంలో భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. దేవాలయ అర్చకులు జంగం శివకాంత్ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు జరిగాయి. మధ్యాహ్నం ఒంటి గంటకు ప్రత్యేక హారతి కార్యక్రమం దేవాలయ గౌరవ అధ్యక్షుడు సంగుబాబు ఆధ్వర్యంలో జరిపించారు. ప్రశాంత్ నగర్‌లోని సాయిబాబా దేవాలయంలోనూ పూజలు చేశారు. బొబ్బిలికుంటలోని సంతోషిమాత ఆలయంలో భక్తుల తాకిడి ఎక్కువగా కనిపించింది. దేవాలయ అర్చకులు శివశంకర్ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. విల్లాలి సన్నిధి ఆధ్వర్యంలో శివాజీనగర్‌లోని రేవంత్ నివాసంలో అయ్యప్ప స్వామి పూజ నిర్వహించారు.

సదాశివపేట: సదాశివపేట పట్టణంలోని చర్చిలో సోమవారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా పాస్టర్ డానియెల్‌రాజ్ ఆధ్వర్యంలో కేక్ కోసారు. నూతన సంవత్సరంలో ప్రజలందరు సుఖ సంతోషాలతో ఉండాలని ప్రార్థించారు.

చర్చిలో నూతన సంవత్సర సంబరాలు

కంది: మండల కేంద్రమైన పాత కందిలోని సెవంతు అడ్వెంటేజ్ చర్చిలో క్రిష్టియన్ సోదరులు సోమవారం చర్చిలో ప్రార్థనలు చేశారు. మతపెద్దల ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. ప్రజలు సుఖ సంతోషాలతో గడపాలని ప్రార్థించారు. అనంతరం కేక్ కోసారు. కార్యక్రమంలో జెల్లా మధు, నాగరాజ్, శివ, సునీల్, క్రాంతి, నవీన్, పవన్ తదితరులు పాల్గొన్నారు.


వీరభద్ర స్వామికి ప్రత్యేక అలంకరణ


ఆలయంలో భక్తుల సందడి


సాయిబాబా ఆలయంలో పూజలు


పాత కంది చర్చిలో..

కాలమానిని ఆవిష్కరణ


కార్యక్రమంలో పాల్గొన్న ఉప సభాపతి పద్మా దేవేందర్‌రెడ్డి, తదితరులు

సంగారెడ్డి మున్సిపాలిటీ: తెలంగాణ పీఆర్టీయూ జిల్లా శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సరం కాలమానిని, దైనందినిని ఉప సభాపతి పద్మా దేవేందర్‌రెడ్డి సోమవారం హైదరాబాద్‌లోని తన నివాసంలో ఆవిష్కరించారు. పదో తరగతిలో మంచి ఫలితాలు వచ్చేలా కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఆ సంఘం సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు లచ్చిరెడ్డి, మెదక్ జిల్లా అధ్యక్షుడు సంజీవయ్య, నాయకులు కృష్ణారెడ్డి, సంజీవరెడ్డి, మురళీధర్, మోహన్‌రెడ్డి, అంజిరెడ్డి, హైదర్ హుస్సేన్, గోపాల్ పాల్గొన్నారు.

టీఎస్‌యూటీఎఫ్ ఆధ్వర్యంలో..


సంగారెడ్డి మున్సిపాలిటీ: సావిత్రిబాయిపూలే జయంతి జనవరి 3న జాతీయ ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించాలని టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి టి.లక్ష్మారెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం సంఘ భవనంలో నూతన సంవత్సర కాలమానిని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక స్పృహ కలిగిన సంఘంగా బాలికల విద్యాభివృద్ధికి కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బి.సాయిలు, కోశాధికారి శ్రీనివాసరావు, ఉపాధ్యక్షుడు కాశీనాథ్, కార్యదర్శులు ఏసప్ప, నరేష్, అశోక్, వీరారెడ్డి, జ్ఞానమంజరి, తదితరులు పాల్గొన్నారు.


కాలమానిని ఆవిష్కరిస్తున్న టీఎస్‌యూటీఎఫ్ నాయకులు

జన్మదిన వేడుకలు

వట్‌పల్లి: వీరశైవ లింగాయత్ సమాజం జిల్లా గౌరవ అధ్యక్షుడు పల్వట్ల జగదీశ్వర్ పుట్టిన రోజు సందర్భంగా సోమవారం మండలానికి చెందిన పలువురు వీరశైవ లింగాయత్ సమాజం నాయకులు కలిసి గజమాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీశైలం, అరవింద్, విశ్వాస్, ప్రభాకర్, వీరప్ప, నందకుమార్ తదితరులు ఉన్నారు.

కొనసాగుతున్న పనులు.. తీరనున్న ఇబ్బందులు


ప్రహరీ నిర్మాణం


సీసీ రహదారి పనులు


హరితహారంలో నాటిన మొక్కలు

న్యూస్‌టుడే, సంగారెడ్డి టౌన్

జిల్లా కేంద్రమైన సంగారాడ్డిలోని ఐటీఐ కళాశాలకు విశాలమైన స్థలం ఉంది. సరైన వసతులు లేకపోవటంతో విద్యార్థులకు ఇబ్బందులు తప్పడం లేదు. కళాశాల భవనం, ట్రేడ్‌లకు సంబంధించిన వర్క్‌షాప్ శిథిలావస్థకు చేరింది. ప్రహరీ సక్రమంగా లేకపోవటంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. అంతర్గత రహదారులు కూడా అధ్వానంగా మారాయి. దీంతో విద్యార్థులు అవస్థలు పడాల్సి వస్తోంది. ఇకమీదట వారి ఇబ్బందులు దూరం కానున్నాయి. ప్రభుత్వం రూ.2 కోట్లు మంజూరు చేయటంతో పనులు కొనసాగుతుండటమే దీనికి కారణం. ప్రహరీ నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయి. అంతర్గత సీసీ రహదారుల నిర్మాణ పనులు కూడా ప్రారంభించారు. వర్క్‌షాప్ మరమ్మతుల పనులు కూడా పూర్తయితే విద్యార్థులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు చాలా వరకు దూరమవుతాయి. జహీరాబాద్‌లో ఐటీఐ భవనం లేకపోవటంతో అక్కడి విద్యార్థులు కూడా ఇక్కడే చదువుతున్నారు. వీరితో కలిపి మొత్తం 505 మంది విద్యార్థులు సంగారెడ్డి ఐటీఐలో చదువుతున్నారు. ప్రహరీ నిర్మాణం పూర్తయితే హరితహారంలో భాగంగా నాటిన మొక్కలకు కూడా రక్షణగా ఉంటుంది.

గీతం విద్యార్థులకు అవార్డు

పటాన్‌చెరు, న్యూస్‌టుడే: పటాన్‌చెరు మండలం రుద్రారం గ్రామం గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయానికి చెందిన విద్యార్థులు ఏర్పాటు చేసిన ఇంజినీర్స్ వితౌట్ బోర్డర్స్ (ఈడబ్ల్యూ బీ) విభాగానికి అవార్డు అందజేశారు. ఇటీవల హైదరాబాద్ మల్లారెడ్డి కళాశాలలో ఈడబ్ల్యూబీ అఖిల భారత బాధ్యులు భరత్ మహరాజ్, అశోక్ అగర్వాల్‌లు అవార్డును అందజేశారని అదనపు ఉపకులపతి శివప్రసాద్ తెలిపారు.

అందోలు



హలో ఈనాడు

సమస్యలను తెలియజేయాల్సిన ఫోన్ నంబర్లు

పుల్కల్:	80085 73240
జోగిపేట, టౌన్:	80085 73242,
జోగిపేట :	80085 73541
రాయికోడ్:	80085 73243
మునిపల్లి:	80085 73244
టేక్మాలు:	80085 73246
రేగోడు:	80089 02845
అల్లాదుర్గం:	80089 02844

జోగిపేట, న్యూస్‌టుడే:

సమస్య: అన్నసాగర్ గ్రామ శివారులో ఉన్న వంతెనపై ఏర్పాటు చేసిన పిట్ట గోడకు ఒకవైపు బీటలు వారాయి. ఎప్పుడు కూలుతుందో తెలియని పరిస్థితి నెలకొంది. **-సురేష్, జోగిపేట**

సమాధానం: ఈ విషయం మా దృష్టికి వచ్చింది. త్వరలో మరమ్మతులు చేస్తాం.

-రామకృష్ణ, జేఈఈ, ఎన్‌హెచ్

సమస్య: మండల పరిధిలోని డాకూర్ గ్రామానికి వెళ్లే మార్గం ఎర్రకుంట సమీపంలోని రహదారిపై ఏర్పడిన గొయ్యి ప్రమాదకరంగా మారింది. ర.భ.శాఖ అధికారులు స్పందించి గుంతను పూడ్చి వేయాలి.

-రాంకిషన్, డాకూర్

సమాధానం: తమ సిబ్బందితో పరిశీలించి గుంతను పూడ్చివేస్తాం. **-రాము, ఏఈ, ర.భ.శాఖ**

సమస్య: రోళ్లపాడ్ గ్రామంలో ప్రాథమిక పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన విద్యుత్తు నియంత్రిక చుట్టూ రక్షణ కంచెను ఏర్పాటు చేయకపోవడంతో ప్రమాదకరంగా మారింది. అధికారులు స్పందించి వెంటనే కంచె ఏర్పాటు చేయాలి. **-మల్లయ్య, రోళ్లపాడ్**

సమాధానం: రెండు, మూడు రోజుల్లో కంచెను ఏర్పాటు చేస్తాం. **-నాగరాజు, ఏడీఏ, జోగిపేట**

పల్లె వినతులు

మాసానిపల్లి: మాసానిపల్లి- పోతిరెడ్డిపల్లి గ్రామాల మధ్యన గల ప్రధాన రహదారిపై నిర్మించిన కల్వర్టు వద్ద రహదారి ఎత్తుపల్లాలుగా మారింది. దీని వలన వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతుంది. విషయాన్ని సంబంధిత శాఖ అధికారులకు చెప్పినా పట్టించుకోవడం లేదని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు దృష్టిసారించి తగు చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

కొటాల: కొటాల గ్రామంలోని పలు విద్యుత్తు స్తంభాలు శిథిలావస్థకు చేరాయి. కొన్నింటికి సిమెంటు పెచ్చులూడిపోయి అందులోని ఇనుప చువ్వలు బయటకు వచ్చాయి. కొన్నేమో ఓ పక్కకు ఒరిగిపోయాయి. వీటి వలన తీగలు కిందకు వచ్చి పలు చోట్ల ప్రమాదకరంగా మారాయి. వీటన్నింటిని బాగు చేయించాలని ఆ గ్రామస్థులు కోరుతున్నారు.

డాకూరు: డాకూరు గ్రామం నుంచి ఎర్రారం గ్రామం వరకు మంజూరైన బాహ్యవలయ రహదారి అసంపూర్తిగా నిలిచిపోయింది. దీని వలన ఆ దారి నుంచి ప్రయాణించే ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు.

తాలెల్మ: తాలెల్మ గ్రామంలోని మఠానికి వెళ్లే రహదారి కాలువపై నిర్మించిన కల్వర్టు ప్రమాదకరంగా మారింది. కల్వర్టుకు ఇరువైపులా ఎలాంటి పిట్ట గోడలను నిర్మించలేదు. దీని వలన రాత్రి సమయంలో ఎదురెదురుగా ఏవైనా వాహనాలు వస్తే దానిపై నుంచి కిందకు పడిపోయే ప్రమాదం ఉందని తాలెల్మ గ్రామస్థులు తెలిపారు. అధికారులు స్పందించి కల్వర్టుకు ఇరువైపులా పిట్టగోడలు నిర్మించాలని వారు కోరుతున్నారు.

తెరపై ఈనాడు

జోగిపేట:	శ్రీ వెంకటేశ్వర	: ఎంసీఏ
సంగారెడ్డి:	నటరాజ్	: టైగర్ జిందా హై
రుక్మిణి		: ఎంసీఏ
	సితార	: హలో

- జోగిపేట టౌన్, న్యూస్‌టుడే:

విహారయాత్రలో విద్యార్థులు

జోగిపేట టౌన్, న్యూస్‌టుడే: స్థానిక నెహ్రూ స్మారక ప్రభుత్వ డిగ్రీ కళాశాల, సీఆర్ఎన్ఎం మహిళా డిగ్రీ కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం విజ్ఞాన విహారయాత్రకు తరలివెళ్లారు. ఈ యాత్రను కళాశాల ఎన్‌సీసీ అధికారి, అధ్యాపకుడు ఆకుల వెంకటేశం పచ్చజెండా ఊపి ప్రారంభించారు. రెండు కళాశాలల నుంచి సుమారు 100 మంది విద్యార్థులు వెళుతున్నట్లు ఆయన తెలిపారు.

సమస్యల దర్పణం

నీటి తొట్టిని వినియోగంలోకి తీసుకురండి

టేక్మాల్: మండల కేంద్రమైన టేక్మాల్‌లోని మార్కెట్ ఆవరణలో ఉన్న పశువుల నీటి తొట్టి నిరుపయోగంగా ఉండడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మార్కెట్ ఆవరణలో ప్రతి వారంలో ఒక రోజు వారాంతపు సంత జరుగుతుంది. సంతకు పశువులు క్రయ విక్రయాలకు వస్తుంటాయి. నీటి తొట్టి నిరుపయోగంగా ఉండడంతో పశువులకు నీటి సమస్య తలెత్తుతుందని రైతులు తెలిపారు. ఈ విషయమై టేక్మాల్ సర్పంచి వరలక్ష్మిని వివరణ కోరగా నిరుపయోగంగా ఉన్న తొట్టికి పైపులైన్ చెడిపోయింది. త్వరలో సమస్యను పరిష్కరిస్తామన్నారు.


నిరుపయోగంగా నీటి తొట్టి

సమస్యను పరిష్కరించాలి

టేక్మాల్: మండల కేంద్రమైన టేక్మాల్ దర్గా వద్ద చేతి పంపు గుంత ప్రమాదకరంగా ఉందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దర్గా వద్ద నీటి కోసం గతంలో చేతి పంపు ఏర్పాటు చేశారు. గత వేసవిలో చేతి పంపు చెడిపోయింది. అప్పటి నుంచి ఇప్పటి వరకు బాగు చేయకుండా వదిలేశారు. దీంతో ప్రమాదం పొంచి ఉంది. నూతన చేతి పంపును ఏర్పాటు చేయించాలని స్థానికులు కోరుతున్నారు. ఈ విషయమై టేక్మాల్ ఈఓ మాణిక్యంను వివరణ కోరగా సమస్యను వెంటనే పరిష్కరిస్తామన్నారు.


నోరు తెరచిన చేతి పంపు గుంత

నిర్మించినా .. నిరుపయోగం

టేక్మాల్: మండల కేంద్రమైన టేక్మాల్‌లోని 5వ వార్డులో ఉన్న మినీ ట్యాంకు పని చేయకపోవడంతో నీటి సమస్య ఎదురవుతుందని స్థానిక కాలనీ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు. ఈ విషయమై ఈవో మాణిక్యంను వివరణ కోరగా బోరు చెడిపోవడంతో సమస్య తలెత్తింది. సమస్యను పరిష్కరిస్తామన్నారు

వృథాగా మారిన ట్యాంకు →



ఈనాడు కథనానికి స్పందన

గుంతపై కప్పు ఏర్పాటు

టేక్మాల్: మండల కేంద్రమైన టేక్మాల్ శివారులో ఉన్న శ్మశానవాటిక వద్ద నీటి కోసం గతంలో చేతి పంపును ఏర్పాటు చేశారు. చేతి పంపు చెడిపోవడంతో పంపును తొలగించారు. ఈ సమస్యపై ఇటీవల 'ఈనాడు' లో 'నోరు తెరచిన బోరు' అనే శీర్షికతో కథనం ప్రచురితం అయింది. ఈ విషయమై టేక్మాల్ ఎంపీడీఓ విష్ణువర్ధన్ స్పందించి చేతి పంపు బోరు గుంతపై కప్పును ఏర్పాటు చేయించారు. దీంతో స్థానికులు సంతోషం వ్యక్తం చేశారు.


చేతి పంపుపై కప్పు ఏర్పాటు చేస్తూ...

తారురోడ్డు లేక ప్రయాణికుల అవస్థలు

పెద్దలోడి(మునిపల్లి): మండల పరిధిలోని పెద్దలోడి మీదుగా రాయికోడ్ మండలం హస్నాబాద్ గ్రామానికి వెళ్లే మట్టి రహదారిని పదేళ్ల క్రితం కంకర వేసి మెటల్‌రోడ్డుగా మార్చినప్పటికీ తారు వేయకపోవడంతో గుంతలు ఏర్పడ్డాయి. దీంతో రాకపోకలు సాగించే వాహనదారులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇరు మండలాలకు చెందిన ప్రజలు తారురోడ్డు కోసం పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ప్రతిపాదనలు పంపించామని అధికారులు చెప్పడం తప్ప చేసేది ఏమీ లేదని వాహనదారులు అంటున్నారు. సంబంధిత అధికారులు దృష్టి సారించి తారు రోడ్డు నిర్మాణానికి కృషి చేయాలని కోరుతున్నారు.


పెద్దలోడి - హస్నాబాద్ వెళ్లే రహదారి

కనీస వేతనాలకు పోరాటం

సంగారెడ్డి టౌన్, న్యూస్‌టుడే: కనీస వేతనాల సవరణ కోసం ఉద్యమాన్ని ఉద్ధృతం చేస్తామని బీఎంఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు మోహన్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం స్థానిక జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో 10 సంవత్సరాల క్రితం ఉన్న కనీస వేతనాల జీవోలను ఇప్పటికీ సవరించకపోవటం అన్యాయమన్నారు. ప్రభుత్వం స్పందించి జీవోలను సవరించాలని కోరారు. కార్యక్రమంలో బీఎంఎస్ సంఘటన కార్యదర్శి విజయ్, తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న మోహన్‌రెడ్డి

సమాన పనికి సమాన వేతనమివ్వాలి


సమావేశంలో మాట్లాడుతున్న ఖాజా

కంది, న్యూస్‌టుడే: పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని సీఐటీయూ మండల కార్యదర్శి ఖాజా డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని సీఐటీయూ కార్యాలయంలో సోమవారం సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశంలో ఖాజా మాట్లాడుతూ పంచాయతీ కార్మికులకు కనీస వేతనాలు అమలు చేసి, ఈఎస్ఐ, పీఎఫ్ లాంటి సౌకర్యాలు కల్పించాలన్నారు. సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, ప్రభుత్వం కార్మికుల శ్రమను దోచుకుంటుందన్నారు. కార్మికుల సమస్యలు పట్టించుకోకుంటే ఆందోళనలు చేపడతామన్నారు. కార్యక్రమంలో హన్మంత్, సుదర్శన్, శ్రీనివాస్, క్రిష్ణ, శివ, మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

కూరగాయల ధరలు

జోగిపేట టౌన్, న్యూస్‌టుడే: స్థానిక కూరగాయల మార్కెట్‌లో సోమవారం కూరగాయల ధరలు కిలో ఒక్కొంటికి రూపాయల్లో...టమాటా 10, గోబీగడ్డ 60, గోబీ పువ్వు 60, ఆలుగడ్డ 30, ఉల్లిగడ్డ 40, గోరుచిక్కుడు 40, బెండకాయ 40, వంకాయ 40, దొండ 40, బీర 80, దోస 40, చామగడ్డ 40, సోర 40, కాకర 60, బెంగళూర్ మిర్చి 40, నిమ్మకాయలు రూ.10 (10), పాలకూర రూ.10 (3కట్టలు), తోటకూర రూ.10 (4కట్టలు), గోంగూర రూ.10 (6కట్టలు), కొత్తిమీర, కరివేపాకు, పుదీన రూ.5 చొప్పున విక్రయించారు.

అందోలు

ఘనంగా జన్మదిన వేడుకలు

వట్‌పల్లి, న్యూస్‌టుడే: వీరశైవ లింగాయత్ సమాజం జిల్లా గౌరవ అధ్యక్షుడు పల్వట్ల జగదీశ్వర్ పుట్టిన రోజు సందర్భంగా సోమవారం మండలానికి చెందిన పలువురు వీరశైవ లింగాయత్ సమాజం నాయకులు కలిసి గజమాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీశైలం, అరవింద్, విశ్వాస్, ప్రభాకర్, వీరప్ప, నందకుమార్ తదితరులు ఉన్నారు.

ఉత్సాహంగా నూతన సంవత్సర వేడుకలు

రాయికోడ్: నూతన సంవత్సర వేడుకలను యువతీ యువకులు ఆదివారం రాత్రి ఘనంగా నిర్వహించారు. రాత్రి 12గంటలు చేరుకోగానే కేకులను కోసి పరస్పరం నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలుపుకొన్నారు. యువకులు కేరింతలు, నృత్యాలతో ఉత్సాహంగా వేడుకలను నిర్వహించారు. అదేవిధంగా సోమవారం రాయికోడ్‌లోని భవన నిర్మాణ రంగ కార్మికులు సైతం సంఘం వార్షికోత్సవం, నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకుని వేడుకలు చేపట్టారు. స్థానిక ఎస్సై మహేశ్వర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై కేకును కోసి పలువురికి పంచారు. కార్యక్రమంలో ఖాలేద్‌పటేల్, విఠల్, లక్ష్మయ్య, మోహన్ తదితరులు ఉన్నారు.

వట్‌పల్లి, న్యూస్‌టుడే: మండలంలోని ఆయా గ్రామాల్లో నూతన సంవత్సర వేడుకలను ప్రజలు ఘనంగా జరుపుకొన్నారు. యువకులు, చిన్నారులు స్వీట్లు పంచుకొని ఆనందం వ్యక్తం చేశారు.

అల్లాదుర్గం, న్యూస్‌టుడే: మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో నూతన సంవత్సర వేడుకలను ప్రజలు నిర్వహించారు. ఉదయం పూట కేకు కోసి, ఒకరికొకరు కలుసుకొని శుభాకాంక్షలు తెలుపుకొన్నారు. చిన్నారులు, మహిళలు ఇళ్ల ముందు రంగురంగుల ముగ్గులు వేసి కొత్త ఏడాదికి స్వాగతం పలికారు. తెరాస విద్యార్థి విభాగం అందోల్ నియోజకవర్గ బాధ్యులు నాగరాజు, అల్లాదుర్గం అసెంబ్లీ నియోజకవర్గ సాధన సమితి అధ్యక్షులు బ్రహ్మం, విద్యార్థి విభాగం అధ్యక్షులు లతీఫ్ తదితరులు స్థానిక జడ్పీటీసీ మమతకు పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు.



ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం అందిస్తున్న తెరాస యువత విభాగం అధ్యక్షుడు రవీంద్రగౌడ్



రాయికోడ్‌లో: కేకును కోస్తున్న ఎస్సై మహేశ్వర్‌రెడ్డి

జోగిపేట టౌన్, న్యూస్‌టుడే : స్థానిక కృష్ణవేణి పాఠశాలలో సోమవారం కొత్త సంవత్సర వేడుకలతోపాటు ఫుడ్ ఫెస్టివల్ పోటీలను నిర్వహించారు. ఈ పోటీలో చిన్నారులు వివిధ రకాల పిండి వంటకాలు, తీపి పదార్థాలు, వెజ్ బిర్యానీ, కేకులను తయారు చేసి ప్రదర్శనలో ఉంచారు. అనంతరం వాటిని విక్రయించారు. రుచికరమైన వంటకాలను తయారు చేసిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ బహుమతులను పాఠశాల ప్రిన్సిపల్ సుభాష్ వారికి అందించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, పోషకులు పాల్గొన్నారు.

జోగిపేట, న్యూస్‌టుడే: అందోలు ఎమ్మెల్యే పి. బాబూమోహన్‌కు తెరాస యువత విభాగం నాయకులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. జోగిపేట పట్టణ శాఖ తెరాస యువత అధ్యక్షుడు రవీంద్రగౌడ్ ఆధ్వర్యంలో సోమవారం పలువురు నాయకులు హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే ఇంటికి వెళ్లి ఆయనకు పుష్పగుచ్ఛం, స్వీట్లను అందించి శుభాకాంక్షలు తెలిపారు.

మునిపల్లి: మండలంలోని ఆయా గ్రామాల్లో యువకులు, చిన్నారులు నూతన సంవత్సరం వేడుకలను ఆదివారం రాత్రి ఘనంగా నిర్వహించారు. గ్రామాల్లో రాత్రి 9గంటల నుంచి విందులు, వినోదాలలో యువకులు మునిగితేలారు. మునిపల్లి, పెద్దచెల్మెడ, తాటిపల్లి, కంకోల్, బుధేరా, చిన్నచెల్మెడ, లోనికలాన్, ఖమ్మంపల్లి, మల్లికార్జునపల్లి, బుసారెడ్డిపల్లి, లింగంపల్లి, అంతారం గ్రామాల్లో పురవీధుల్లో తిరుగుతూ మిత్రులకు కొత్త ఏడాది శుభాకాంక్షలు తెలిపారు. సాంఘిక సంక్షేమ, కస్తూర్బా పాఠశాల విద్యార్థినులు కేకులు కోసి నూతన సంవత్సర సంబురాలు చేసుకున్నారు.

టేక్మాల్: టేక్మాల్ మండలంలోని అన్ని గ్రామాల్లో నూతన సంవత్సర వేడుకలు ప్రజలు నిర్వహించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు మండల పరిధిలోని ఆయా దేవాలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. టేక్మాల్‌లోని చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఆదివారం రాత్రి నుంచి యువకులు గ్రామాల్లోని ప్రధాన కూడలిల వద్ద నృత్యాలు చేస్తూ.. కేకులు కోసి నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు.

జోగిపేట, న్యూస్‌టుడే: నూతన సంవత్సరం మొదటి రోజున సోమవారం పట్టణంలోని ఆలయాలన్నీ భక్తులతో కిటకిటలాడాయి. ముఖ్యంగా శ్రీ జోగినాథ స్వామి, షిర్డీసాయిబాబా, శ్రీ సత్యసాయి బాబా, హనుమాన్ ఆలయాలు భక్తులతో నిండిపోయాయి. భక్తులు ఆయా ఆలయాల్లో భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు. జోగినాథ స్వామిని దర్శించుకునేందుకు భక్తులు వరుస కట్టారు.



వట్‌పల్లి: ముగ్గులకు రంగులు వేస్తున్న చిన్నారులు



టేక్మాల్ చర్చిలో ప్రార్థనలు చేస్తూ...



అల్లాదుర్గం: నూతన సంవత్సర ముగ్గు వేసిన చిన్నారి



జడ్పీటీసీ మమతకు శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు



జోగిపేట: వివిధ రకాల పిండి వంటలను ప్రదర్శించిన చిన్నారులు



శ్రీ జోగినాథ స్వామి ఆలయం వద్ద వరుస కట్టిన భక్తులు



మునిపల్లిలో...

కాలమానిని ఆవిష్కరణ

సంగారెడ్డి మున్సిపాలిటీ: తెలంగాణ పీఆర్టీయూ జిల్లా శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సరం కాలమానిని, దైనందినిని ఉప సభాపతి పద్మా దేవేందర్‌రెడ్డి సోమవారం హైదరాబాద్‌లోని తన నివాసంలో ఆవిష్కరించారు. పదో తరగతిలో మంచి ఫలితాలు వచ్చేలా కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఆ సంఘం సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు లచ్చిరెడ్డి, మెదక్ జిల్లా అధ్యక్షుడు సంజీవయ్య, నాయకులు కృష్ణారెడ్డి, సంజీవరెడ్డి, మురళీధర్, మోహన్‌రెడ్డి, అంజిరెడ్డి, హైదర్ హుస్సేన్, గోపాల్ పాల్గొన్నారు.

టీఎస్‌యూటీఎఫ్ ఆధ్వర్యంలో..

సంగారెడ్డి మున్సిపాలిటీ: సావిత్రిబాయిపూలే జయంతి జనవరి 3న జాతీయ ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించాలని టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి టి.లక్ష్మారెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం సంఘ భవనంలో నూతన సంవత్సర కాలమానిని ఆవిష్కరించారు.

కొనసాగుతున్న పనులు.. తీరనున్న ఇబ్బందులు



ప్రహరీ నిర్మాణం



సీసీ రహదారి పనులు



హరితహారంలో నాటిన మొక్కలు

న్యూస్‌టుడే, సంగారెడ్డి టౌన్

జిల్లా కేంద్రమైన సంగారెడ్డిలోని ఐటీఐ కళాశాలకు విశాలమైన స్థలం ఉంది. సరైన వసతులు లేకపోవటంతో విద్యార్థులకు ఇబ్బందులు తప్పడం లేదు. కళాశాల భవనం, ట్రేడ్‌లకు సంబంధించిన వర్క్‌షాప్ శిథిలావస్థకు చేరింది. ప్రహరీ సక్రమంగా లేకపోవటంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. అంతర్గత రహదారులు కూడా అధ్వానంగా మారాయి. దీంతో విద్యార్థులు అవస్థలు పడాల్సి వస్తోంది. ఇకమీదట వారి ఇబ్బందులు దూరం కానున్నాయి. ప్రభుత్వం రూ.2 కోట్లు మంజూరు చేయటంతో పనులు కొనసాగుతుండటమే దీనికి కారణం. ప్రహరీ నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయి. అంతర్గత సీసీ రహదారుల నిర్మాణ పనులు కూడా ప్రారంభించారు. వర్క్‌షాప్ మరమ్మతుల పనులు కూడా పూర్తయితే విద్యార్థులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు చాలా వరకు దూరమవుతాయి. జహీరాబాద్‌లో ఐటీఐ భవనం లేకపోవటంతో అక్కడి విద్యార్థులు కూడా ఇక్కడే చదువుతున్నారు. వీరితో కలిపి మొత్తం 505 మంది విద్యార్థులు సంగారెడ్డి ఐటీఐలో చదువుతున్నారు. ప్రహరీ నిర్మాణం పూర్తయితే హరితహారంలో భాగంగా నాటిన మొక్కలకు కూడా రక్షణగా ఉంటుంది.